
# లోకానికి నేనే వెలుగు

## నేటి జగతిలో శ్రీసభ
## తెలుగునాట సంస్కృతి - సువార్త




సంపుటి - 39 జూలై - సెప్టెంబర్ 2016 సంచిక - 3

భక్త యోహాను ప్రాంతీయ గురువిద్యాలయం, హైదరాబాదు

## ప్రచురణ

భక్త యోహాను ప్రాంతీయ గురువిద్యాలయ ప్రచురణలు
రామాంతపురం, హైదరాబాదు.

## సంపాదక వర్గం

ఫాదర్ పసుపులేటి ఫ్రాన్సిస్
ఫాదర్ నందిపాము జోజప్ప
ఫాదర్ రెడ్డిమాసు పాపయ్య
ఫాదర్ కొమ్మారెడ్డి మర్రెడ్డి

## గురు విద్యార్థుల వర్గం

బ్రదర్ పాల బాలస్వామి
బ్రదర్ ప్రత్తిపాటి అమృత్
బ్రదర్ కుచ్చర్ల మార్టిన్
బ్రదర్ లింగతోటి రత్న కిషోర్
బ్రదర్ యజ్జల అశోక్
బ్రదర్ నల్ల సుధీర్ కుమార్
బ్రదర్ కత్తుల సునీల్ బాబు
బ్రదర్ అల్లం సాగర్ మనోజ్ కుమార్
బ్రదర్ మనూరి మార్కో
బ్రదర్ కల్లేపల్లి యేసు బాబు

## చందా వివరములు

సంవత్సరానికి మీ చందాను రూ. 100/- యం.ఓ., డి.డి..ల ద్వారా
St. John's Regional Seminary Society, Hyderabad
పేరున పంపించి మమ్మల్ని ప్రోత్సహించమనవి. అన్ని సంప్రదింపులకు
మరియు మీ విరాళము పంపవలసిన అడ్రస్ :

**St. John's Regional Seminary**
Ramanthapur, Hyderabad - 500 013
Ph : 040-27201427, 27200370, Fax : 27209505
e-mail : stjohnshyd2@gmail.com

Printed at : holycrossprinters 9848145417

# లోకానికి నేనే వెలుగు

సంపుటి-40 జూలై - సెప్టెంబర్ 2016 సంచిక-3


# నేటి జగతిలో శ్రీసభ
# తెలుగునాటి సంస్కృతి – సువార్త


**ఫాదర్ పసుపులేటి ఫ్రాన్సిస్**

**ప్రధాన సంపాదకులు**

**& సంచిక సంపాదకులు**



భక్త యోహాను ప్రచురణలు, భక్త యోహాను ప్రాంతీయ గురువిద్యాలయం

రామాంతపురం, హైదరాబాదు–500 013.

ఫోన్ 040–27201427, 27200370

e-mail : stjohnshyd2@gmail.com

website : stjohnseminaryhyd.org

# విషయసూచిక

**సంపాదకీయం**

**ఉద్ఘాటన పత్రం**

**1) ఆధునిక ప్రపంచంలో శ్రీసభ సంగ్రహం, ప్రముఖ అంశాలు ................ 15**
– సిస్టర్ గొలమారి జ్యోతి, M.Th.

**2) ఆంధ్ర తెలంగాణాలలో గల ప్రస్తుత సవాళ్ళకు శ్రీసభ స్పందన ............ 20**
– ఫాదర్ గెడ్డం పీటర్ మరియదాస్, S.T.L.

**3) ఆంధ్ర తెలంగాణలలో శ్రీసభ ఎదుర్కొంటున్న సంస్కృతులు.................. 31**
– మహా ఘన॥ ప్రకాశ్ మల్లవరపు, అగ్రపీఠాధిపతి విశాఖపట్నం

**4) ఆధునిక ప్రపంచంలో శ్రీసభ తెలుగు రాష్ట్రాలలో దాని ఫలాలు ............ 41**
– ఫాదర్ పుట్టి అంతోని రాజు, M.B.A., S.Th.D.

**5) రేపటి తెలుగు శ్రీసభలో సత్యోపదేశం**
**(విశ్వాస వికాస సాధన)–ఒక అవగాహన .................................. 55**
– ఫాదర్ మార్గపూడి సాల్మన్ రాజు, M.C.L., LL.M.

**6) నేటి ఉభయ రాష్ట్రాలలో కారుణ్యంతో శ్రీసభ స్పందించు విధానం.......... 66**
– ఫాదర్ అంతోని అలోసియస్ రాయన్, M.Th.

**పారిభాషక పదకోశం.......................................................... 88**

**గత సంచికలోని సవరింపులు ................................................. 89**

❋ ❋ ❋ ❋

# సంపాదకీయం

ద్వితీయ వాటికన్ మహాసభల పత్రాలను చదివి, అర్థం చేసికోవటం ఒక ఎత్తయితే, దానిని ప్రస్తుత కాలానికి మలచుకొని, పాష్ట్రనింతీయ సంస్కృతుల తోబాటు ఆచార వ్యవహారాలతో మేళవించి, క్రైస్తవ జీవన సరళికి మూలాలకు ఇసుమం తయివా దెబ్బలేకుండా, నూతన కల్పనా ప్రతిభతో రూపురేఖలు దిద్దుటన్నది మరోక యెత్తు. ఇంతటి కత్తిసాములవంటి సాహసం శరీర సత్తువతోగాక, మేధా శక్తితో విషయాలను మథించి, వడపోసి తెలుగునాట ఏవిధంగా శ్రీసభను నడపాలి, దాని ఉనికికి గల ప్రమాదాలు ఎట్టివి? అటువంటి వాతావరణంలో సువార్తా ప్రచారం జరిపించుట యెలా? అనే అంశాలను తీసికొని, అందుకోసమై సదస్సును ఏర్పాటు చేసిన తెలుగు కతోలిక దైవశాస్త్ర విభాగం వారిని అభినందించక తప్పదు. ఎందు కంటే, అంతాబాగుంది, శ్రీసభ చక్కగా నడుస్తుంది అని 'నిమ్మకు నీరెత్తినట్లు' ఉంటే, పొంచి ఉన్న ప్రమాదాలు అకస్మాత్తుగా మీదపడి కబళించక మానవు. కనుకనే వల్లె వేసి వెనుకకు గిరాటేసిన పత్రాలను వెలుగులోకిలాగి, అప్రమత్తతతో స్థానిక శ్రీసభ తీరుతెన్నులను క్షుణ్ణంగా పరిశీలించి, తెలుగు కతోలికులకు సవ్య మార్గాన్ని చూప వలసిన బాధ్యత గురువులు, మఠవాసులతో సహా పీఠాధిపతులకూ ఉంది. మరీ ముఖ్యంగా దైవశాస్త్రజ్ఞులకుంది. ఒక ప్రక్క సంస్కృతుల సందడిలో పడి, అర్థం పర్థంలేని ఆచారాలతో క్రైస్తవాన్ని నింపేస్తుంటే, మరోప్రక్క ప్రొటెస్టాంటు సహోదరులు కతోలికులను తన్నుకుపోతుంటే, 'ఈనగాచి నక్కల (తోడేళ్ళ) పాలు చేసిన, చందాన' ఉంది ప్రస్తుత పరిస్థితి. కనుకనే, కాల సంకేతాలను గమనించి, అందుకు తగిన రీతిన వ్యవహరించి, విజ్ఞులు అర్థవంతమైన సంస్కృతులకు క్రైస్తవ రీకాను అందించి, ఏకైక వేదమైన బైబిలును, దానియందుగల సువార్తను ప్రచారంచేసి, సమగ్రమైన సంస్కారాల జీవితానికి మన క్రైస్తవవులు మొగ్గుచూపగల ధీటైన భాష్యాన్ని ఇవ్వాలి. ఈ నేపథ్యంలోనే జరిగిన సదస్సు ఇందుకు అంకురార్పణం చేసిందని చెప్పవచ్చు. ఈ సందర్భంలోనే ఒక విషయాన్ని మనం ఏమరకుడదు. దైవ శాస్త్రాన్ని

శ్రద్ధతో పఠించి, అవపోసన పట్టేందుకు గురువులందరు సిద్ధపడాలి. అనేకమంది మఠకన్యలు, గృహస్థ క్రైస్తవులు కూడ దైవశాస్త్రాన్ని అధ్యయనం చేయటానికి ముందుకు రావాలి. ఈ వరవడిలో శాస్త్రం మీద అచ్చ తెనుగులో పుస్తకాలు రావాలి.

ఇందుకు దైవశాస్త్ర పండితులు ఎనలేని కృషి చేయాలి. ఆ ప్రయత్నంలోనే 24,25 ఆగస్టు 2016 దినాలలో "ఆధునిక ప్రపచంలో శ్రీసభ" అను వాటికన్ మహా సభ యొక్క చివరి అధికారిక పత్రం ఆధారంగా "ఆంధ్ర తెలంగాణలలో శ్రీసభ ఉనికి, సువార్త ప్రచారం" అనే అంశంపై జ్యోతిర్మయి సెంటర్, సిక్‌విలేజ్, సికింద్రాబాదులో తెలుగు కతోలిక దైవశాస్త్ర విభగం వారు ఏటా జగిపే సదస్సును నాల్గవసారి నిర్వహించారు. ఈ సదసులో నాల్లవసారి నిర్వహించారు. ఈ సదస్సులో ఆరుగురు ఉపన్యసితులు నివేదించిన పత్రాలనే సంచికలో మా ప్రియ పాఠకులకు అందజేస్తున్నాం.

వాటిని అచ్చువేయుటకు సంతసంతో అనుమతించిన విభాగ అధ్యక్షులు పూజశ్రీ మల్లవరపు ప్రకాశ్ అగ్రపీఠాధిపతులకు ప్రప్రథమంగా మనపూర్వక అభివందనలు అలేనే ముద్రణకు అభిమానంతో అంగీకరించిన విభాగ అభినయ కార్యదర్శి, ఫాదర్ రెడ్డిమసు పాపయ్యగారికి కృతజ్ఞతాంజలులు దైవశాస్త్రంలో క్షేత్రజ్ఞులయిన వక్తలు: సిస్టర్ జి. జ్యోతి (సి.ఎస్.ఎ)., ఫాదర్ గెడ్డం పీటర్, అగ్రపీఠాధిపతులు మల్లవరపు ప్రకాశ్, ఫాదర్ పుట్టి అంతోని రాజ్, ఫాదర్ మార్గపూడి సాల్మన్ రాజ్, ఫాదర్ అలోషియస్ రాయన్ గార్లకు కడు వేడుకతో నమస్సుమాంజలులు సదస్సుకంతటికి నివేదికను తయారుచేసిన సమితికి వందనాలు. ఆ నివేదికను "ఉద్ఘాటన పత్రం " అనే శీర్శికన అందిస్తున్నాం. మొదటి అంగ్ల ఉపన్యాసంను అనువదించిన బ్రదర్ పాల బాలస్యామికిని మా ప్రశంసలను వ్యక్తపరుస్తున్నాం. చివరిగా సంపాదక వర్గానికిని రవాణాకు ఉపయుక్తంగ సాయమందించిన బ్రదర్ల బృందానికి మా హృదయపూర్వక సన్నుతులు. పత్రిక ఆదరిస్తున్న మాప్రియ పాఠకులకు వందనాలు.

ఇట్లు ప్రభు సేవలో

**ఫాదర్. పసుపులేటి ఫాన్సిస్**

ప్రధాన సంపాదకులు

# ఉద్ఘాటన పత్రము

తెలుగు కతోలిక పీఠాధిపతుల సమాఖ్య – కతోలిక సిద్ధాంత, దైవశాస్త్ర విభాగ అధికృతులయిన మల్లవరపు ప్రకాశ్ పీఠాధిపతుల అధ్యక్షతన, గురుశ్రీ పాపయ్యగారి పర్యవేక్షణలో నాల్గవ సదస్సు 24–25 ఆగష్టు 2016న జ్యోతిర్మయి సెంటర్, సిక్ విలేజ్, సికింద్రాబాద్‌లో జరిగింది. దీనిలో 31 మంది గురువులు, 12 మంది మఠకన్యలు, 2 గృహస్థ క్రైస్తవులు పాల్గొన్నారు. ఈ సదస్సు ద్వితీయ వాటికన్ మహా సభల అధికార పత్రాలలోని చివరిదైన "ఆధునిక ప్రపంచంలో శ్రీసభ" అనే పత్రం ఆధారంగా "ఆంధ్ర తెలంగాణలలో శ్రీసభ ఉనికి – సువార్తా ప్రచారం" అను ఇతివృత్తాన్ని తీసికొని, పత్రం సూచించిన అంశాలను గుర్తించి, స్థానిక శ్రీసభ ఆ అంశాలద్వారా ఏవిధంగ లబ్ధి పొందగలదని ఆరుగురు వక్తలు చక్కని వ్యాసాలను అందించారు. బృందచర్చలందు స్థానిక శ్రీసభలో ఎదుర్కొంటున్న భిన్న సంస్కృతుల సవాళ్ళ గురించియు, రాగల మార్పులను జాగ్రత్తగా పరిశీలించి, ఎంచుకోవలసిన అవసరమగు విషయాలను తర్కించి, తమ తమ అభిప్రాయాలను ఉగ్గడించారు.

**1. పత్రాలు – వాక్పతులు:**

ఈ సదస్సులో దైవశాస్త్ర నిపుణులైన ఆరుగురు వాక్పతులు "ఆధునిక ప్రపంచంలో శ్రీసభ" (గౌదియుంఎస్‌స్పెస్) అనే ద్వితీయ వాటికన్ పత్రాన్ని ఆధారం చేసికొని, పరిశోధనాత్మకంగా ఉభయ రాష్ట్రాల శ్రీసభను దృష్టిలో ఉంచుకొని, ప్రాయోజిత పత్రాలను సమర్పించారు. వరుసగా 1. సిస్టర్ జి. జ్యోతి, సి.ఎస్.ఎ, "ఆధునిక ప్రపంచంలో శ్రీసభ: సంగ్రహం – ప్రముఖ అంశములు" 2. ఫాదర్ గడ్డం పీటర్ మరియదాస్, "ఆంధ్ర తెలంగాణాలలో ప్రస్తుత సవాళ్ళకు శ్రీసభ స్పందన" 3. అగ్రపీఠాధిపతులు మల్లవరపు ప్రకాశ్, "ఆంధ్ర తెలంగాణాలలో శ్రీసభ ఎదుర్కొంటున్న నేటి సంస్కృతులు" 4. ఫాదర్ పుట్టి అంతోనిరాజ్, "ఆంధ్ర

తెలంగాణాల శ్రీసభలో ఆధునిక ప్రపంచంలో శ్రీసభ పత్రం యొక్క ఫలములు" 5. ఫాదర్ మార్గపూడి సాల్మన్‌రాజు, "రేపటి తెలుగు శ్రీసభలో సత్యోపదేశము (విశ్వాస వికాస సాధన) ఒక అవగాహన", 6. ఫాదర్ అలోషియస్ రాయన్, "నేటి సమాజానికి శ్రీసభ స్పందన – కారుణ్యం". తమ తమ పత్రాలను చక్కగా చదివి సభకు వినిపించారు. వాటిపై స్పందనలు, ప్రతిస్పందనలు కూడ వినవచ్చాయి.

**2. వాక్పతుల వచనాల సారాంశాలు:**

**అ. 'ఆధునిక ప్రపంచంలో శ్రీసభ'** అనే ఈ పత్రం ద్వితీయ వాటికన్ మహాసభలోనే జన్మించిన ఏకైక పత్రం. ఆధ్యాత్మిక పునరాభివృద్ధికై ఉద్దేశించినా, సభలో లోక, మానవ సమగ్రాభివృద్ధి వైపు మలుపు తిరిగింది. శ్రీసభ తన దృష్టిని లోక సంబంధమైన విషయాలపై కేంద్రీకరించాలని పలువురు సభికులు పట్టుబట్టడంతో ఆరవ పౌలు పాపుగారు రెండవ విడతిలో స్పందించి, ఈ పత్రాన్ని అవతరింపజేసారు. లోకంలోని మానవుని సుఖదు:ఖాలు శ్రీసభవి కూడానని భావిస్తూ – మొదటి భాగంలో మానవ ఔన్నత్యం, సంఘ జీవనం గురించి తెలిపి, రెండవ భాగంలో వివాహపు అంతస్తు, సంస్కృతిక వికాసం, ఆర్థిక – రాజకీయ స్తోమత వంటి వాటిని సృశించారు. ఒక కొంగ్రొత్త వ్యూహంతో విచక్షణగల సంభాషణతో మెలగాలంటూ వ్యక్తపరచారు. మానవున్ని వస్తువుగా కాక, గౌరవంతో చూడాలని పత్రం ప్రబోధించింది. సంస్కృతిని విశ్వాసాన్ని మేళవించాలని, అంతర్ముఖంకన్నా బాహ్య ప్రపంచాన్ని కూడ పట్టించుకోవాలంది. కాల సంకేతాలను గమనించి, వర్తమానంలో స్పందించాలని కోరింది. 'ధర్మ సంస్థాపనాయా' అనే సూక్తితో అంతర్జాతీయ పిలుపునిచ్చింది. చివరిగా సువార్తా విలువలను వ్యక్తిగత జీవితాల ద్వారా ప్రకటించాలని ప్రోత్సహించింది. శ్రీసభ యొక్క దీపాలుగా వెలుగొందడమే నేడు మన ముందున్న సవాళని తొలివాక్పతి పత్రిక యొక్క సారాంశాన్ని అందించారు.

**ఆ. ప్రస్తుత సవాళ్లు – శ్రీసభ స్పందన :**

ఆధ్యాత్మికంగానే కాక, మానవ సమగ్రాభివృద్ధిని శ్రీసభ కోరుకుంటుంది. "లోక శ్రేయం శ్రీసభ శ్రేయం: మానవ దు:ఖం శ్రీసభ దు:ఖం". మానవులందరితో కలిసి సహయాత్రికురాలుగా శ్రీసభ ముందుకు సాగుతుంది. కనుక, తెలుగు రాష్ట్రాలలోని సవాళ్ళకు శ్రీసభ స్పందిస్తుంది. తెలుగునాట ముఖ్యమైన సవాళ్ళు: 1. వివాహం – కుటుంబ వ్యవస్థ. ప్రస్తుతం ఇది పరిష్టంగా లేదనే చెప్పాలి. దీనికి

కారణాలు వ్యసనాలు, కులాంతర – మతాంతర వివాహాలు, మొదలైనవి. ఇందుకు అవగాహన సదస్సులు, సామహితబోధ (కౌన్సిలింగ్) ద్వారా పటిష్టం చేయవచ్చును, 2. అసఖ్యత, కులార్థిక రాజకీయ రంగాలలో అసమానతలెన్నో ఉన్నాయి. సఖ్యతను నెలకొల్పుటకు శ్రీసభ అధిష్టాన వర్గం గట్టిగా కృషి సల్పాలి. తెలుగు శ్రీసభలోగల కార్యనిర్వాహఖ సంఘాలు (కమిషన్స్) ఇప్పటికే చాలా పని చేస్తున్నాయి, కాని ఇంకను గట్టి మేలు తలపెట్టాలి. రాజకీయ రంగంలో మనదంటూ ఉనికిని ప్రదర్శించాలి. అలానే ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకొని, సమస్యలకు స్పందిస్తూ, తెలుగు కతోలిక సీమకు ఆత్మలా వ్యవహరించాలని కోరారు.

**ఇ) శ్రీసభ ఎదుర్కొంటున్న సంస్కృతులు:**

ఈ వాచకంలో 14 విషయాలను అందించారు. 1. భాష, ఆచారాలు, ఆలోచనలు, నమ్మకాలు, సంఘ కట్టుబాట్లు, కళలు, సాంకేతికం, విలువలు, జీవనం. వీటి మేలుకలయికే సంస్కృతి అంటే. 2. నవీన ప్రపంచం ప్రస్తుత జీవన విధానం గురించి ఆలోచించాలి. 3. ఆధునిక సంస్కృతి ప్రస్తుతం జీవనం రెండూ సమాంతరం. 4. 'గౌదియుం ఎత్ స్పెస్'లోని ప్రస్తుత ప్రపంచపు ప్రముఖ జీవన రూపురేఖలు. 5. శ్రీసభ ప్రేమమీర విశ్వాసుల సంఘంగా నిజ వాస్తవిక ప్రపంచంలో పాదుకొని, మానవావతారం ఎత్తాలి. 6. క్రైస్తవ విశ్వాసానికి అంటిపెట్టుకొని ప్రపంచంలో సమావృతం (ఇన్‌వాల్వ్) కావాలి. 7. అందుబాటులో గల సంస్కృతులు అన్నీగాక, కొన్ని మాత్రమే అందంగాను, ఉదాత్తంగాను ఉంటాయి. వాటిని క్రైస్తవార్థంలోనికి మలచుకోవచ్చును. 8. సంస్కృతికిచ్చే నిర్వచనంలో స్పష్టత ఉండవచ్చు, కాని పూర్తి అర్థం కానరాదు. ఎందుకన హైందవ సంస్కృతి మతం, కులం, కళలు వంటి వాటితో పెనవేసుకుంటుంది. ఇటువంటి వాతావరణంలో సువార్తీకరణ జరిగింది. 9. మతం మార్పిడి జరిగింది కాని, సంస్కృతి మాత్రం అలానే ఉంది. మౌలిక మార్పన్నది జరగలేదు. 10. అందుచేత క్రైస్తవులు క్రైస్తవేతరుల మధ్య కనిపించేటంత వేర్పాటు లేదు. అస్పష్టతలో క్రైస్తవులు నలిగిపోతున్నారన్నది నిజం. 11. అభివృద్ధి పథంలో ప్రపంచ చరిత్రకు, మానవ సంతతికి శ్రీసభ తనవంతు ధర్మాన్ని అందివ్వాలి. 12. ఈ నిర్వాహణలో తనదంటూ ఓ ప్రేషితకార్యం, సువార్తా ప్రచార విధులున్నాయని శ్రీసభ గుర్తిస్తుంది. 13. ఈ విధిని శ్రీసభ అధికారులందరూ గుర్తించాలని పత్రం సూచిస్తుంది. 14. చివరిగా, క్రైస్తవ విలువలకు వ్యతిరేకమైన వాటికి దూరంగా ఉండాలని వాక్పతి సూచించారు.

**ఈ) ఆధునిక ప్రపంచంలో శ్రీసభ – అధికారిక పత్రం యొక్క ఫలాలు:**

ఈ పత్రం తెలుగు శ్రీసభకు ఎన్నో ఫలాలను అందించింది. అవి:1) మారుతున్న ప్రపంచం, మానవ స్థితిగతుల వైపు శ్రీసభ తన దృష్టిని నిలపడం; 2) ప్రపంచం పట్ల ప్రేమ, కరుణ కలిగి, అందరి శ్రేయస్సు కోసం సేవలందించడం; 3. శ్రీసభ వినూత్నమైన బాంధవ్య దృక్పథం కలిగి, బాధలు, ఆశలు, అవసరాలను తెలుసుకొని, పరిష్కరించడానికి ప్రయత్నించడం; 4. నూతన మానవతా వాదాన్ని చేపట్టడం; 5. ప్రేమకు కరుణకు నెలవైన దివ్యపూజాబలి నేత్రాలతో ప్రపంచాన్ని దర్శించడం; 6. త్రియేక దేవుని అన్యోన్య అనురాగాల నుండి పుడుతున్న ప్రేమయే వివాహంలో, కుటుంబంలో ఉండేది. అదియే క్రీస్తు శ్రీసభల మధ్య ఉన్న ప్రేమ. 7. మానవుల మధ్య సుహృద్భావాల సంబంధం. 8. కాల సంకేతాలను గమనించడం, 9. క్రైస్తవ సమైక్యత విశ్వమానవ సమైక్యతకు, సంఘీభావానికి సోపానం. 10. అన్ని మతాలతో కలిసి, శ్రీసభ యేసుక్రీస్తు ఆశించిన సమసమాజాభివృద్ధికై కృషి సల్పడం, 11. లోకంలోని విభిన్న జాతులకు, సంస్కృతులకు చెందిన ప్రజలకు అర్థవంతంగా బోధించడానికి సంస్కృతీకరణ సహాయపడుతుంది. 12. ఆర్థికాభివృద్ధి మానవుని ఆధీనంలోనే ఉంటూ, వికాసానికి దోహదపడుతుంది. 13. అందరూ దేవుని వాక్కు ప్రకారం, పవిత్రాత్మ స్వరాన్ని వింటూ సుహృద్భావంతో సకల మానవ సేవకు పూనుకుంటూ, నవలోక నిర్మాణం కోసం పాటుపడేలా చేస్తుంది.

**ఉ) రేపటి తెలుగు శ్రీసభలో సత్యోపదేశం :**

ఈ వాచకంలో మౌలిక అంశాలు, స్థానిక శ్రీసభలో సత్యోపదేశం అనే రెండు భాగాలున్నాయి. తొలి భాగంలో నిర్వచనం ఇచ్చి, సత్యోపదేశ ప్రభావం, లౌకిక వాదం నైతిక సాపేక్షిత సిద్ధాంతాలను స్పృశిస్తూ మంచి అవగాహనతోబాటు బోధనా స్వభావం ఉండాలని, బోధనలో మౌలిక విధులను నిర్వర్తిస్తూ, వయసునిబట్టి ప్రజలకు విశ్వాసాన్ని అందించి, సామాజిక, రాజకీయ స్థితిగతులను దృష్టిలో పెట్టుకోవాలని చెప్పారు. జగద్గురువుల సత్యోపదేశ అధికారిక పత్రాలను గూర్చి తెలిపారు. రెండవ భాగంలో సత్యోపదేశం ద్వారా శ్రీసభ తన ప్రేషితకార్యం, పరిచర్యలు, సువార్తీకరణను కొనసాగిస్తుంది. పీఠాధిపతులు, గురువులు బాధ్యత వహించి, మేత్రాసన స్థాయిలోనేగాక, మేత్రాసనాల మధ్య కూడా అవగాహన, సహకారాలు పెంపొందించుకోవాలని ఉగ్గడించారు. చివరిగా మన క్రియలు, మన ప్రవర్తన ద్వారా సత్యోపదేశం అధికంగా ఫలిస్తుందని వాక్పతి ఉద్బోధించారు.

**ఊ) శ్రీసభలో కారుణ్యం :**

దీనిలో శ్రీసభ కారుణ్యంలో స్పందించాలన్న అంశం మీద వివరాలను అందించారు. ప్రభువు కరుణకు ప్రత్యక్షరూపం అని శోధాపూర్వకంగ తెలిపారు. "హృదయ కారుణ్య రూపం" (మిసెరి కోర్దియె ఉల్తుస్) అనే ప్రకటన పత్రంలోని అంశాల ద్వారా కరుణ యొక్క పూర్తి స్వభావాన్ని అందించారు. అలానే ప్రస్తుత ఇతివృత్తమైన పత్రాన్ని ఆధారం చేసికొని, ఐక్యమత్యానికి, మంచి నిర్మాణానికి చేయూతనిచ్చి, గౌరవం, ఓర్పు, ప్రేమ, న్యాయం కలిగి, క్రీస్తుని పోలి మానవతతో జీవించాలని ఉద్భోధించారు.

**3. బృంద చర్చలు – నివేదికలు :**

ఈ సదస్సులో పాల్గొన్నవారు బృందాలుగా ఏర్పడి, ఇచ్చిన ప్రశ్నలను చర్చించి, నివేదికలను సమర్పించారు. ఈ చర్చలు రెండు దఫాలుగా జరిగాయి. ఆ రెండింటి నివేదికలను కూడా ప్రశ్న జవాబుల రూపంలో మీ ముందుంచుతున్నాం.

**అ) "ఆధునిక ప్రపంచంలో శ్రీసభ" వాటికన్ అధికార పత్రంపై మీ స్పందన ఏమిటి? ఏఏ అంశాలను మనం ఆలోచించి, ఆదరించాలని ఈ పత్రం మనలను ఆహ్వానిస్తుంది? ఈ పత్రం ప్రేరణ (స్పిరిట్), విధానం (అప్రోచ్), పద్ధతి (మెథడ్), మూల సూత్రాలు (ప్రిన్సిపిల్స్), ముఖ్యాంశాలు (హైలెట్స్) ఏమిటి?**

ఈ పత్రం చాలా ఆనందంతో ఆహ్వానించదగింది. ఇది శ్రీసభలో ఒక విప్లవాత్మకమైందిగా చెప్పుకోవచ్చు. 1. మానవ జీవితం – దాని విశిష్టత, 2. శ్రీసభలో కుటుంబ ప్రాధాన్యత, ముఖ్యంగా వివాహపు అంతస్తు, తద్వారా సంస్కృతిక అభివృద్ధి. 3. మానవ జీవిత పరిపక్వత, సంస్కృతిక సాంప్రదాయాలపై ఆధారపడుంది. సామాజిక సాంస్కృతిక విలువలు క్షీణిస్తున్న దశలో శ్రీసభ ఈ పత్రం ద్వారా నూతన మార్గాలు తెరచి, పరిపూర్ణతకు, సాంస్కృతిక విస్తరణకు చేయూతనిచ్చింది. 4. క్రైస్తవ విశ్వాసం అనే అంశం ద్వారా ఈ విలువలను కాపాడటానికి ఈ పత్రం తోడ్పడింది. 5. ఆర్థిక, సాంఘిక జీవనం గురించి వస్తృతంగా చర్చించి, దీనిలో అందరికి భాగస్వామ్యం ఉండాలని ఆశిస్తుంది – అన్ని వనరులు అందరికీ స్వంతం కావాలి. సామాజికంగా, రాజకీయంగా ఆర్థిక అసమానతలు తొలగి, సమానత్వాన్ని కలిగించాలని ఈ పత్రం ఆహ్వానిస్తుంది. ఇది అందరి సమిష్టిబాధ్యతగా గుర్తించాలి. విశ్వ సౌభ్రాతృత్వాన్ని విస్తృతంగా

ప్రకటిస్తుంది. **ప్రేరణ:** పవిత్రాత్మ దేవుడు క్రీస్తు ద్వారా దైవప్రేమను బాహాటంగా లోకానికి ప్రకటించడం వలన, ఇప్పుడు దేవుని ప్రజలందరు దీనిలో భాగస్తులై, ఆధునిక ప్రపంచంలో శ్రీసభ ద్వారా దైవప్రేమను ప్రకటించాలి. **విధానం:** సాంఘిక జీవనం, విశ్వాస జీవితం ఈ రెంటిని జోడించి, సంఘ జీవితానికి అవసరమైన వివాహం, సాంస్కృతిక జీవనం, మానవ హక్కులు, శాంతి స్థాపన, మొదలయిన అంశాల ద్వారా దైవమానవ ప్రేమను ప్రకటించాలి. **పద్ధతి:** ప్రపంచానికి, శ్రీసభకు మధ్య విమర్శనాత్మక దృష్టితో స్పందించి, విశ్వాస జీవిత విధానాన్ని అలవర్చుకోవాలి. కాల సంకేతాలను గుర్తించి, ఆత్మ ప్రేరణతో సువార్తా విలువలకు స్పందించి, నడుచుకోవలెను. **మూల సూత్రాలు:** 1. మానవ శ్రేయస్సు, 2. సామాజిక న్యాయం, 3. మానవ జీవన విశిష్టత, 4. మానవ హక్కుల పరిరక్షణ. **ముఖ్యాంశాలు:** 1. శ్రీసభ ఒక రక్షణ సంకేతం. మానవ అభ్యుదయం అనేది దేవునితో ఐక్యత కలిగి ఉండటంపై ఆధారపడి ఉంటుంది. 2. మేలుకోరే ఆశావాదం కావాలి. 3. దైవమానవ శాస్త్ర (తియోలాజికల్ ఆన్త్రొపాలజి). 4. మానవ దృక్పథాన్ని అవగాహన చేసుకొనే దైవత్వాన్ని చేరుకోవాలని ఈ పత్రం యొక్క మూలాంశం. ప్రపంచంలో శ్రీసభ ఎలాంటి ఉనికి కలిగి ఉండాలని ఈ పత్రం రూఢిపరుస్తుంది.

**ఆ) ఆంధ్ర తెలంగాణా రాష్ట్రాలలోని తెలుగు ప్రజలు ఎదుర్కొంటున్న కొన్ని ముఖ్యమైన ప్రస్తుత సవాళ్ళు ఏమిటి? స్థానిక శ్రీసభ ఏవిధంగా ఈ సవాళ్ళకు స్పందించాలని ప్రజలు కోరుకుంటున్నారు?**

1. కుటుంబంలో వివాహం, విడాకులు, 2. మతపరంగా విశ్వాసాన్ని కాపాడుకోవటం, 3. కులపరంగా విభేదాలు, వ్యక్తిగత బాధ్యత, వ్యక్తిగత మార్పు – పరిణామం. 4. పాఠశాలల్లో – ప్రభుత్వపు ఆసరా, 5. అల్పసంఖ్యాక వర్గపు ధ్రువపత్రం లేకపోవుట, 6. నిబంధనకు చెందినవి –స్వేచ్ఛ, బాధ్యత. స్వేచ్ఛనిస్తూ బాధ్యతను నేర్పడం, స్వేచ్ఛలో బాధ్యతను కలిగుండటం, 7. దైవాంకిత జీవితానికి గురువులు, మఠకన్యలు ఎంత వరకు కట్టుబడి ఉన్నారు; 8. విశ్వాసులందరికి అధికార పత్రాల గురించి అంతగా తెలియకపోవుట. మరి వారిని ఎలా మలుస్తున్నాం? 9. గృహాలను సందర్శించడం, 10. సమయాన్ని ప్రజలతో గడపటం, వారి బాధలలో పాలుపంచుకోవటం, 11. వివాహం, దాని శ్రీసభ చట్టం గురించి ప్రజలలో అవగాహన కల్పించడం, 12. నేటి సమాజంలో దైవవాక్కుకు కరువు

వచ్చింది కనుక, ప్రాముఖ్యతనిచ్చి, దైవవాక్కు సదస్సులను పెట్టాలి. కతోలికేతర సంఘాలకు వెళ్ళనివ్వక, మన సంఘాన్ని కాపాడాలి. ఇందు గురువులు ప్రత్యేక శ్రద్ధను చూపాలి, 13. దైవాంకితులు సుఖ ప్రాంతాలను (కంఫర్ట్ జోన్) వీడి, ఇరుకైన (రిస్క్) ప్రాంతాలలో అడుగిడాలి.

**ఇ) తెలుగు రాష్ట్రాల "సంస్కృతి" పట్ల మీ అవగాహన ఏమిటి? ఈ సంస్కృతిలో సువార్తా విలువలకు, క్రైస్తవ విశ్వాసానికి విరుద్ధమైన భావాలు, సంస్కృతీకరణకు ఆటంకాలుగా నిలుచు అంశాలేమిటి? మన సువార్తీకరణ పరిచర్యలో పొందుపరచగల సాంస్కృతిక అంశాలేమిటి?**

1. భాష: యాసపరమైన వ్యత్యాసాలు (ఆంధ్ర, తెలంగాణ, రాయల సీమ), 2. సంస్కృతిపరమైన పండుగలు (తెలంగాణ – బతుకమ్మ, ఆంధ్ర – సంక్రాంతి), 3. ముహూర్తాలు చూడటం, 4. ప్రకృతిలో దైవప్రత్యక్షతను చూడటం, 5. శ్రీసభ పరంగా: సంస్థాగతమైనది, కేంద్రీకృతమైనది, 6. కులతత్వం: పట్టింపులు, సాధింపులు, 7. మూఢ నమ్మకాలు: మంచి చెడులను ఎంచుట, వాస్తును పరిగణించుట, 8. ప్రాంతీయతత్వం, 9. వినిమయ సంస్కృతి, భౌతికవాదం, 10. మాతృభాషను ఉపయోగించాలి, 11. ఆరాధనపరంగా స్థానిక ఆచారాలకు క్రైస్తవార్థాన్ని ఇచ్చి వాడుకలోనికి తీసుకురావాలి, 12. వాటిని ప్రజలకు అర్థమయ్యేలా వివరించి ప్రవేశపెట్టాలి.

**ఈ) ఉభయ రాష్ట్రాలలో ఆధునిక ప్రపంచంలో శ్రీసభ స్పందన ఎలా ఉంది? పత్రం యొక్క ఫలాలు ఏవిధంగా ఉన్నాయి? స్పందనకు, ఫలాలకు ఉన్న అవరోధాలు ఏమిటి? ఎక్కువగ ఫలించుటకు తీసుకోవలసిన జాగ్రత్తలు ఏమిటి?**

1. సామాన్య ప్రజలకు ఎంతవరకు ఈ పత్రం గురించి తెలుసు? 2. శ్రీసభ అంటే "సంస్థ" అనే అపోహ అందరిలో ఉంది, 3. ఈ పత్రం మీద అవగాహన విద్యనభ్యసించిన వారికి మాత్రమే ఉంది. 4. స్పందన ఎక్కువగానా లేక తక్కువగానా అని చెప్పలేం. కాని ప్రయత్నమన్నది జరిగింది. పత్రాలు తెలుగులో లభ్యమవుతున్నాయి. 5. ఫలాలు: మానవ, శ్రామిక ఔనత్యం కనిపిస్తుంది. గ్రామ ప్రాంతాలలో పత్రాల విషయం తెలియదు. తారతమ్యం బాగా తగ్గింది. విద్య, వైద్య, సాంఘిక రంగాలలో ఫలం ఉంది. స్పందనే ఒక ఫలం. 6. అవరోధాలు: స్వార్థం, అహంభావం, సంకుచిత మనస్తత్వం, వినిమయ సంస్కృతి, వర్గ వివక్ష

ముఖ్యమయినవి. 7. జాగ్రత్తలు: నాలోని మార్పు సమాజానికి మేలు పత్రపరంగా సమైక్యత ఉండాలి. అందరూ దేవుని ప్రతిరూపాలు. "లోకానికి వెలుగు శ్రీసభ" అనే (జివస్) పత్ర ఆధారంగ ఈ పత్రాన్ని అర్థం చేసికోవాలి. ఇతరుల విశ్వాసాలను అర్థం చేసికొని, మానవత్వానికి విలువనివ్వాలి. మన పరిధిలోనే ఉండక, ఇతరులను కలుపుకుంటూపోతే అభివృద్ధి ఉంటుంది. ప్రతి గురువు ప్రజలకు తోడ్పడాలి. విద్య, వైద్య, సాంఘిక రంగాలలో క్రొత్త విధానాలను ప్రవేశపెట్టాలి. ముఖ్యంగా సాక్షిగా, ఆదర్శంగా ఉంటూ, శ్రీసభ నిర్మాణానికి చేయూతనివ్వాలి.

**ఉ) తెలుగు శ్రీసభలో సత్యోపదేశ వాస్తవిక పరిస్థితి ఏవిధంగ ఉంది? మెరుగుపరచుటకు కార్యాచరణ ప్రణాళిక ఏవిధంగ ఉండాలి?**

1. వాస్తవిక పరిస్థితులు: పిల్లల్లో, పెద్దల్లో స్తబ్ధత, నిరాసక్తత ఉంది. నగరాలలో జరుగుతున్నా గ్రామాలలో సత్యోపదేశం జరగటం లేదు. సంకేతిక (ఆడియో విజువల్స్) వస్తువులు అవసరం. సినిమా, టీవి, చరవాణీల వంటి పరికరాల ప్రభావం బాగా ఉంది. భక్తి, నేర్పు, విశ్వాసం సన్నగిల్లుతుంది. సత్యోపదేశ బృందాలు కరువు. తల్లిదండ్రులకు, గురువులకు, మఠవాసులకు తగిన శ్రద్ధ లేకపోవటం, ప్రొటెస్టాంటుల ప్రభావం మనవారిపై పడటం, పిల్లలకు ప్రత్యేక పూజలు, ప్రసంగాలు చాలాచోట్ల లేవు. యవ్వనస్తులకు పక్కా సత్యోపదేశం లేకపోవడం వంటి అవరోధాలు ఉన్నాయి.

2. కార్యాచరణ ప్రణాళికలు: పై అంశాలను సరిదిద్ది, కతోలిక విశ్వాసం గురించి క్షుణ్ణంగా నేర్పించాలి. లలిత కళలను ఉపయోగించి, సత్యోపదేశంను బోధించుట, ఆసక్తి, అర్హతగల వారిని సుశిక్షితులను చేయుట, భక్త సంఘాలను ప్రోత్సహించి, అవి వాటికన్ మహా సభ పత్రాలను పఠించి, వాటిని కార్యచరణలో పెట్టించగలగాలి.

❊ ❊ ❊ ❊

# 1. "ఆధునిక ప్రపంచంలో శ్రీసభ" సంగ్రహం, ప్రముఖ అంశములు

– సిస్టర్ గొలమారి జ్యోతి, M.Th.

తెలుగు సేత : బ్రదర్ పి. అమృత్



ద్వితీయ వాటికన్ మహాసభ క్రైస్తవ చరిత్రలో అతి ముఖ్యమైన ఘట్టం. ఇది పూర్తిగా ఆధ్యాత్మిక పునరావృద్ధి దృష్ట్యా ప్రారంభమైనప్పటికి, దాని దృష్టి లోక మానవ సమగ్రాభివృద్ధి వైపు మరలింది. దీనికి నిదర్శనమే ఈ ఆధునిక ప్రపంచంలో శ్రీసభ. "(గౌదియుం ఎత్ స్పెస్)". ఈ పత్రం యొక్క పుట్టు పుర్వోత్తరాలు మనల్ని ఎంతగానో ఆశ్చర్యచకితులు చేస్తాయి. దీని ప్రారంభ సూచిక డిశంబరు 4, 1962 ద్వితీయ వాటికన్ మహాసభల మొదటి సమావేశం ముగింపు దశలో బెల్జియం కార్టినల్ లియో సూమన్‌యన్‌యస్ ఉద్రేక పూర్వకముగా సమావేశ దృష్ట్యా కేవలం శ్రీసభ ఆధ్యాత్మిక విషయాలనే కాక శ్రీసభ యొక్క ప్రేషిత కార్యాలను, వాటిలోక సంబంధాల గురించి కూడ విశ్లేషించాలని నిర్ధేశించారు. అందుకు రెండవ సమావేశంలో ఆరవ పౌలు పాపు గారిగా ఎన్నికయిన కార్డినల్ జువెనన్ బటిస్టా మెంటినెన్, బొలొగాన లార్కరో ఈ అంశానికి సహృదయంతో స్పందించారు. ఇట్టి భావనకు స్వాగత రూపకల్పనే "ఆధునిక ప్రపంచంలో శ్రీసభ" ఆవిర్భవం. వాటికన్ మహాసభలోనే జన్మించిన ఏకైక అతి పెద్ద అధికార పత్రం ఇది. యావత్ మానవాళిని ఉద్ధేశించి తనదైన శైలిలో మహాసభ యొక్క అంశాలను (ఆద్ఎక్స్‌ట్రా ఆద్ ఇంట్రా) పుంజుకొని, అత్యంత ముఖ్యమైన అందోళనను మొదటి సారిగా వ్యక్తపరిచి నాలుగు సార్లు సంకలనం చేసి, డిశంబరు 7, 1965 లో ఆరవ పౌలు పాపు గారు దీనిని అమలు పరచారు. శ్రీసభ ఆధ్యాత్మిక విషయాలకే కాక లోక సంబంధమైన విషయాలవైపు కూడా దృష్టిని కేంద్రీకరించాలని సూచించినందు వలన ఈ పత్రము వాటికన్ మహాసభకు నక్షత్రంగా పరిగణించారు.

ద్వితీయ వాటికన్ మహాసభ జరిగి, యాభై నిండు వసంతాలు గడిచినప్పటికిని ఈనాటికి కూడా మొదటి అంశము మన హృదయాలను కదిలిస్తుంది.

**లోకశ్రేయస్సు శ్రీసభ శ్రేయస్సు :**

"మానవ దు:ఖం శ్రీసభ దు:ఖం". లోకంలోని మానవులకు మంగళకరమైన విషయాలన్నీ శ్రీసభకు ఆనందాన్ని కల్గిస్తాయి. మానవుల దు:ఖానికి కారణమైన బాధలు, ఘోరవిపత్తులు, యుద్ధ బీభత్సాలు శ్రీసభ హృదయాన్ని కలచివేస్తాయి, కంట తడిపెట్టిస్తాయి. మానవులు అనుభవించే ఆశానిరాశలు, భావోద్వేగాలన్నీ శ్రీసభను ప్రభావితం చేస్తాయి. ముఖ్యంగా - సామాజిక వ్యవస్థలో అట్టడుగునగల ప్రజలు, పీడిత బాధితులందరి జీవన సమస్యలు అటు ప్రపంచానికే కాదు ఇటు తిరుసభకూ పెను సవాళ్ళవుతాయి. ఒక్క మాటలో చెప్పాలంటే మానవుల మనుగడకు విమోచనకు, వికాసానికి సంబంధించిన ప్రతి అంశము శ్రీసభకు సైతం అంతరంగిక విషయము అవుతుంది. సాటి మానవుల సుఖ దు:ఖాలకు శ్రీసభలో సభ్యుడైన ప్రతి క్రైస్తవుడి హృదయము స్పందిస్తుంది. (సంఖ్య -1)

ఆనాటి మానవుల దు:ఖానికి కారణమైన రెండు ప్రపంచ యుద్ధాల బీభత్సాలు, క్షీణిస్తున్న నైతిక విలువలు, అణు-ఆయు-యాంత్రీక విజ్ఞానము, సమాజస్వామ్య సిద్ధాంతవైరము, ఇట్టి సాదక బాధకాలకు స్పందిస్తూ లోక శ్రేయస్సే శ్రీసభ శ్రేయస్సుగా భావించి విశ్వ శ్రీసభ తనదైన శైలిలో నడుం బిగించింది.

శ్రీసభ సత్యాన్వేషిగా ఇట్టి క్లిష్టమైన సవాళ్ళను ఎదుర్కొడానికి తొమ్మిది అంశాలను రెండు భాగాలుగా విభజించి ప్రబోధించింది.

**మొదటి భాగము :**

1. మానవుని యొక్క గౌరవ ఔనత్యం. (12-22)
2. మానవ సంఘం. (23-32)
3. విశ్వంలో మానవుని కార్యము (33-39)
4. ఆధునిక ప్రపంచంలో శ్రీసభ పాత్ర (40-45)

**రెండవ భాగము :**

5. వివాహ - కుటుంబ ఔనత్యం. (47-52)
6. సరైన సంస్కృతి వికాస అభివృద్ధి (53-62)

7. ఆర్థిక సామాజిక జీవనం. (63–72)
8. రాజకీయ సంఘం (73–76)
9. ప్రపంచ శాంతి స్థాపన, అంతర్జాతీయ మానవ సమాజ స్థాపన (77–93).

పైన విశ్లేషించిన అంశాలను పరిశీలిస్తే – మొదటి భాగములో (12–45) ఆధునిక ప్రపంచంలో మానవాళి ఔనత్యాన్ని, వారి స్వేచ్ఛను ప్రస్థావించిన తరువాత, రెండవ భాగములో (46–93) శ్రీసభ యొక్క ప్రేషిత కార్యసాధకాలను, సమగ్రాభివృద్ధి, కొరకు ప్రయాసపడుటను గూర్చి ప్రస్థావించడమయింది. ఇలా కేంద్రికృతమైన శ్రీసభ ప్రేషిత కార్యాచరణ మున్ముందుగానే నాలుగవ పరిచ్ఛేదములో స్పష్టీకరించారు.

ఈ పత్రములో పొందుపరచిన శ్రీసభ యొక్క అపరిమితమైన కార్యచరణ ఈ క్రింది విధంగా సంగ్రహించారు.

1. ప్రతీ మానవుని వ్యక్తిగత ఔనత్యాన్ని, జీవనశైలిని, స్వేచ్ఛను, గుర్తించి దాని అభివృద్ధి కొరకై శ్రీసభ ప్రయాసపడాలి. (సెద్ధాంతిక శ్రీసభ శాస్త్రం)
2. అంతర్జాతీయ సమూహ కూటమిలో న్యాయ, శాంతి స్థాపనలో పాల్గొంటూ వ్యతిగత, సమూహిక సుహృద్భావం పెంపొందింప కృషి చేయాలి. సువార్త విలువల ప్రకారం పవిత్రాత్మ స్వరం వింటూ ఎప్పటికప్పుడు వివాహ, కుటుంబ ఔనత్యాన్ని హెచ్చింప, రాజకీయ, ఆర్థిక, సామాజిక వ్యవస్థ అభివృద్ధి పై దృష్టిని సాధించడం శ్రీసభ బాధ్యత. ప్రయోగాత్మక శ్రీసభ శాస్త్రం).

**ప్రముఖ అంశములు :**

1. సభ సభ్యులలో ముక్తిగల భేదాభిప్రాయాలు కొట్టోచ్చినట్లుగా కనబడ్డాయి. కొందరు, పతనమైన ఈ లోకమునకు క్రీస్తురక్షణ అవసరమని (ప్లాటోనిక్ – అగుస్టీనియన్), మరికొందరు క్రీస్తు వలన రక్షింపబడిన ఈ లోకము శక్తివంతమైనదని (అరిస్టాటేలియన్ – తొమిస్ట్) వాక్ భేదాలను వ్యక్తపరిచారు. మొదటి భావన సువార్త ప్రకటనను ఉద్దేశిస్తే, రెండవది చర్చ ఉత్తమమైన మార్గమని ఉత్తేజపరిచింది. ఈ పత్రం ద్వారా శ్రీసభ ఒక క్రొత్త వ్యూహాము న్ని అందించింది. అదేమన – శ్రీసభ ఉపసంహరణ గాని గెలుపుకొని, స్వాంగీకరణ దృకథ్పం కాక, విచక్షణతో కూడిన సంభాషణ ద్వారా లోకముతో మెలగాలంటూ విస్మయ ఆశాభావాన్ని వ్యక్తపరిచింది.

2. యుద్ధ బీభత్స, సమాజస్వామ్య సిద్ధాంత వైర్యము మొదలైనవి మానవాళిని సంకోచిత పరిస్థితులకు దారితీయగా వారు ప్రాథమిక మానవ జీవన ఔనత్యానికి సంబంధించిన ఎన్నో ప్రశ్నలతో సతమతమయ్యారు. ఈ ప్రశ్నలందు దాగియున్న నిగూఢ అర్థం మానవ ఉత్తమమైన ఔనత్య ఆరోహణకు దారితీసింది. ఈ పత్రములో మానవుని ఒక వస్తువుగా పరిగణింపక, గౌరవముతో ఔనత్వముతో స్ఫూర్తిదాయకంగా పరిగణింపబడాలని "గౌదియుం ఎత్ స్పెస్" ఆహ్వానిస్తుంది.

3. సంస్కృతి, విశ్వాసం ఒక దాని మీద ఒకటి ఆధారపడుతూ, ఒకటిని మరొకటి సరిదిద్దుతూ ఉండాలి. వీటి రెండింటి మధ్యలో విచక్షణతో కూడిన సంభాషణ సమంజసమని ఈ పత్రం – సంఖ్య 53 విశ్లేషిస్తుంది.

4. శ్రీసభ ఆధ్యాత్మిక, అంతర్ముఖ భావ విషయాలలోనే నిమగ్నముకాక, లోక సమగ్రాభివృద్ధి కొరకై ప్రయాసపడాలని సంఖ్యలు (47–93) ప్రోత్సాహిస్తున్నాయి. రెండవ భాగంలో వివాహము– కుటుంబ జీవితము సంస్కృతిక, ఆర్థిక, రాజకీయ, సమస్యలను ప్రస్తావిస్తుంది. ఈ ప్రస్తావనే ప్రేషిత కార్యాలకు నిర్ధేశకంగా తరతరాలుగా నిలిచి ఉంది.

5. కాల సంకేతాలను చదవడం శ్రీసభ ధర్మం. అలనాటి క్రీస్తు మరణ పునరుత్థానాలను ఆధారముగా చేసుకొని వర్తమానంలో దాని అర్థ ప్రత్యార్థాలను అనువదిస్తూ కాలాను కూలంగా స్పందించుటయే శ్రీసభ బాధ్యతని ఈ పత్రంలో పేర్కొన్నారు.

6. "ఆధునిక ప్రపంచంలో శ్రీసభ" (63–72) క్రీస్తు బాటలో నడుస్తూ, పేదలకు, కష్టాలలో వున్న వారిని ఆదుకొంటూ సమాజంలో న్యాయస్థాపనకు అంకిత భావనతో దైవ రాజ్యాన్ని దేదీప్యమానంగా విస్తరింపచేయుట ప్రతిక్రైస్తవుని బాధ్యత. న్యాయ, శాంతి, స్థాపనకై అంతర్జాతీయ సమూహిక కూటములో పాల్గొనాలని మొదటిసారిగా ఈ పత్రం విశ్లేషించింది.

**3. నేటి నవలోక నిర్మాణంలో "ఆధునిక ప్రపంచంలో శ్రీసభ"**

యాభై సంవత్సరాల క్రితం శ్రీసభ తన అంతర్గత విషయాలలోనే నిమగ్నం కాక లోకాన్ని క్రీస్తు వెలుగులతో నూత్నీకరింప కృషి చేయమని ఈ పత్రం

మేలుకొల్పింది. అలానే ఫ్రాన్సిస్ పాపుగారు "సువార్తానందం" (ఏవాన్‌జెలిఇ గౌదియుం) తో లోకాన్ని మేలుకొల్పి, దైవాంకితులను సంతోషముతో క్రీస్తు విలువలను లోకానికి తమ జీవితం ద్వారా ప్రకటించమని ప్రోత్సహించారు. శ్రీసభ ఆధ్యాత్మిక విప్లవ వ్యవస్థకు కారుణ్యమే ఊపిరి. ఇందుకు నిదర్శనమే "దివ్య కారుణ్య రూపం" (మిజెరికోర్డియే వుల్తుస్) నేటి ప్రపంచంలో మనము "ఆధునిక ప్రపంచంలో శ్రీసభకు" సాక్షులుగా నిలబడాలంటే ప్రతీ ఒక్కరం మానవ ఔనత్యానికి, సామాజిక న్యాయానికి పాటుపడాలి. ఈ పోరాటంలో "సువార్తానందం," "దివ్యకారుణ్య రూపం" రెండు విశ్వలేఖలు మనకు కార్యసూచికాలుగా మారాలి.

**ముగింపు :**

యాభై సంవత్సరాల క్రితం అమలు పరచబడిన "ఆధునిక ప్రపంచంలో శ్రీసభ" పత్రం నేటికి కూడా తరగని నిధి. విశ్వశ్రీసభ అందించిన సూచనలనూ బాధ్యతలను నేడు ప్రాంతీయ శ్రీసభ అనేక విధాలుగా ప్రయత్నించి ఆచరణలో పెట్టింది. ముఖ్యంగా సాంఘిక, ఆర్థిక, సామాజిక రంగాలలో అనేక సేవలను లౌకిక ప్రపంచానికి అందించింది. అయితే ఇంకా కొన్ని రంగాలలో కాలానుకూలంగా దూసుకొని పోలేదన్న సత్యం అందరూ ఒప్పుకోవలసినదే. తెలుగు కతోలిక వేదశాస్త్ర సభ్యులుగా "ఆధునిక ప్రపంచంలో శ్రీసభ" మనలను ఆంధ్ర, తెలంగాణ ప్రజల యొక్క దు:ఖములకు, సంతోషములకు ఆశానిరాశలకు స్పందిస్తూ, కాలానుకూలంగా వీటికి క్రీస్తే నిన్న, నేడు,రేపు సమాధానమని భావిస్తూ, శ్రీసభ యొక్క దీపాలుగా వెలుగొందడమే నేడు మన ముందు ఉన్న సవాలు అని మనం గ్రహించాలి.

❊ ❊ ❊ ❊

# ౭. ఆంధ్ర తెలంగాణాలలో గల ప్రస్తుత సవాళ్ళకు శ్రీసభ స్పందన

– ఫాదర్ గెడ్డం పీటర్ మరియదాస్, S.T.L.

**ఉపోద్ఘాతము**



తిరుసభ కేవలం ఆధ్యాత్మికంగానే కాక మానవుని సమగ్రాభివృద్ధిని కోరుకుంటుంది కనుక "ఆధునిక ప్రపంచంలో శ్రీసభ" అను ద్వితీయ వాటికను మహాసభ పత్రం మొదటి అధికరణంలోనే ఈ విషయాన్ని స్పష్టీకరిస్తుంది.

"లోకశ్రేయం శ్రీసభ శ్రేయం : మానవ దు:ఖం శ్రీసభ దు:ఖం లోకంలోని మానవులకు మంగళకరమైన విషయాలన్నీ శ్రీసభకు ఆనందాన్ని కల్గిస్తాయి. మానవుల దు:ఖానికి కారణమైన బాధలు ఘోరవిపత్తులు యుద్ధ బీభత్సాలు – శ్రీసభ హృదయాన్ని కలచివేస్తాయి. కంట తడిపెట్టిస్తాయి. మానవులు అనుభవించే ఆశానిరాశలు భావోద్వేగాలన్నీ శ్రీసభను ప్రభావితం చేస్తాయి. ముఖ్యంగా – సామాజిక వ్యవస్థలో అట్టడుగునగల పేదలు, పీడితులు బాధితులందరి జీవన సమస్యలు అటు ప్రపంచానికే కాదు ఇటు శ్రీసభకూ పెను సవాళ్ళవుతాయి. ఒక్క మాటలో చెప్పాలంటే – మానవుల మనుగడకు, విమోచనకు, వికాసానికి సంబంధించిన ప్రతి అంశము శ్రీసభకు సైతం అంతరంగిక విషయము అవుతుంది. సాటి మానవుల సుఖ దు:ఖాలకు శ్రీసభలో సభ్యుడైన ప్రతి క్రైస్తవుడి హృదయము స్పందిస్తుంది" (సంఖ్య 1).

"శ్రీసభ దైవ సంఘమే అయినా మొదటిగా అది మానవ సంఘం. మానవ సంఘాన్ని నడిపించేది మానవుడైతే దైవ సంఘాన్ని నడిపించువారు. స్వయంగా దేవుడు", కనుక దేవుడు మానవున్నుంచి కోరుకొన్న విధంగా జీవించడానికి దైవ సంఘం ప్రయత్నిస్తుంది. "ఆధునిక ప్రపంచంలో శ్రీసభ" అధికార పత్రం బోధించు

అతి ముఖ్యమైన అంశం : శ్రీసభ కేవలం అధ్యాత్మిక ప్రగతివైపే దృష్టి సారించక ఆర్థిక, రాజకీయ, సామాజిక అభివృద్ధి నందు దృష్టిని సాదిస్తుంది. లౌకిక సుఖదు:ఖాలలో పాలుపంచుకుంటుంది.

"ఆంధ్ర-తెలంగాణలలో గల సవాల్లకు శ్రీసభ స్పందన" అను ఈ ఉపన్యాసంలో ముందుగా శ్రీసభ సభ్యులంగా మనకు లౌకిక ప్రపంచముపై వున్న బాధ్యతల్ని తెలియజేస్తాను. తరువాత, తెలుగు రాష్ట్రాల ప్రజలు ఎదుర్కొంటున్న సవాళ్ళను ముఖ్యంగా సాంఘిక, రాజకీయ, ఆర్థిక, మత, కుటుంబ సమస్యలను చర్చించి, అటు తరువాత తెలుగు శ్రీసభ ఈ సవాళ్ళకు ఎలా స్పందిస్తువుంది? ఎలా స్పందిస్తే బావుంటుంది. అన్నదాన్ని చర్చించడానికి ప్రయత్నిస్తాను. అయితే పరిమితులతో కూడిన ఈ ఉపవాస్యం ఉభయరాష్ట్రాలలోవున్న అన్ని సవాళ్ళను సమయ పాలన వల్ల చర్చించడం లేదు. విశ్లేషించిన కొన్ని సవాళ్ళుకూడా, మనం ఉమ్మడి ప్రజలం కాబట్టి క్రొత్తగా కూడా వుండవు. కనుక కొన్ని ముఖ్య సవాళ్ళను అధ్యయనం చేద్దాం.

**సవాళ్ళు - విశ్వ శ్రీసభ**

ఈ బలహీన మానవ ప్రపంచంలో ఓ సంఘం కానీ, మతం కానీ, రాజకీయ పార్టీ కానీ, కుటుంబం కానీ సంపూర్ణతను సాధించలేదు. దేవుని బిడ్డలంగా, సంఘ సభ్యులంగా చేయవలసినదల్లా పరిపక్వత కోసం ప్రయత్నించడం "ఆధునిక ప్రపంచంలో శ్రీసభ అను ద్వితీయ వాటికన్ అధికార పత్రం ఆధునిక ప్రపంచంలోని అనేక సవాళ్ళను సమస్యలను ఎలా ఎదుర్కొనాలని, శ్రీసభ దృక్పథాన్ని తెలియజేసింది. ఇందులో ముఖ్యమైనవి. వివాహము, సంస్కృతి, ఆర్థిక అభివృద్ధి, కుటుంబము, యుద్ధము, వివిధ రకాల సంస్థల రాజకీయము, ప్రపంచ శాంతి, ముఖ్యమైనవి. ప్రపంచ స్థితిగతులను చూసి ఆయాకాలాలలోని పాపుగార్లు అనేక సాంఘిక ప్రబోధాలను చేశారు. 1891 సం॥లో 8వ లియో పాపుగారు వ్రాసిన "నీకు స్తుతి కలుగుగాక" లౌదాతొసి నుంచి ఫ్రాన్సిస్ పాపుగారు వ్రాసిన వరకు శ్రీసభ సంఘం ఎదర్కొను సవాళ్ళకు స్పందిస్తూ తన దృక్పథాన్ని తెలియచేసింది.

**లౌకిక ప్రపంచంలో క్రైస్తవుల బాధ్యత :**

"ప్రభువు ఆత్మ నాపై వున్నది. పేదలకు సువార్తను బోధించుటకై ఆయన నన్ను అభిషేకించెను చెరలోనున్న వారికి విడుదలను గ్రుడ్డివారికి చూపును

కలిగించుటకు, పీడితులకు విమోచనమును కలుగచేయుటకు, ప్రభుహిత సంవత్సరమును ప్రకటించుటకు ఆయన నన్ను అభిషేకించెను" (లూకా 4:18-19). ఈ వాక్యాలు యేసుక్రీస్తు ప్రభువు మానవ రక్షణ కోసం ఏర్పాటు చేసుకొన్న ప్రణాళికను - క్రీస్తు అనుచరులంగా శ్రీసభ ఈ ప్రణాళికను మన ముందు వుంచాయి. "మానవులందరితో కలిసి సహయాత్రికులుగా శ్రీసభ ముందుకు సాగుతూనే వుంటుంది. భౌతిక జీవనంలో ఎదురయ్యే ఆటు పోట్లను, సుఖ దు:ఖాలను తాను పంచుకొంటుంది. అంతే కాదు పిండిలో పులియకిణ్వంలా లౌకిక సమాజానికి ఆత్మలా వ్యవహరిస్తూ - క్రీస్తు ప్రభువు ద్వారా లోకాన్ని నూత్నీకరించడానికి కృషి చేస్తుంది. (నెం. 40)

### తెలుగు ఉభయ రాష్ట్రాలలో సవాళ్ళు

ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలుగా విభజింపబడిన తరువాత రాజకీయంగా అనేక సమస్యలను, సామాజికంగా అనేక సవాళ్ళను గమనిస్తున్నాం. ఆర్థిక అభివృద్ధి జరగాలని ఆంధ్రకు ప్రత్యేక హోదా కావాలని పోరాటాలు సాగుతూనే వున్నాయి. రెండు రాష్ట్రాల నాయకుల వారి వారి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రయత్నిస్తున్నారు. (ప్రభుత్వం వెబ్‌సైట్‌లో వివిధ రకాలను తెలుసుకోవచ్చు) అయితే అందులో మరి ముఖ్యంగా పేదవాడు వీటి ద్వారా లబ్దిపొందకుండా వుంటే ప్రాంతీయ శ్రీసభ వారికి సహాయాన్ని అందించాలి.

### వివాహ - కుటుంబ వ్యవస్థ

"ఏ సమాజంలో వివాహ వ్యవస్థ పచ్చగా వుంటుందో, ఎక్కడ కుటుంబ వ్యవస్థ వెచ్చగా వర్థిల్లుతూ ఉంటుందో - అక్కడ వ్యక్తులు సమగ్ర వికాసాన్ని సాధిస్తారు" (నెం. 47) వివాహ వ్యవస్థ సమాజానికి పునాదులు, పునీత జాన్ పాల్ పాపుగారు 1981 వ్రాసిన అను సహవ్యవస్థతో సుపరిచితం, పరిశుద్ధ ఫ్రాన్సిస్ పాపుగారు ఇటీవల వ్రాసిన ప్రేమానందం (ఆమోరిస్ లెతిసియో) వివాహానికి కుటుంబ జీవనానికి ఎంతో ప్రాముఖ్యతను ఇస్తున్నాయి. వాటిలో పరిశీలిస్తున్న కుటుంబ సమస్యలు గమనిస్తే ఎన్ని కుటుంబాలు శాంతి, సమాధానాలు లేకుండా ఉన్నామో అర్థం అవుతుంది. ముఖ్యంగా స్త్రీలు కుటుంబ జీవితంలో ఎంతటి బాధలను అనుభవిస్తున్నారో కూడా అర్థం అవుతుంది.

టి.వి. లల్లో వచ్చు "రచ్చబండ" "బతుకు జట్కాబండి" "ఇది కథకాదు జీవితం" లాంటి కార్యక్రమాలు, వాటిలో పరిశీలిస్తున్న కుటుంబ సమస్యలు గమనిస్తే ఎన్ని కుటుంబాలు శాంతి, సమాధానాలు లేకుండా వున్నాయో అర్థం అవుతుంది. ముఖ్యంగా స్త్రీలు కుటుంబ జీవితంలో ఎంతటి బాధలను అనుభవిస్తున్నారో కూడా అర్థం అవుతుంది.

వివాహ వ్యవస్థ మన దేశంలో, రాష్ట్రంలో పటిష్టంగా వుంది, అని ఈనాడు చెప్పలేము. ప్రాశ్చాత్య సంస్కృతి, అనుమానాలు, వ్యసనాలు, పేదరికం, నిరుదోగ్యం, పురుషాధిక్యం, ఆర్థిక సమస్యలు, వివాహానికి ముందు సంబంధాలు, వివాహేతర సంబంధాలు, కులాంతర, మతాంతర వివాహాలు, వరకట్నం, దాంపత్య జీవితం గూర్చి సరైన అవగాహన లేక పోవడం, అశ్లీల చిత్రాలు, అత్తా కోడళ్ల వైకరి, శ్రీసభ బోధలు తెలియక పోవడం, పెద్దలకు ఎదురు తిరిగి వెళ్ళిపోవడం, పెద్దలు నిర్ణయించు వివాహాలు, ఉద్యోగరీత్యా తల్లిదండ్రులు పిల్లలకు దూరంగా వుండటం వంటి సమస్యలు వివాహాన్ని కుటుంబ జీవనాన్ని చిన్నాభిన్నం చేస్తున్నాయి.

ఫ్రాన్సీస్ పాపుగారు అందించిన "ప్రేమానందం" లోని రెండవ అధ్యాయము పూర్తిగా కుటుంబ అనుభవాలు, సవాళ్ళను గూర్చి అధ్యయనం చేసింది. కుటుంబంలో అన్నీ సజావుగా వున్నప్పుడు అంతా బాగానే వుంటుంది. కష్టాలు, ఆర్థిక ఇబ్బందులు, రోగాలు వచ్చినపుడు వాటిని సరైన విధంగా ఎదుర్కొని బయట పడకపోతే అస్థిరత ఏర్పడుతుంది. భార్యభర్తలు ప్రామాణికంగా వుండక పోవడానికి అవకాశం వుంది. ఈ సందర్భంలో ప్రత్యేకంగా కథోలిక క్రైస్తవులకు శ్రీసభ కేవలం చట్టాలు, భాద్యతలు చూపించడం కాక దైవకృపను స్వీకరించే విధంగా, ఓర్పుతో వుంటూ, వారిని బయటకు తీసుకొని రావడానికి తోడ్పడాలి (సంఖ్య 37).

మనుష్యుల్ని ప్రేమించి వస్తువులను వాడుకోవాలి. కానీ ప్రస్తుతం సమాజంలో మనుష్యుల్ని వాడుకొని వస్తువులను ప్రేమించడం గమనిస్తున్నాం. బంధాలను తెంచుకుంటున్నాం. స్వార్థంతో కన్న తల్లిదండ్రులను కూడా ఇంటి బయట వుంచడమో లేక ఏదో ఒక వృద్ధాశ్రమంలో చేర్పించడమో చూస్తున్నాం.

వివాహము, కుటుంబ జీవనం మెరుగు పరచడం కోసమే ప్రాంతీయ శ్రీసభ ప్రత్యేక కమీషన్‌ను ఏర్పాటు చేసింది. అంతే కాకుండా ప్రతి మేత్రాసనంలో

వివాహ తీర్పుదు సదస్సులు, పెళ్లయి, వారికి ప్రత్యేక వడకాలు, హితబోధలు (కౌన్సిలింగ్‌లు) ఇస్తున్నారు. ఈ ప్రయాత్నాలను మనం అభినందించాలి. "వివాహం కుటుంబ జీవనానికి సంబంధించిన విషయాల్లో సామాన్య క్రైస్తవులకు సరైన సూచనలు సలహాలను అందించడానికి గాను, గురువులు ప్రత్యేక శిక్షణ పొంది వుండాలి.... విశ్వాసులకు దాంపత్య జీవనం, కుటుంబ ప్రాధాన్యం మొదలగు అంశాలను వివరించాలి (సంఖ్య 52). ఇంకా కుటుంబ, వివాహ సంక్షేమం కోసం మరిన్ని సేవా సంస్థలను ఏర్పాటు చేయవలసిన అవసరం ప్రాంతీయ శ్రీసభకు ఎంతైనా వుంది.

**సఖ్యత**

"ఆధునిక ప్రపంచం నేడు సఖ్యతను కోరుకుంటుంది. పౌర జీవనంలోనూ, ఆర్థిక సామాజిక రంగాలలోనూ భిన్న వర్గాలవారు కలసి ఒకతాటిపై నడవాలని శ్రీసభ బోధిస్తుంది. మానవుడు ఈలోకంలో పడినప్పటి నుంచి విభేదాలు కనిపెడుతున్నాం. ఆడపిల్లా లేక మగపిల్లవాడా? తెలుపా – నలుపా? ఏ కులం ? అన్న దగ్గర్నుంచి చనిపోయి ఖననం చేసేవరకు ఈ అసమానతలు వెంటాడుతునేఉ న్నాయి.

ఇందులో ముఖ్యమైనది "కులం". ఇది కేవలం రాజకీయాల్లో, సమాజంలోనే కాక విచారణల్లో గురువుల మధ్య, మఠవాసుల మధ్య, రాజ్యం ఏలడం గమనించవచ్చు. కులం మూల మూలలా ప్రభంజనం చేస్తువుంది. కులాన్ని సమూలంగా నిర్మూలించినపుడే సమాజంలో సర్వమానవ సమానత్వం సాధ్యం అవుతుంది. కులం పేరుతో ఎన్నో అరాచకాలు మన ప్రాంతాలలో జరుగుతూనే ఉ న్నాయి. ఉదా : హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో పి.హెచ్.డి. చేస్తూ వర్గ భేదాలతో పోరాడి, జనవరి 17, 2016న ఆత్మహత్య చేసుకున్న వేముల రోహిత్ మనకు తెలుసు. అతను వ్రాసిన సూసైడ్ నోట్‌లో విషయాలు తెలుసుకోవచ్చు. ఇటీవలే కడప మేత్రాణులకు జరిగిన సంఘటన తెలిసిందే. కంచే చేను మేస్తే ఎలా? ఇలాంటి వన్నీ శ్రీ సభను కళంకితం చేస్తున్నాయి. "శ్రీసభ చరిత్రను పరిశీలిస్తే పవిత్రాత్మను ధిక్కరించి, పాపకర్మలను ఒడిగట్టినవారు కొందరు కనిపిస్తారు. గరువులు సామాన్య క్రైస్తవులతో సహా ఎందరో పవిత్రాత్మ ప్రేరణను దైవాదేశాలను మీరి

దైవజన సంఘాన్ని కళంకితం చేశారు... ఇలాంటి పోరాటాల్లో ఈనాడు కూడా జరుగుతున్నాయన్న చేదు నిజాన్ని శ్రీసభ భారమైన హృదయంతో ఒప్పుకుంటుంది. ప్రభు సాక్షులుగా బతకవలసిన వారే ప్రభుసువార్తకు ప్రతికూల సాక్షులుగా జీవిస్తూ వుండడం శ్రీసభను ఎంతగానో బాధిస్తుంది. (సంఖ్య 43).

ఈ సందర్భంలో బెజవాడ విల్సన్ గారిని గుర్తుకు తెచ్చుకొని అభినందించాలి. రామన్ మేగసేసె అవార్డు గెలిచిన ఈయన మనషులు విసర్జించిన మలాన్ని చేతులతో ఎత్తి పోస్తున్న వారి విమోచన కోసం శ్రమించారు. ఇలా ఎంతో మంది యన్.జి.ఓలు నిస్వార్థంతో పనిచేస్తున్నారు. ఉన్నత ఆశయాలతో ముందడుగు వేస్తున్నారు. తెలుగు శ్రీసభలో ఒక భాగం ఎస్.సి.ఎస్.టి.బి.సి కమీషన్ సమాజంలో జరుగుతున్న వాటిని ఖండిస్తూ అవసరమైనప్పుడల్లా ర్యాలీలు చేస్తూ ఈ భాగం కృషి చేస్తువుంది.

**ఆర్థిక రంగం**

సంఘ అసమానతల్లో ఇంకొకటి పేదరికం. మునుపెన్నడూ లేని విధంగా ఈనాడు దేశం, రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాదిస్తూ వుంది. ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడం కోసం ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థను మెరుగు పరచడం కోసం ఎవరు ఎలాంటి ప్రయత్నాలు చేసినా మనం హర్షించాలి అని శ్రీసభ బోధిస్తుంది. కాని, ఆర్థిక అభివృద్ధి మాత్రమే సర్వరోగ నివారిని కాదు అని గుర్తించాలి. సమగ్ర అభివృద్ధి మానవునికి ఎంతైనా అవసరం అని గుర్తించాలి.

చదువుల్లో, వ్యాపారాల్లో, వ్యవసాయంలో ఎన్నో రాయితీలను ప్రభుత్వాలు ప్రజల అందుబాటులోనికి తీసుకొస్తున్నాయి. ఆర్థికంగా అందరూ మెరుగుపడాలనే ఇరు రాష్ట్రాలు ప్రయత్నిస్తున్నాయి. సరైన వేతనాలు అందిస్తున్నాయి. జీవిత విధానం మెరుగు పడింది. గుడిసెల్లో కాక ఓ మోస్తారైన ఇళ్ళను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇంత చేస్తున్నా పేదరికం పూర్తిగా సమసిపోలేదు. రోగాలు వస్తే వేలకు వేలు ఖర్చు అవుతుంది. కన్న తల్లులను తండ్రులను చూసుకోలేక ఆర్థిక భారం వల్ల ఏ వృద్ధాశ్రమాలలోకి వారిని పంపివేయడం చేస్తున్నాం. పంటలు చేతికి రానప్పుడు అప్పుల బాధలతో ఎంతో మంది రైతులు ఉరివేసుకొని చనిపోయిన వారిని చూస్తున్నాం. 20% మంది స్వార్థపరులు 70% శాతం వనరులను దోచుకొంటున్నారు. 80%

మంది పేదలకు మిగిలిన 30% మాత్రమే వుంది. భగవంతుడు సృష్టించిన ఈ సృష్ఠి సంపూర్ణమైనది. అందరి కొరకు అందించబడింది. సమాజంలోని ఏ రంగంలోనైనా అభివృద్ధి ఫలాలు అందరికీ సమానంగా అందాలంటే అభివృద్ధి ప్రక్రియలో అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యం వుండాలి.

పరిస్థితులు పై విధంగా వున్న సందర్భంలో ప్రాంతీయ శ్రీసభ ఎన్నో విధాలుగా ఆర్థిక అభివృద్ధికై జీవన స్థాయిని మెరుగు పరచడానికి, పేదరికాన్ని నిర్మూలించడానికి తన బాధ్యతను సాంఘిక కార్యక్రమాల ద్వారా, ముఖ్యంగా సమాజ సంఘాల ద్వారా ప్రయత్నిస్తోంది. చైతన్యవంతుల్ని చేస్తోంది. పేదరికాన్ని నిర్మూలించడంలో మేత్రాసనాల్లోని సంక్షేమ సంఘాలు వాటి వాటి పరిధిలో ప్రయత్నం చేయడం హర్షించదగ్గ విషయం అంతేకాక కొన్ని మతసంస్థలు ఉదా : డాన్‌బోస్కో సంస్థల వంటివి ఈ కారణం కొరకు ప్రయత్నిస్తున్నాయి.

**రాజకీయ రంగం**

“అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి కోసం ఏర్పడినవే రాజకీయ వ్యవస్థలు. మునుపెన్నడూ లేని విధంగా నేడు ప్రజల్లో రాజకీయ చైతన్యం పెరుగుతోంది. రాజకీయ పాలనా వ్యవస్థలలో వారు చురుకుగా పాల్గొనడానికి క్రియాశీలకమైన పాత్ర వహించడానికి ముందుకు వస్తున్నారు. సామాజిక, రాజకీయ రంగాలలో తమకున్న హక్కులను సద్వినియోగం చేసుకోడానికి ముందుకు వస్తున్నారు (సంఖ్య 73) అని శ్రీసభ అభిప్రాయ పడుతుంది. కొన్ని సందర్భాలలో దీనికి భిన్నంగా మన తెలుగు రాష్ట్రాలలో వున్నట్లు కనబడుతుంది. పాలకులు – తమకున్న అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ తమను ప్రశ్నించే ప్రజలను హింసాత్మక విధానాల ద్వారా అణచివేస్తున్నారు. ఉదా : ఆంధ్రలో కాపులను బిసిల్లో చేర్చాలని నిరాహార దీక్ష చేసినపుడు, అంగన్‌వాడి వారి ఉద్యోగుల జీతభత్యాలు పెంచుమని అడిగినపుడు – ఇంకా అనేక సందర్భాలలో ఇటువంటి దుష్టచర్యలు గమనిస్తున్నాం. సమాజ సంక్షేమం దేశాభివృద్ధి లక్ష్యాలుగా పని చేయవలసిన ప్రభుత్వాలు తమ తమ రాజకీయ ప్రయోజనాల కోసమో లేక పాలకవర్గం వారి స్వార్థ ప్రయోజనాల కోసమో పని చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఇవి దురదృష్టకరమైన పరిణమాలు (సంఖ్య 73).

క్రైస్తవులు రాజకీయంలో అడుగువేసి ప్రజలకు సేవచేయాలని ఆశ వున్న వారిని శ్రీసభ ప్రోత్సహించాలి. మైనారిటీలకు ఇస్తున్న ఋణాలను సద్వినియోగం చేసుకొనేలా ప్రోత్సహించాలి. వ్యతిరేక చర్యలు జరిగినపుడు క్రైస్తవులు ముందుకు వచ్చి ఖండించగలగాలి. అయితే ఈ విషయములో చిన్న చిన్న క్రైస్తవ సంఘాలే మనకన్నా ముందు వున్నాయని నా అభిప్రాయం. కనుక రాజకీయ జీవితానికి అవసరమైన నీతి నిజాయితీలు, ప్రజల పట్ల ప్రేమ ఆశయ సాధనలో అంకుంఠిత దీక్ష స్థైర్యాలు గలవారు – ప్రజాహితానికి ప్రపంచ ప్రగతికి అంకితమౌతూ రాజకీయ ప్రవేశం చేయాలని శ్రీసభ బోధిస్తుంది.

కొన్ని సందర్భాలలో కేంద్ర ప్రభుత్వము ప్రవేశపెడుతున్న క్రొత్త సిద్ధాంతాలు మత స్వేచ్ఛను భంగపరుస్తున్నాయి. ఉదా : క్రిస్మస్ రోజును పనిరోజుగా ప్రకటించడం ఆంధ్ర పుష్కర విధులు నిర్వహించడానికి ఉద్యోగులు తెల్ల పంచె, కండువా, చీరలను దరించాలని ప్రభుత్వం ఆదేశించడం, గోవధ చేయకూడదు అంటూ చివర ఏం భుజించాలో కూడా రాజకీయ పార్టీలు నిర్ధేశించినపుడు, ఇతర మతాల మనోభావాలను దెబ్బతీసినప్పుడు, మత స్వేచ్ఛ లేనప్పుడు, ప్రాంతీయ శ్రీసభ నోరు విప్పాలని నా అభిప్రాయం.

అన్నింటిలో హిందుత్వాన్ని ప్రవేశపెడుతున్న ప్రభుత్వాన్ని చూస్తున్నాం. జనవరిలో ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ మైసూర్‌లో జరిగింది. రైట్ సోదరులు విమానాన్ని తయారు చేయడానికి ముందే – భారత దేశం పుష్పక విమానం కనిపెట్టింది, అని సైన్సులో కూడా హిందుత్వాన్ని ప్రవేశపెడుతున్నారు. ఇవన్నీ కూడా ఒక మత సిద్ధాంతాలను ఇతరుల మీద రుద్దుతూ మత స్వేచ్ఛకు భంగం గల్గిస్తున్నాయి.

తిరుసభ ఇంకొక ముఖ్యమైన అంశాన్ని మనముందు వుంచుతుంది. శ్రీసభకు ఏ రాజకీయ వ్యవస్థతోనూ, ఏ రాజకీయ పార్టీతోను ప్రత్యక్ష సంబంధాలు వుండవు. శ్రీసభ లక్ష్యం అందుకు సమ్మతించువు.... శ్రీసభ తన ఆశలను ఆశయాలను నెరవేర్చుకోడానికి లౌకిక శక్తుల మీద ఆధారపడదు. లౌకిక అధికారులు ఇచ్చే గౌరవ పురస్కారాల కోసం వెంపర్లాడదు (76). ఇది సున్నితమైన విషయం. ప్రభుత్వాలు మారుతూ వుంటాయి. – అందులో క్రైస్తవుల సంఖ్య తక్కువ కనుక

రాజకీయనాయకులతో ప్రభుత్వాలతో జాగ్రత్తగా వ్యవహరించాలని వ్యక్తిగత అభిప్రాయం.

**పర్యావరణ పరిరక్షణ**

సకాలంలో వర్షాలు లేకపోవడం, రైతులకు గిట్టుబాటు ధర చేతికి అందకపోవడం, మురికి వాడలు వాటివల్ల రోగాలు – ప్రకృతిని నాశనం చేయు వృధా వస్తువులు, కరువులు మొదలగునవి మన సమాజంలో చూస్తూనే వున్నాం. ఈ మధ్యకాలంలో ప్రజల్లో పర్యావరణ పరిరక్షణ గూర్చి అవగాహన ఎక్కువైందనే చెప్పాలి. రెండు రాష్ట్రాల్లో చెట్లు నాటు కార్యక్రమం (హరిత వనం) ఏర్పాటు చేశారు. ఇంకుడు గుంతలను గూర్చి ప్రభుత్వం అవగాహన కల్పిస్తుంది. అడవులను సంరక్షిస్తూవుంది.

పరిశుద్ధ ఫ్రాన్సీస్ పాపుగారు వ్రాసిన "నీకు స్తుతి కలుగునుగాక" పత్రం పర్యావరణ పరిరక్షణ గూర్చి నేర్పుతుంది. రాబోయే తరాలు బ్రతకడానికి, ఈ ప్రపంచంలో జీవించడానికి సరైన విధంగా ఈ ప్రపంచాన్ని ఏర్పాటు చేసి, భావితరాలకు అందించాలి. అది మన బాధ్యత అని బోధించారు. కాలుష్యం, చెత్త, వృధా చేయు సంస్కృతి నుంచి మనం బయటపడాలని బోధించారు. సహజవనరులైన నీటిని కొంటున్నాం. కరువులను చూస్తున్నాం. అతివృష్టి లేక అనావృష్టిని గమనిస్తున్నాం.

ప్రభుత్వ ప్రణాళికలో ఏకమై పర్యావరణ పరిరక్షణ కోసం అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం – ప్రకృతిని పరిరక్షించు బాధ్యతను ప్రజలకు బోధించడం చేయాలి. స్వచ్ఛ్ భారత్ లాంటి మంచి కార్యాలను విచారణల్లోను, విద్యా సంస్థల్లో ప్రవేశపెట్టాలి.

**ఉన్నత విద్య**

ఎల్.కె.జి. లో చేరడానికి రూ॥ 10,000/– కావాలి, ఉన్నత విద్యను అభ్యసించడానికి లక్షలు కావాలి. మధ్య తరగతి వారికి పేదవారికి ఉన్నత విద్య ఇప్పటికి అందని ద్రాక్షాలాగానే ఉంది. ప్రభుత్వాలు రాయితీలు ఇస్తున్నాకూడా ఉన్నత విద్య అనేక కారణాల వల్ల అందరికి అందడం లేదు.

ప్రాంతీయ శ్రీసభలో ఎన్నో విద్యా సంస్థలు వున్నాయి. పేదవాల్లకు రాయితీ అందించే ఆచారం ఓ ప్రక్క వున్నా, ఈ మధ్యకాలంలో ధనార్జనే ముఖ్యంగా కొన్ని సంస్థలు నడుస్తున్నాయి. వీటి ద్వారానే కొన్ని మేత్రాసనాలు జీవిస్తున్నాయి అనడంలో అతిశయోక్తి లేదు. కొన్ని సంవత్సరాలు జ్యోతిర్మయి సంస్థ ఉన్నత చదువులు అభ్యసించువారికి ఆర్థికంగా కొంత మందికి సహాయం చేసింది. కొన్ని మేత్రాసనాల్లో ఎడ్యుకేషనల్ సొసైటి పేరుతో పేదవాల్లకు ఉన్నత విద్యను అందించడానికి ప్రయత్నిస్తున్నాయి. వీటిని తప్పక అభినందించాలి.

**వినిమయ సంస్కృతి**

తెలియని వాల్లను కూడా మెప్పించడానికి, అవసరం లేకున్నా, చేతిలో డబ్బులేకున్నా కొనుగోలు చేయడం వినిమయ సంస్కృతి. ఈ సంస్కృతిలో అందరం అంతో ఇంతో భాగస్తులమై పోయాం. రాబడిని బట్టి ఖర్చు కాక కోరికలను బట్టి కర్చు పెట్టడం అప్పుల పాలవడం చూస్తున్నాం. వ్యక్తిని బట్టికాక వ్యక్తికి వున్న వస్తువులను బట్టి గౌరవించే ఈ సమాజంలో ముఖ్యంగా యువతకు దీని పైన అవగాహన కల్పించే అవసరం ప్రాంతీయ శ్రీసభకు ఎంతైన వుంది. అవసరాలు తీరనప్పుడు ఎన్ని తప్పుడు మార్గాలైనా వెతుక్కొని ధనార్జన చేస్తున్నారు. ఈ కాలం యువత, కనుక వీరికి అవగాహన కల్పించాలి.

**ఉగ్రవాదం**

ప్రపంచాన్నంతా భయాందోళనలకు గురిచేస్తున్న సమస్య “ఉగ్రవాదం”. ఇది కేవలం ఇతర దేశాల్లో వుంది. ఇతర రాష్ట్రాలలో వుంది మన సమస్యకాదు అనుకోవడం పొరపాటు. ఈ మధ్య కాలంలోనే హైదరాబాదులో ఉగ్రవాద సంస్థలకు పరోక్షంగా సహాయపడేవారిని ఇంటెలిజెన్స్ బృందం పట్టుకొని విచారించింది. సంఘం మీద విరక్తి పుట్టిన ఎంతో మంది యువకులు ఈ ఉగ్రవాదానికి ఆకర్షితులౌతున్నారు. మతాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయ ఉనికి కోసం కొన్ని ఉగ్రవాద సంస్థలు అమాయకులను పొట్టన పెట్టుకొంటున్నాయి. ఇది మనకు ఓ పెద్ద సవాలే.

ఉపన్యాసాల ద్వారా, అంతర్జాలం ద్వారా యువతకు ఆశలు చూపించు వారిని ఖండించాలి. మన విద్యాసంస్థలలో దీనిని గూర్చి యువతకు తెలియచేయాలి.

## ముగింపు

"ఆధునిక ప్రపంచంలో శ్రీసభ" అను రెండవ వాటికన్ మహాసభ పత్రం లౌకిక ప్రపంచములో శ్రీసభ పాత్రను గూర్చి భోదించింది. విశ్వ శ్రీసభ అందించిన సూచనలను, భాద్యతలను ప్రాంతీయ శ్రీసభ మొదటినుంచి అనేక విధాలుగా ప్రయత్నం చేసి ఆచరణలో పెట్టింది. ముఖ్యంగా సాంఘీక, విద్య, వైద్య రంగాలలో అనేక సేవలను లౌకిక ప్రపంచానికి అందించింది. అయితే కొన్ని రంగాలలో ముందుకు దూసుకుపోలేక పోయింది. "చెడ్డవారు చేయు దుష్కార్యముల వల్ల ఈ ప్రపంచము ఎక్కువగా భాదపడదు కాని మంచివారి మౌనం వల్ల ఈ ప్రపంచం ఎక్కువగా భాదపడుతుంది అని నెపోలియన్ చక్రవర్తి అన్నట్లుగా కొన్ని సందార్భాలలో మన మౌనం వల్ల ఉభయరాష్ట్రాలు బాధపడ్డాయని చెప్పవచ్చు. క్రైస్తవేతరులకు అన్యాయం జరిగిన కూడా మన స్పందనను ప్రజలకు తెలియజేయగలగాలి.


కొన్ని సందర్భాలలో శ్రీసభ కేవలం క్రైస్తవులకు మాత్రమే సేవలను అందిస్తూ వుంది అన్న అభిప్రాయం కూడా ప్రజలలో ఉంది. దీనిన కూడా మనం గమనించి ప్రపంచానికి శ్రీసభ వెలుగులా ఉన్నట్టు, మన ప్రాంతీయ శ్రీసభ ఉభయరాష్ట్రలకు ఆత్మలా, వెలుగులా ఉండాలని ఆశిస్తూ పనిచేద్దాం.

❀ ❀ ❀ ❀

# 3. ఆంధ్ర తెలంగాణాలలో శ్రీసభ ఎదుర్కొంటున్న సంస్కృతులు

– అగ్రపీఠాధిపతులు ప్రకాశ్ మల్లవరపు
తెలుగు సేత: బ్రదర్ పాల బాలస్వామి

**ఉపోద్ఘాతము**



స్థిరంగాకాక, చైతన్యవంతమైన సాంఘిక – సంస్కృతిక, రాజకీయ, ఆర్థిక వాస్తవాలతో కూడిన ప్రపంచంలో చేతనానుభవంతో శ్రీసభ ఉండాలని ఆహ్వానిస్తున్న "ఆధునిక ప్రపంచంలో శ్రీసభ" అనే అధికారిక పత్రం ఆధారంగా నా ఈ పత్రాన్ని పరిమితితో సమర్పిస్తున్నాను. శ్రీసభ అందిస్తున్న క్రైస్తవ విశ్వాసం నేటి స్త్రీ పురుషులకు సమయోచితంగాను, సంధంగలదై ఉండాలి. ఈ లక్ష్యాన్ని సాధించాననే ఆశిస్తున్నాను. దయచేసి గమనించండి – ఆంధ్ర తెలంగాణాలలో గల వివిధ సంస్కృతులను నేను నా పత్రంలో వివరించుట లేదు.

**1. సంస్కృతి అనగా...** "ప్రత్యేకమైన సంఘాలకు, సమాజాలకు చెందిన మానవ కార్యకలాపాల నుండి ఉదయించు ఉత్పన్నాల యొక్క నికరమైన అల్లికయే సంస్కృతి అంటె. అందు భాష, సంప్రదాయాలు, ఆలోచనలు, సాంఘిక వ్యవస్థలు, కళలు, సాంకేతికం, విలువలు, జీవనం" అని 'కతోలికత్వం' అనే గ్రంథంలో రిచర్డ్ పి. మక్‌బ్రెయిన్ (పుట 381)లో చెప్పారు. సాదా నిఘంటువు ఇచ్చే అర్థం లేక నిర్వచనం ఏమన – "సంప్రదాయాలు, నమ్మకాలు, కళలు, జీవన విధానం, సాంఘిక వ్యవస్థలు, ఒక దేశపు లేక యూరోపియన్ల, ఇస్లాంల, అమెరికన్ల, భారతీయుల వర్గాలకు లేక ఆంధ్ర తెలంగాణలకు చెందినది సంస్కృతి".

**2. నవీన ప్రపంచం :**

దీనిని విశదీకరించాలి. ఎందుకన ముఖ్య ఇతివృత్తం "నవీన ప్రపంచంలో శ్రీసభ" కనుక. నా ఆలోచన ఏమిటంటే – ప్రపంచ చరిత్రలోని వివిధ ఘట్టాలలో

ఇతర ప్రజల గురించి, సంస్కృతి గురించి, ఈ భూగోళంలోగల ఇతర ప్రాంతాలలో జీవిస్తున్న మానవుల గురించి క్రమంగా అవగాహన పెరుగుకుంటూ వచ్చిందని. కాబట్టి ఒంటరితనపు జీవనం, ఆలోచనల నుండి, భౌగోళికంగా, సంస్కృతుల నుండి దూరంగ వెళ్ళటంలో క్రమక్రమంగా కదలిక ఉండింది. "ప్రపంచమంతటా వెళ్లి, సువార్తను బోధింపుడు" అనే శాసనం వలన యావత్ ప్రపంచం గూర్చి, మానవ జాతినంతటిని గురించి ఆలోచించడమే క్రైస్తవ విశ్వాసంగల శ్రీసభ యొక్క ప్రాథమిక సత్యాలలో ఒకటి. ఈ మధ్య శతాబ్దాలలోనే ఇతర దేశాలు, ప్రజలు, సంస్కృతులు గురించి ప్రజలలో అధికమైన అవగాహన వచ్చింది. ఈ అవగాహన అభివృద్ధికి వ్యాపారం, వాణిజ్యం తమవంతు సాయాన్ని అందించాయి. ఆధునిక సంఘంలో పారిశ్రామికీకరణం, వ్యాపారాల వలన ఈ అవగాహన మరింత జోరందుకుంది. "స్థానికంగా జీవించు, భౌగోళికంగా ఆలోచించు" అనే నానుడిని ఈ రోజుల్లో తరచూ ఆలకిస్తున్నాం. నేడు భౌగోళికంగా ఆలోచించడం నిర్బంధమయిందని మనకు తెలుసు. తత్ఫలితంగా, బహుశా, భౌగోళికరణం యొక్క సహ ఉత్పత్తిగా, ఈ నవీన సంఖ్యా ప్రపంచంలో "ఆధునిక సంస్కృతి" అనే నినాదం విస్తృతంగా వ్యవహారంలో ఉంది. వ్యక్తిగత స్వేచ్ఛకు వదలిపెట్టాలి, మతాన్ని స్వంత విషయంగా ఉంచాలి, శాస్త్రీయ దృక్పథం, భౌతిక-వినిమయ తత్త్వాలు, జీవితంలో సుఖించు, ఆధునిక నృత్యం, డబ్బులు సంపాదించుకో, ఆర్థికంగా బలపడు, మొదలయినవాటికి ప్రాధాన్యం లభిస్తుంది. ఇది బహుశా బహుగా విధించుకున్న ఆధునిక సంస్కృతి. ఇది ప్రపంచంలో దేశాలను, ప్రజలను కలుసుకొనే సంగతిగా కనిపిస్తుంది! వ్యాపార సంస్థా సంస్కృతి, అంతర్జాతీయంగా ముద్రపడిన వినియోగ వస్తువులుగా ఆధునిక సంస్కృతిలో ప్రబతులుతుంది. కొన్ని సమూహాలలో ఇది "ఏకరీతి సంస్కృతి" అని కూడ పిలువబడుతుంది.

### 3. స్థానిక, ఆధునిక సంస్కృతుల మధ్య ఘటనాఘటం :

పైన పేర్కొనిన "ఆధునిక సంస్కృతి" ప్రపంచమంతటా గల ప్రజలలో వేగంగా విస్తరిస్తూ, ప్రభావితం చేస్తూ లేదా ప్రాబల్యం పొందుతున్నప్పటికి, చాలాకాలంగా ఉంటున్న సంస్థల లేక స్వదేశ సంస్కృతులు ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో సమాజాల, సంఘాల ప్రజలలో జీవించి ఉన్నాయి. కనుక నూతన సంస్కృతి, వ్యక్తిగత సంస్కృతి రెండూ సమాంతరంగా జీవిస్తున్నాయి. కాని ఈ

స్థానిక సంస్కృతుల మీద వత్తిడి ఉంది. "ఆధునిక సంస్కృతి" యొక్క ఎదురు దాడిని తట్టుకొని నిలబడటం ఒక పోరాటమే! సంస్కృతుల మధ్య ఓ రకమైన ద్రవాభిసరణ (ఓస్మోసిస్) ఉంది, కాని వ్యక్తిగత సంస్కృతిని పరిరక్షించుకొనేందుకు క్రియాశీలకమైన ప్రతిఘటన ఉంది. తనకు చెందిన సంఘ సంస్కృతి యెడల సహజసిద్ధమైన ప్రవృత్తి, అభిరుచి ఉంది. అలా అని అందుబాటులో గల ప్రతీ సంస్కృతి మంచిది కానేరదు, అందమైనదీ కాదు.

**4. "ఆధునిక ప్రపంచంలో శ్రీసభ"** అనే అధికార పత్రం, అధిక శీఘ్రగతిన అభ్యుదయంవైపు ముందడుగు వేస్తున్న నవీన ప్రపంచంలోగల జీవన పోకడలయందుండు ప్రత్యేక లక్షణాలను సమీపించుటకు ప్రయత్నిస్తుంది. సకారాత్మకంగా, మెచ్చుకోలుగా అధికార పత్రం ప్రపంచంలోగల మంచిని గుర్తిస్తుంది. భూమి మీద మానవ కార్యకలాపం ఉత్పాదన సామర్థ్యంతో వివిధ పద్ధతుల ద్వారా అన్నీ సమకూర్చుకున్న సుఖ జీవనం కోసం ప్రకృతిని నియంత్రిస్తుంది. ఈ రకమైన మానవ కార్యకలాపానికి మార్గదర్శక సూత్రాలు అవసరం. ఈ కార్యకలాపం నిర్ణీతమైన నీతినియమాలను, ఆధ్యాత్మిక విధానాలను, విలువలను పాటించాలి. విజ్ఞాన, సాంకేతిక శాస్త్రాలు అభివృద్ధి వలన మానవులు దేవుని నుండిగాని, తోటి మానవుల నుండిగాని అన్యాక్రాంతం కాకూడదు. ఈ అధికార పత్రం యొక్క సూచన ఏమన: ఈ లోకంలో మానవ జీవం, కార్యకలాపం ఉంది కనుక శ్రీసభ లోకంతోగల సంబంధం గురించి యోచించాలి.

శ్రీసభ లోకంతో సంబంధం కలిగి ఉండాలన్నదే నిజమైతే – మానవులు, అందమైన సృష్టి, అనుదిన జీవనపు హుషారులు; మానవుల కార్యకలాపాలు; తాండవిస్తున్న ఆకలి, పేదరికం వంటి మానవ స్థితిగతులు; మానవ సంబంధాలు; కార్యకలాపాల ప్రభావితం చూపే బహిర్గత పాపం; ఆధునిక స్త్రీపురుషుల యొక్క ఆందోళనలు, అభిలాషలు, మొదలయిన వాటిని శ్రీసభ గమనించాల్సి ఉంటుంది. మరో మాటలో చెప్పాలంటే – లోకాన్ని విడిచి, శ్రీసభ ఒంటరిగాను, ఉదాసీనతతోను ఉండలేదు. లోకంతో తెగదెంపులు చేసుకోనూ లేదు. శ్రీసభ లోకంలోనే ఉంది, ఇక్కడ మన ప్రభుని మాటలను గుర్తు చేసుకోవాలి: "మీరు లోకములోనే ఉన్నారు, కాని లోకానికి చెందినవారు కారు."

**5. శ్రీసభ లోకంలోనే ఉంది :**

నేటి లోకంలో "ఆధునిక ప్రపంచం"లోనే శ్రీసభ ఉండాలి. దీని భావం – క్రీస్తునందు విశ్వాసుల సమాజంగా శ్రీసభ జీవించాలి, లోకంలోకి ప్రవేశించాలి, నిజమైన మానవ ప్రపంచంలోకి అవతరించాలి. యేసుక్రీస్తులా, వాక్కు మనుష్యవతారం ఎత్తినట్లు, తన గుడారంను భూమిపై వేసినట్లు, మన మధ్యనే జీవించినట్లు శ్రీసభ, క్రీస్తుని నిగూఢ శరీరం, ప్రపంచంలోనే ఉండి తీరాలి. అపొస్తులుల కాలం నాటినుండి, చరిత్రలో ప్రతీ ఘట్టంతో శ్రీసభ ప్రపంచ చరిత్రలో లోకానికి ప్రక్కనగాక, లోకంలో ఉండి, పయనిస్తూ వచ్చింది. ఒక విధంగా శ్రీసభ చరిత్ర కూడ ప్రపంచ చరిత్రలో భాగమై ఉంది. ప్రపంచ చరిత్రకు చెందిన ఈ సుదీర్ఘ ప్రయాణంలో అంతా ఒక తిన్నని గీతలా సాఫీగా సాగలేదు. శ్రీసభ మానవజాతిపై ప్రభావం చూపినట్లు, శ్రీసభ కూడ ప్రపంచం వలన ప్రభావితురాలయింది. గత 20 శతాబ్దాలలో రకరకాల ప్రజలను, వివిధ సంస్కృతులను ఎదుర్కొన్న క్రమంలో హెచ్చుతగ్గులు (ఆటుపోటులు) ఉండిన సందర్భాలు కోకొల్లలు.

**6. శ్రీసభ విధి :**

ఈ లోకంలో ఉండగా, శ్రీసభ ప్రపంచంలో కలుగజేసుకొని, యాత్రను కొనసాగించాలి. క్రైస్తవ విశ్వాసానికి కట్టుబడి ఉండటంలో కృషి సల్పుతూ, ప్రపంచానికి దైవరాజ్య శుభవార్తను సమర్పించాలి. ఈ ప్రపంచంలో రక్షణ గుర్తుగా, సంస్కారాల చిహ్నంగా ఉండటానికే ఆమె పిలువబడింది. అధికార పత్రం చెబుతున్నట్లు శ్రీసభకు ఒక బాధ్యత ఉంది – "తన ధర్మంను నిర్వర్తించాలంటే అన్ని కాలాలలోను శ్రీసభ కాలసంకేతాలను గుర్తించాలి, వాటికి సువార్తా విలువల ప్రకారం భాష్యం చెప్పాలి" (సంఖ్య 4).

**7. సంస్కృతులు – సవాళ్ళు :**

అసలు చర్చ విషయానికి వద్దాం. ఆంధ్ర – తెలంగాణలలో సంస్కృతి రీత్యా ఎదుర్కొంటున్న సవాళ్ళు మన ఇతివృత్తం. నాకు తెలుసు, నేను జారుడు నేలమీద ఉన్నానని (అంటే జాగ్రత్తగా నడవాలి) సంస్కృతి యొక్క పరిమాణం అధికం – వాచకమేమో జటిలం. కనుక సంతృప్తికరంగా దాని గురించి చెప్పలేం.

అందువలన విషయాన్ని కుదించి, ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలలో గల క్రైస్తవ సువార్తా ప్రచార ప్రయోగ సందర్భానికే కట్టుబడి ఉంటాను. ఆంధ్ర తెలంగాణలలోగల సువార్తా ప్రచార ప్రయాసాలను మన దేశంలోనే ఇతర ప్రాంతాల, ముఖ్యంగా ఉ దీర్ఘకాల పరిణతిగల ప్రాంతాల, శ్రీసభ చరిత్రతో సాపేక్షికంగా పోల్చుకుంటే, మనది అతి చిన్న చరిత్ర అని మనకు తెలుస్తుంది. ఈ చర్చా విషయం గురించి ఇంకా మాట్లాడే ముందు "సంస్కృతి" యొక్క నిర్వచనం, వివరణల గురించి మరో మారు జ్ఞప్తికి తెచ్చుకొని, సేదదీరటం మంచిది. మొదట్లో సంస్కృతి గురించి – "ప్రత్యేకమైన సంఘాలకు, సమాజాలకు చెందిన మానవ కార్యకలాపాల నుండి ఉ దయించు ఉత్పన్నాల యొక్క నికరమైన అల్లికయే సంస్కృతి. అంటే అందు భాష, సంప్రదాయాలు, ఆలోచనలు, సాంఘిక వ్యవస్థలు, కళలు, సాంకేతికం, విలువలు, జీవనం" అని అనుకున్నాం. ఇంకను మూడవ ప్రకరణంలో "అలా అని అందుబాటులో గల ప్రతీ సంస్కృతి మంచిది కానేరదు, అందమైనదీ కాదు" అని చూశాం. అందుబాటులో గల సంస్కృతిని, జీవనాన్ని ధృవీకరించే కన్నా నిరాకరించవచ్చు.

సాంఘిక శాస్త్రం ఈ విధంగా వివరించి నిర్వచిస్తుంది: "సంఘంలో (లెక్కింపలేని, లెక్కింపగల) సంస్కృతి ప్రత్యేక సంఘాలలోని ప్రజలు అంగీకరించుకొని పంచుకొనే నమ్మకాలను, జీవన విధానాలను, కళలను, ఆచారాలను సూచిస్తుంది" ఇచ్చిన మరొక నిర్వచనం ఏమన – "సంస్కృతి". అంటే భాష, కట్టుబాట్లు, విలువలు, నమ్మకాలు, ఇంకను ప్రజల అన్నింటి కలయిక, జీవన విధానం. వివిధ సంగతుల కలయిక, ప్రజల ఆలోచనలు, వారి నడవడి, వారికి సొంతమైన అన్నింటి మేలి కలయికయే సంస్కృతి (ఈ రెండు నిర్వచనాలు ఆక్స్‌ఫర్డ్ ఎడ్వాన్స్‌డ్ లర్నర్స్ డిక్షనరీ నుండి గ్రహించడమైనది). కనుక, సంస్కృతి మానవుని యొక్క ముఖ్యమైన అంశం. ఎవరూ ఈ సంస్కృతి వెలుపలగాని, లోపలగాని లేరు. ఒక వ్యక్తి చాలా సంస్కృతుల్లో లేక ఉపసంస్కృతుల్లో భాగమై ఉండవచ్చు.

## 8. తెలుగునాట గల సంస్కృతి :

ఆంధ్ర తెలంగాణలలోగల శ్రీసభ ఎదుర్కొంటున్న సంస్కృతిని వివరించడానికి ఇపుడు నేను ధైర్యం చేస్తూ కొంత స్వేచ్ఛను కూడ తీసుకుంటున్నాను. నిర్వచనాలు స్పష్టతను ఇచ్చినా, స్వల్ప భేదాల యొక్క పరిమితిగల అర్థాలు. ఇచ్చిన

నిర్వచనాల్లోకి, వివరాల్లోకి రావని మనకు తెలుసు. ఆంధ్ర తెలంగాణ సంస్కృతిని ఈ విధంగా వివరించవచ్చు. జీవనం, సంప్రదాయాలు, సంఘ ఆచారాలు భాషతో ముడిపడి ఉంటాయి. తెలుగు, ప్రాంతీయత లేక ప్రాంతీయ సువాసనలు, శబ్ద విన్యాసం, పద ప్రయోగం, ప్రబలంగా హైందవ మత అవలంబన, అధికార క్రమంలో సాంఘికంగా నిర్వహిస్తున్న సంప్రదాయపు కులవ్యవస్థ, అద్వితీయంగా ఎదిగిన కళలు, నృత్యాలు, వ్యవసాయం మీదనే అధికంగా ఆధరపడిన జీవనం, తెలంగాణలో 400 సంవత్సరాల వరకు నైజాం పాలన యొక్క చరిత్రాత్మక దశ, ఆంధ్రలో అదే మాదిరి ఆంగ్లేయుల పాలన, ప్రభావితం చేసిన జమిందారితనం, చిన్న చిన్న రాజ్యాల కుటుంబ పాలనలు, ఇవన్నీ ప్రజా మనసుల్లో నెలకొని ఉన్నాయి. మూడు ముఖ్యనదుల మధ్యగల ప్రాంత ప్రజలకు విదేశీయుల నుండి సంప్రదాయబద్ధమై, సంఘ ప్రధమైన కతోలిక ప్రేషితులు వచ్చి క్రీస్తు సువార్తను బోధించారు. మూడు వందల సంవత్సరాలకు మించి తెలుగునాటగల శ్రీసభ ఈ సంస్కృతిని ఎదుర్కొంది. రక్షణ సందేశం నిత్యనూతనం కనుక, అది ఎప్పుడూ ఎదుర్కొంటూనే ఉంటుంది. కాని వాటికన్ పత్రిక, ప్రస్తుత ఇతివృత్తమైన పత్రిక, ఆధారంగా శ్రీసభ ఏవిధంగా క్రైస్తవాన్ని ఆలింగనం చేసికొని, శ్రీసభ సభ్యులయిన తెలుగువారిని ప్రభావితం చేసిందని మనం గమనించాలి.

### 9. క్రైస్తవానికి సంస్కృతికి మధ్య సన్నని పొర :

అధికారిక క్రమంలోగల కులవ్యవస్థ ద్వారా ప్రభావితమైన మనోభావాలు, ప్రవర్తనా రీతులతో సహా అన్ని సంఘ-సంస్కృతిక జీవన అంశాలందు క్రైస్తవ సంఘం తీవ్రమైన మార్పులకు గురికాలేదు. శ్రీసభ తాను ప్రచారం చేసిన క్రైస్తవం ఆంధ్ర తెలంగాణాల సంస్కృతితో ఎదుర్కొన్నపుడు హైందవం నుండి క్రైస్తవంలోకి మార్పు మాత్రమే జరిగింది. నిజానికి హైందవ ఆచారాలను విడిచిపెట్టడం - అనగా హైందవ దేవతలను ఆరాధించటం, కోవెలలకు వెళ్ళటం, దేవతలకు అర్పించిన ప్రసాదం తినటం, ఇంకను కొన్ని మత సంప్రదాయాలను విడిచిపెట్టడం జరిగింది. కాని శ్రీసభలో క్రైస్తవ విశ్వాసం బలపరచే భావాల్లోగాని, విలువల్లోగాని, ఈ మార్పు ఎంతవరకు పూర్తిస్థాయిలో రూపాంతరం చెందింది? ఈ విధంగా క్రైస్తవ విశ్వాసానికి వ్యతిరేకమైన వాటిని విడిచిపెట్టినంత మాత్రాన దైవరాజ్యపు

సువార్తలో గల నైతిక, ఆధ్యాత్మిక విలువలు జీవితంలో స్థానం తీసుకున్నట్లు కాదు. వాస్తవ చరిత్రాత్మక సన్నివేశంలో కతోలిక శ్రీసభ ఇచ్చిన క్రైస్తవ విశ్వాసాన్ని అంగీకరించిన మీదట హైందవ సంఘం నుండి వెలివేయబడిన వ్యక్తిగా జీవించడమన్నది స్పష్టంగా కనిపిస్తూనే ఉంది. ఇలా ఎందుకు జరుగుతుందంటే - సాంఘికంగా, సంస్కృతిపరంగా వారు సంఘంలో భాగమే, మతపరంగా మాత్రమే వారు వేరు. ఒకరు అభిప్రాయపడినట్లు సంస్కృతికంగా జీవిస్తూ మతపరంగా మాత్రం క్రైస్తవంలో ఉంటూ, భారతీయ పౌరునిగా జీవిస్తుంటారు. అటువంటి సంక్రమణ జీవితం ద్వారా వ్యక్తులకు ఇబ్బందులు ఉంటాయి. హిందూ మతం నుంచి దాని సంస్కృతిని వేరుచేయగలమా? మరి ఏవిధంగా దానిని క్రైస్తవ జీవనంతో సమైక్యం చేయగలం? ఏ విధంగా క్రైస్తవాన్ని అవలంబిస్తూ ఆంధ్ర తెలంగాణ సంస్కృతులను మేళవించగలం? గత ఐదు ఆరు దశాబ్దాలు, అంటే ద్వితీయ వాటికన్ మహాసభల తరువాత శ్రీసభలోని దైవార్చన విషయంలోను, ఇతర రంగాలలోను సంస్కృతీకరణ గావించుటలో అనుకున్న విజయాన్ని సాధించలేదు. ఈ వరవడిలో, హైందవ మతం నుండి సంస్కృతిని విడదీసి క్రైస్తవ విశ్వాసం బలపరచే ఆధ్యాత్మిక నైతిక విలువలను ఆ సంస్కృతితో జోడించి జీవించడం ఇంచుమించుగా అసాధ్యం. కాబట్టి, క్రైస్తవుడై ఉంటూ సంఘంలో హిందువునిగా ఉన్నట్లే ఉంటుంది.

**10. పత్రం యొక్క ప్రాముఖ్యత :**

నేడు, క్రీస్తుయేసునందు విశ్వాసుల సంఘంగా శ్రీసభ వీక్షిస్తే - సామాజికంగా ఆలోచిస్తే బాహాటంగా ఎటువంటి ప్రత్యేక ముద్ర లేదు. వాటిని గమనిస్తే ఆంధ్ర తెలంగాణలలో తెలుగు మాట్లాడుతున్న ప్రజలలో క్రైస్తవులకు ప్రత్యేకత ఏమీ లేదు. అందువలన సంస్కృతిపరంగా గాని, సాంఘికంగాగాని మనం పూర్తి భిన్నంగా లేము. సంస్కృతి లేక సంస్కృతులుగల ఇతర ప్రజల నుండి వేరుగా లేము. ఇది ముదావహం, దీని విషయమై మనం ఆనందించాలి. ఐతే, క్రైస్తవ విశ్వాసం, శ్రీసభలోని సభ్యత్వం మనలో ఎటువంటి మార్పును తీసికొచ్చింది? శుభవార్త లేక క్రీస్తు ప్రేరణాధారంగా సంస్కృతి లేక సాంఘికంగా పుణికిపుచ్చుకొన్న మనోభావాలు, విలువలు, సంబంధాల మీద ప్రభావం ఏమైనా ఉందా? నేను నిజాయితీగా చెబుతున్నాను మనం జంజాటన పడుతున్నాం. ఇది ముఖ్యంగా కుల సంబంధిత, కుల నియమాల విలువలు, భావాలు, ప్రవర్తనలు, ఒకరినుండి మరొకరిని

వేరుచేసే తత్వాలు, కులాతీతంగా ఉండే ఆంతరిక సంబంధాలు లేకపోవటం, చాలాసార్లు కులవ్యవస్థకు చెందిన సభ్యులుగా ఆలోచిస్తూ, అందుకోసం పనిచేస్తూనే అదే సమయంలో దేవుని ప్రజల బృందమైన, కతోలిక సంఘం అయిన శ్రీసభ సభ్యత్వంలో క్రైస్తవులుగా ఉంటున్నాం. ఇక్కడే మన పత్రం "ఆధునిక ప్రపంచంలో శ్రీసభ" గొప్ప ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది. అందుకే అందుండే విషయాలను మనం పట్టించుకొని శ్రద్ధను చూపాలి. అంతేగాక, మనం ఆలోచించి, క్రియాశీలకంగా పనిచేయాలి. "శ్రీసభ – యావత్ ప్రపంచానికి చెందిన దైవజన సంఘం; విశ్వజనీనమైన మానవ సంఘం. ఈ విశ్వజనీన లక్షణం శ్రీసభ తత్వంలోను, శ్రీసభ ధర్మంలోను అంతర్లీనంగా ఉంటుంది. కనుకనే శ్రీసభ – ప్రపంచంలోని ఏ ఒక్క సంస్కృతికీ పరిమితమై ఉండదు, ప్రత్యేకమైన ఏ రాజకీయ ఆర్థిక సామాజిక వ్యవస్థలకూ కట్టుబడి ఉండదు; లోకంలోని అన్ని సంస్కృతులను తనవిగా భావిస్తుంది, అన్ని వ్యవస్థలను సమదృష్టితో చూస్తుంది; తనపై నమ్మకం గల మానవ సమాజాలన్నింటితోను, ప్రపంచంలోని సమస్త జాతులతోను సుహృద్భావ సంబంధాలను ఏర్పరచుకొంటుంది" (సంఖ్య 42).

## 11. సాకారాత్మక ప్రయత్నం :

ఈ విధంగా శ్రీసభ మానవ కుటుంబానికి, దాని చరిత్రకు ఎంతగానో తోడ్పడగలదు. కాని, సభ్యులు ముఖ్యంగా స్థానిక శ్రీసభలోగల సంఘాలు పై ఉద్దేశ్యాన్ని కార్యరూపం దాల్చడంలో భాగస్తులు కావాలి. సంస్కృతి మనుష్యుల్ని కలుపుతుంది. ఈ సువిశాల భారతీయ సంఘంలో ఐక్యత ప్రమాదంలో ఉందని మనకు తెలుసు. ఎందుకంటే ప్రత్యేక సంఘ సంస్కృతి మత గుర్తింపులు అన్నీ మతపరంగా చట్టబద్ధమైనవి. సంస్కృతి వలన ఏర్పడిన ఐక్యత బహిరంగంగా కన్పించే ఐక్యత మాత్రమే. సంబంధ బాంధవ్యాల విషయానికొస్తే సంఘ సంస్కృతి, మతవర్గాలు, మత గుర్తింపులు, సభ్యులను విభజనకు, వేర్పాటుకు గురి చేస్తాయి. ఆధునిక ప్రపంచంలో సంగతులు ఏమీ మార్పు చెందలేదు. ఇంకనూ మనం ఈ విభజనల వలన, వేర్పాటుల వలన బాధపడుతూనే ఉన్నాం. ఈ బాధ ప్రత్యేక సంఘానికి చెందిన సభ్యుల మనసుల్లో, హృదయంలో కనిపిస్తూనే ఉంది. మనం భారతీయులంగా వారసత్వాన్ని పొందామని అనుకోవాలి. ఆంధ్ర తెలంగాణలలోగల శ్రీసభ ఇదే

ఆశయంతో హుషారుగా ఉంది. సాంఘిక సంస్కృతి యొక్క సువార్తీకరణ ఇంకను చోటు చేసుకోలేదు. కాకుంటే, దేనికీ సువార్తీకరణ జరుగలేదని, ఎవరికీ సువార్తీకరణ జరగలేదని మాత్రం అనలేము, కాని అది పూర్తిస్థాయిలో జరగలేదని చెప్పుకోవటం సత్యం. ఆశించినంత విధంగా ఈ సువార్తీకరణ జరుగలేదు. విలువలు, ఆలోచనల యెడ ధోరణలు – ప్రవర్తనల యెడ, ముఖ్యంగా క్రైస్తవంకాని లేక శుభవార్తకాని విషయాలలో, సహనం వహించి మన ప్రయత్నాలు సాధ్యమైనంత సాకారాత్మంగా ఉండాలి.

## 12. అందించగల విషయం :

ఆంధ్ర తెలంగాణలలోగల శ్రీసభ ముందుండే సవాళ్లు ఏమన – ప్రపంచం యెడల తనకంటూ ఒక ప్రేషితకార్యం ఉంది, దానిని శ్రీసభ ఉన్న చోటనే నిర్వహించి, సఫలీకృతం కావాలి. క్రీస్తుయేసు నామమున, ఆయన సువార్తను శ్రీసభ అందించవలసిన ఆగత్యముంది. ఇందుకోసం, ఇచ్చిన గడువులో (సమయంలో) శ్రీసభ లోపలి జీవనం, క్రియలు సక్రమంగా ఉండాలి. సత్యాన్ని నెమరివేసుకుంటూ శ్రీసభ రక్షణ సంస్కారాన్ని విస్తరించి ఉన్న సంఘానికి ప్రకటిస్తుంది. "అవడానికి శ్రీసభ దైవజన సంఘమే అయినా, మౌళికంగా అది మానవ సంఘం కావడమే అందుకు ప్రధాన కారణం. అయితే, మానవ సంఘానికి లేని ప్రత్యేకత శ్రీసభకు ఉంది. అదేమిటంటే, శ్రీసభ సాక్షాత్తు క్రీస్తుప్రభు సాంగత్యాన్ని, సాన్నిహిత్యాన్ని అనుభవించే భక్తజన సంఘం, స్వయంగా పవిత్రాత్మ ప్రభువే చేయిపట్టి నడిపించే విశ్వాసుల సంఘం, తండ్రి భగవానుని చల్లని పాలనలో వర్ధిల్లుతూ దైవరాజ్య పూర్ణావిష్కరణం దిశగా సాగిపోయే దైవజన సంఘం" (సంఖ్య 1) దీని అర్థం – శ్రీసభ ప్రపంచంలో ఎక్కడున్నా, ఆంధ్ర తెలంగాణలలో సంఘంగా నెలకొనగలగాలి, అలా నిలద్రొక్కుకొని నేటి ప్రపంచంలోగల స్త్రీ పురుషులకు ప్రసాదించడానికి తన వద్ద ఇవ్వగలిగిన విషయం ఉండాలి.

## 13. శ్రీసభ ఆహ్వానం :

'ఆధునిక ప్రపంచంలో శ్రీసభ' పత్రం శ్రీసభలోగల కాపరులను, పీఠాధిపతులను, గురువులను, మఠవాసులను, గృహస్థులను పైచెప్పిన బాధ్యతను గుర్తెరిగి, అందు నిమిత్తమై జీవించాలని ఆహ్వానించుటలో మనం ఆశ్చర్యపడనక్కర

లేదు. "పీఠాధిపతులు – గురువులతో కలిసి, క్రీస్తు సందేశాన్ని ప్రబోధిస్తారు. వీరు కొనసాగించే వేదప్రబోధం ద్వారా విశ్వాసుల జీవన రంగాలన్నింటిపైనా క్రీస్తు సువార్తా సందేశకాంతులు ప్రసరింపజేస్తారు. క్రైస్తవ జీవనం సువార్తా విలువల ప్రకారం కొనసాగడానికి తోడ్పడుతుంది. ఇదే వారి ప్రధాన ధర్మం. అంతేకాదు – క్రైస్తవ సంఘానికి కాపరులైన పీఠాధిపతులు, గురువులు తమ ఆదర్శ జీవనం ద్వారా, సేవాభావం ద్వారా శ్రీసభ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపజేయాలి. వీరు మఠవాసులు, సామాన్య క్రైస్తవులతో కలిసి, శ్రీసభ కృపావర సంపన్నమైన దైవజన సంఘమనీ, ఆధునిక ప్రపంచం అన్వేషించే సత్యనిధులన్నింటికీ కల్పవల్లి వంటిది శ్రీసభ ఒక్కటేనని, తమ మాటల ద్వారాను, చేతల ద్వారాను నిరూపించాలి" (సంఖ్య 43).

**ముగింపు :**

ఇది స్పష్టంగా ఉండాలి. క్రైస్తవ సందేశానికున్న విలువలకు విరుద్ధంగా కనిపించే సంస్కృతికి ఆంధ్ర తెలంగాణలలో శ్రీసభ ఉనికి ఒక ప్రతిఘటనగా నిలుస్తూ, ఆ విలువలను నేటి ప్రపంచానికి అందివ్వాలి. దీని భావం – శ్రీసభ అంతరంగిక జీవనం, స్త్రీ పురుషుల వ్యక్తిగత సంఘం ఒక్కుమ్మడిగా క్రైస్తవ విశ్వాసపు పథంలో నిజాయితీగా ఉండాలి. ఆంధ్ర తెలంగాణలలోగల నేటి స్త్రీ పురుషులకు శ్రీసభ ప్రేషితకార్యం యెడల బాధ్యత కలిగి ఉంది.

❊ ❊ ❊ ❊

# 4. ఆధునిక ప్రపంచంలో శ్రీసభ: తెలుగు రాష్ట్రాలలో దాని ఫలాలు

– ఫాదర్ పుట్టి అంతోనిరాజు, M.B.A., S.Th.D.

**ఉపోద్ఘాతము**



‘అసతోమా సద్గమయా
తమసోమా జ్యోతిర్గమయా
మృత్యోర్మా అమృతంగమయా’

సత్యం కోసం, కాంతి కోసం, అమరత్వం కోసం అనాదిగా మానవుడు పడిన తపన, చేసిన నిరతంరాన్వేషణకు జవాబుగా – “సత్యం, జీవం, మార్గం” (యోహాను 14:6) తానే అయిన క్రీస్తు ఈ భువిపై అవతరించాడు, కల్లోలమైన అంతరంగాలకు శాంతితీరాలు చూపించాడు. ఆయన తన జీవితం ద్వారా ప్రదర్శించిన ప్రేమతత్వం, కారుణ్యం, సేవాభావం త్యాగనిరతి మానవ చరిత్రనే మార్చివేసాయి.

నేటి ఆధునిక ప్రపంచంలో నైతికవిలువలు క్షీణిస్తున్న తరుణంలో, రెండవవాటికన్ మహాసభ అధికారపత్రం ‘ఆధునిక ప్రపంచంలో శ్రీసభ’ (గౌదియు ఎత్ స్పెస్) మానవ సమాజ జీవన శైలిని తీర్చిదిద్దే సోపానమయింది. గౌధియు ఎత్ స్పెస్ అనగా ఆనందము ఆశ అని అర్థము. ‘ఆధునిక ప్రపంచంలో శ్రీసభ’ అధికారపత్రం రెండవ వాటికన్ మహాసభ అధికారపత్రాలలో అతి పెద్దది. ఈ అధికార పత్రం తనదైన శైలిలో మహాసభయొక్క అంశాలను అత్యంత ముఖ్యమైన ఆందోళనలను వ్యక్తపరచింది.

ఈ సభ సభ్యులు, క్రీస్తు నామమును ఉచ్చరించే వాళ్ళకేకాక యావత్రపంచంలో సకల మానవాళి కొరకు, శ్రేయస్సు కొరకు ఉద్దేశించి

వ్రాయడమైనది. మానవులు ఏ జాతికి, ఏ మతానికి, ఏ వర్గానికి, చెందినవారైనా – అందరికీ దేవుడు ప్రసాదించే కృపావరాలు, ఆయన కురిపించే కారుణ్యం, చూపే సౌజన్యం, లోకోద్ధరణకై ఆయన ఏర్పాటు చేసిన రక్షణ ప్రణాళిక సమానంగా వర్తిస్తాయి. శ్రీసభ క్రీస్తుప్రభు అడుగు జాడల్లో నడుస్తూ, సాటిమానవులకు సేవలందిస్తూ, మానవోద్ధరణ లక్ష్యంగా చేసుకుని దేవుని రక్షక సాధనంగా అందరికోసం శ్రమిస్తుంది.

ద్వితియ వాటికన్ మహాసభ దృష్టిలో "ప్రపంచం అంటే" – సకల మానవులు, వారు నివసించే పరిసరాలు, ప్రకృతి పర్యావరణం సమస్తమూ – (సంఖ్యా 2). ఈ ప్రపంచమును దేవుడు తన ప్రేమకు చిహ్నంగా, సృష్టించి, ప్రేమతో పోషిస్తున్నారు, కాపాడుతున్నారు. కాని మానవుడు దేవున్ని దిక్కరించి, పాపానికి దాసుడయ్యాడు. భగవంతుడు తన ప్రేమలో తన ఏకైక కుమారున్ని 'యేసుక్రీస్తు'గా పంపి, ఆయన వారి మరణ పునరుత్థానముల ద్వారా సకలమానవాళిని, లోకాన్ని రక్షించారు (2 కొరింతి 5:15). ఈ ప్రపంచం నవజీవాన్ని పొందుతూ, నూత్నీకరింపబడుతూ, దేవుడు నిర్దేశించిన గమ్యంవైపు 'సజీవ స్రవంతి'లా సాగిపోతుంది (సంఖ్య 2).

మహాసభ ఈ అధికారపత్రం ద్వారా తొమ్మిది ప్రధాన అంశాలను ప్రబోధిస్తుంది. 1. మానవుని యొక్క గౌరవ ఔన్నత్యం 2. మానవ సంఘం 3. విశ్వంలో మానవుని కార్యము 4. ఆధునిక ప్రపంచంలో శ్రీసభ పాత్ర 5. వివాహ – కుటుంబ ఔన్నత్యం 6. సరైన సంస్కృతీ వికాస అభివృద్ధి 7. ఆర్థిక సామాజిక జీవనం 8. రాజకీయ సంఘం 9. ప్రపంచ శాంతి స్థాపన అంతర్జాతీయ మానవ సమాజస్థాపన.

ఈ విశ్వలేఖ తెలుగు ప్రజల మనోవికాసానికి, వ్యక్తిత్వ వికాసానికి, పటిష్ట క్రైస్తవ జీవితానికి ఎంతగానో తోడ్పడిందని చెప్పవచ్చు. తెలుగు రాష్ట్రాలలో వున్న సంఘాలు 'సువార్తా ప్రచారసంఘాలై' ఈ విశ్వలేఖ స్ఫూర్తితో 'నూతన సమాజ ఆవిర్భావానికి' నడుంకట్టి ముమ్మందుకు సాగిపోగలవు.

**తెలుగు నాట శ్రీసభ**

"మీరు సర్వలోకమునకు వెళ్ళి సువార్తను ప్రకటింపుడు" అన్న యేసుక్రీస్తుప్రభుని వాక్కును పండ్రెండుమంది అపోస్తులలో ఒకడైన తోమాసు తన

మనస్సులో నాటుకొని బహుప్రయాసలొనర్చి, ప్రప్రథమంగా భారతదేశానికి యేసుక్రీస్తు రక్షణ సువార్తను తీసుకురావడం మనకు ఒక గొప్పవరం. అప్పటి నుండి ఇప్పటి వరకు భారతదేశంలోను, తెలుగు రాష్ట్రాలైన ఆంధ్ర, తెలంగాణలోను శ్రీసభ స్థాపనకు, సువార్త వ్యాప్తికి అనేక మంది మిషనరీలు, గురువులు, మఠకన్యలు, కతోలికులు అకుంఠిత దీక్షతో అహర్నిశలు కృషిచేశారనడంలో మనకు ఎలాంటి సందేహంలేదు.

శతాబ్దాల నాగరికత, విశిష్టమైన సాంస్కృతిక వారసత్వం, అధిక జనసంపదగల రాష్ట్రాలు మన ఆంధ్ర, తెలంగాణ తెలుగు రాష్ట్రాలు. ఈ రాష్ట్రాలలో శ్రీసభ అభివృద్ధికై సువార్తా సేవకులు చేసిన త్యాగము, రక్తతర్పణం, చూపిన దర్పం, స్వాభిమానం, సాదరస్వభావం, నిస్వార్థసేవ శ్లాఘనీయం. తెలుగు శ్రీసభ విశ్వశ్రీసభలో అంతర్భాగంగా ఉంటూ, ఉదాత్తమైన ఆజ్ఞలు, దేవద్రవ్యానుమానములు, కట్టడలు, విశిష్ట వ్యవహారములు, సాంప్రదాయమైన సంస్కారాలు, తన దృష్టియందు వుంచుకొని, తనను తాను ఆత్మద్వారా దేవునికి అంకితం చేసుకొంటూ, క్రీస్తునందు వెలువడిన దైవప్రేమను అనుభవిస్తూ, ఆ దైవానుభూతిని పవిత్ర జీవనం ద్వారా, సువార్తా ప్రబోధం ద్వారా, సర్వవిధాలు తనకు తాను సంస్కరించు కొనుచూ దైవరాజ్యస్థాపనకై నిర్విరామ కృషి సల్పుతూవుంది. “ఆధునిక ప్రపంచంలో శ్రీసభ” ద్వితీయ వాటికన్ మహాసభ అధికార పత్రం తెలుగు శ్రీసభ ఆంధ్ర, తెలంగాణ ప్రజలు ఎదుర్కొనే సమస్యల పట్ల తగిన శ్రద్ధ చూపడానికి సమాజం పట్ల సంఘభావాన్ని వ్యక్తం చేయడానికి వారితో సఖ్యతా సంబంధాలను పెంపొందించుకుని కలిసి ఆలోచిస్తూ, చర్చిస్తూ సమస్యల పరిష్కారానికి ఉమ్మడి ప్రయత్నాలు చేయడంలో ఎంతగానో దోహదపడింది అని సగర్వంగా మనం చెప్పవచ్చు.

**తెలుగు శ్రీసభకు ఆధునిక ప్రపంచంలో శ్రీసభ పత్రం అందించిన ఫలాలు**

రెండవ వాటికన్ అధికార పత్రాలు ప్రపంచ కతోలికుల ఆశలకు ఆకాంక్షలను వారి లౌకిక, ఆధ్యాత్మిక అవసరాలకు స్పందిస్తూ, సకల మానవులు ఎదుర్కొంటున్న సవాళ్ళను, సంక్షోభాలను, సమస్యలను క్రైస్తవ దృక్పథంతో చూస్తూ, సహేతుకంగా చర్చిస్తూ విశ్వశ్రీసభ అధినాయకులు, వేదపండితులు రూపొందించి, అందజేసిన సాధికార ప్రబోధాలు ఇవి. ప్రపంచ పారిశ్రామికీకరణం, పట్టణాలకు వెళ్ళేవలసలు, ఆర్థిక అసమానతులు, నిరుద్యోగం, తీవ్రవాదం, నైతిక విలువలు

వినాశం, సమాచార మాధ్యమాలు ప్రభావం, అంతర్‌జాలం దాని ప్రభావం, వ్యక్తులు, కుటుంబాల సంబంధాలు క్షీణించి పోవటం, అనేక మతాలు, క్రైస్తవ సంఘాలు, కులాలు, జాతులు, దేశాల మధ్య సామరస్యత లోపించుట, మత్తుపానీయాలు, మద్యపానం వంటి ప్రభావం, సమాజాన్ని అతలాకుతలం చేస్తుంటే, మరోవైపు వ్యక్తి ఉనికిని, మానవ వ్యక్తిత్వాన్ని గౌరవించడం, మానవ సమాజ విలువలను గౌరవించడం, కాపాడడం, మానవోద్ధరణ దృక్పథంలోనే ప్రాపంచిక సమస్యలన్నింటినీ విశ్లేషిస్తూ చర్చించగలుగుతుంది (సంఖ్య 4-10). ఈ తరుణంలో విశ్వలేఖ తెలుగు శ్రీసభకు అందించిన గొప్ప ఫలాలను పరిశీలిద్దాం.

## 1. దృక్పథంలో మార్పు

ఇంతకు ముందు శ్రీసభ అధికార పత్రాలతో పోలిస్తే, 'ఆధునిక ప్రపంచంలో శ్రీసభ' ఒక నూతన దృక్పథాన్ని తెల్పుతుంది. అదేమన: మారుతున్న ప్రపంచం, మానవస్థితిగతుల వైపు శ్రీసభ తన దృష్టిని సారించడం. ఆరవ పౌలు పాపుగారు 7 డిశంబర్ 1965 ముగింపు పూజప్రసంగంలో ఈవిధంగా తెలియజేసారు. ఈ మహాసభ ఆధునిక ప్రపంచ అధ్యయనానికి ఎంతగానో కట్టుబడి యున్నది. ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా తన చుట్టూ ఉన్న సమాజాన్ని తెలుసుకోవాలి, గ్రహించాలి, సేవ చేయాలి, అనే దృక్పథం కల్గివుండాలి. మంచి సమరీయుని ఉపమానము ఈ మహాసభ యొక్క ఆధ్యాత్మికత దీని కార్యదీక్షలో అపారమైన సానుభూతిని ఎక్కువగా కనబరచింది.

1950, 1960 సం॥లో నాటికి కూడా ప్రపంచంపట్ల సహృదయభావం లేకపోవడం తెలిసిందే! ఈ పత్రము విశ్వము పట్ల ఒక విన్నూత్నమైనటువంటి సహృదయభావాన్ని కనబరచింది. విశ్వము దైవ ప్రేమకు ప్రతిబింబం. తండ్రి దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తును ఈ విశ్వంలోనికి పంపి మరణ పునరుత్థానముల ద్వారా నూతనత్వాన్ని, రక్షణను అనుగ్రహించారు. యేసుక్రీస్తు సందేశమును శ్రీసభ ప్రపంచంలో అన్ని రకాల జీవితాలకు అందించడం, తద్వారా యేసుక్రీస్తు పథంలో పయనింపచేయడం; ఈ విధంగా సకల విశ్వాసులను, వారి చుట్టూఉన్న ప్రపంచాన్ని నూతన కళ్ళతో చూడటానికి ఆహ్వానించింది.

'భౌతిక వాదాన్ని' అది కొనితెచ్చే బాదల్ని, భౌతికవాద పద్ధతులతో జయించలేము. పాశ్చాత్య ప్రపంచమంతా ఒక అగ్నిపర్వతం మీద కూర్చొని ఉంది. అది రేపే బ్రద్ధలవవచ్చు. ఆధ్యాత్మికత నైతిక సంస్కృతుల ద్వారా మాత్రమే ఈ తప్పుడు జాతివర్గ దురభిమాన ధోరణుల్ని సరిదిద్దవచ్చు...' అని వివేకానందస్వామి పంతొమ్మిదవ శతాబ్దపు చివరలో హెచ్చరించారు. ఈ హెచ్చరిక వెలువబడిన కొన్ని దశాబ్దాలలోనే రెండు ప్రపంచయుద్ధాలు మానవవాళిని చావుదెబ్బతీసి లక్షలాదిప్రజల జీవితాల్ని తుడిచిపెట్టాయన్నది ఒక చారిత్రక సత్యం.

"లోక శ్రేయం శ్రీసభ శ్రేయం; మానవ దు:ఖం; శ్రీసభ లోకంలోని మానవులకు మంగళకరమైన విషయాలన్నీ శ్రీసభకూ ఆనందాన్ని కలిగిస్తాయి; మానవుల దు:ఖానికి కారణమైన ఈతిబాధలు ఘోరవిపత్తులు యుద్ధ బీభత్సాలు – శ్రీసభ హృదయాన్ని కలిచివేస్తాయి" (సంఖ్య 1). ప్రతి వ్యక్తికి రక్షణవార్తను స్వాగతిస్తూ తండ్రి రాజ్యమునకు పయనమై ఆత్మతో నడుపబడి, క్రీస్తునందు ఐక్యమై ఉన్నవారు సకల మానవజాతితోనూ, చరిత్రతోనూ ఉన్నలోతైన బంధాలను గ్రహిస్తారు.

ఎప్పుడూ లేని విధంగా మానవజాతి అపారమైన సంపదలను, వనరులను, అధికశక్తిని అనుభవించడం, అదే విధంగా నిరక్షరాస్యత, పేదరికం, ఆకలితో అనేకమంద బాధింపబడడం గమనించ వలసిన విషయం. రాజకీయ, సామాజిక, ఆర్థిక, కుల, మత, వర్గ విభేదాలు సంభవించడం, యుద్ధాల ద్వారా సంభవించే వినాశనం కనబడుతుంటే మరోవైపు అతి వేగంగా పెరుగుతూ ఉన్న ఆలోచనలను పంచుకోవడం విభిన్నమైన పద్ధతులతో వివిధరకాల భావాలతో మానవుడు ప్రపంచ శ్రేయస్సు కోసం చేసే అన్వేషణను పత్రం గుర్తిస్తుంది (సంఖ్య 4).

దేవుని ప్రజల విశ్వాసమేమిటంటే దేవుని ఆత్మ ఈ భూమిని నింపుతూ సమస్తాన్ని నడిపిస్తుంది. శ్రీసభకు మూల పురుషుడు – యేసుక్రీస్తు ప్రభువు. దైవకుమారుడు శాంతి పాలకుడైన క్రీస్తు – తన సిలువ మరణ పురుత్థానాల ద్వారా దేవునకూ, మానవులకూ మధ్య సఖ్యతను, సంఘీభావాన్నీ ఒనగూర్చి, మానవుల మధ్య పరస్పర సంబంధాలను నెలకొల్పారు. చెదరిపోయిన భిన్నజాతుల మానవులకు ఒకే దైవ జనసంఘంగా, ఏకశీరరంగా సమకూర్చి "శ్రీసభ"ను ఒక్కటిగా నిలిపారు (సంఖ్య 78). పత్రంలోని అంశాలన్నింటికి కేంద్రబిందువు మానవుడు.

సాక్షాత్తూ భగవానుని రూపురేఖలతో ఆకృతినొందిన మానవుడు దైవాంశ సంభూతుడవుతాడు. ప్రపంచంలోని మానవులందరు దేవుడు నిర్దేశించిన ప్రకారం ముక్తిని పొందడానికి పారలౌకికమైన గమ్యాన్ని చేరుకోవడానికి శ్రీసభ తన సహాయ సహకారాలను (సంఖ్య 3) అందిస్తుంది. శ్రీసభ తన ఆరంభం అంతిమగమ్యం 'యేసుక్రీస్తే' అని విశ్వసిస్తూ, ప్రభు అడుగుజాడల్లో నడుస్తూ 'మానవోద్ధరణ'కై పాటుపడుతుంది.

## 2. ప్రేమ – కరుణాపూరిత కార్యము

ఈ విశ్వము పట్ల ప్రేమ కరుణను వ్యక్తం చేసే సాధకం. "ప్రపంచంలోని ప్రతి మనిషిలోను దేవుని ఆత్మ కొలువుదీరి వుంటుంది. ప్రతి మనిషినీ ప్రతి నిత్యమూ ప్రేరేపిస్తూ సత్యమార్గం వైపు సత్యదేవుని వైపు మళ్ళిస్తూ ఉంటుంది" (సంఖ్య – 41). "మీరు పరస్పరము ప్రేమకలిగి ఉన్నచో, దానిని బట్టి మీరు నా శిష్యులని అందరూ తెలుసికొందురు" (యోహాను 13:35). ఈ విధంగా ప్రేమకారుణ్యంతో సాటి మానవులకు తమ శక్తి కొలది అంకితభావంతో సేవలదించాలి. సమధర్మం సౌజన్యం వర్ధిల్లే సమసమాజ నిర్మాణానికి నవలోక నిర్మాణానికి నడుం కట్టాలి (సంఖ్య 93) అని ప్రబోధిస్తుంది.

## 3. సమస్తమానవాళి – పత్రం యొక్క హృదయం

శ్రీసభ తనను తాను కనుగొనడమే కాకుండా, ప్రపంచంతో బాంధవ్యం మానవజాతిలో ఉన్న బాధకసాధలు, ఆశలు, అవసరాలను తెలుసుకొనుటయందు నిమగ్నమైవుంది.

యేసుక్రీస్తు చెప్పినట్లు మన ఈ లోకంలో ఉన్నవాళ్ళము, కాని ప్రపంచక వ్యక్తులము కాము ఈ విశ్వలేఖ ఒక సంభాషనకు వినూతనమైన సమిప మార్గం. దీనిని నాలుగు ముఖ్యమైన భాగాలుగా తెలియపరుస్తుంది. మొదటిది సకల మానవులను, అవిశ్వాసులను కూడా తెలియపరిస్తే మిగితా మూడు క్రైస్తవేతర మతాలలో ఉన్న విశ్వాసులు, ఇతర క్రైస్తవులు చివరిగా కతోలికుల మధ్య సంబంధాన్ని చూచిస్తుంది. "లోకానికి ఉప్పు'గా 'లోకానికి దీపాలు'గా జీవించాలి : సాక్షీభూతమైన తమ జీవితాల ద్వారా ఆయా తావుల్లో శ్రీసభను సాక్షాత్కరింపజేయాలి". 11వ పయస్ జగద్గురువుల విశ్వలేఖ, క్వాద్రజెసిమొ అన్నో, 15 మే 1931. ఎల్.జి.

33. ఈ విధంగా విశ్వలేఖ శ్రీసభ తనకేగాక, సమస్తమానవాళి శ్రేయస్సు అభ్యుదయం కోసం ( ఆవరణీతర కార్యం – మిషన్ ఆద్ ఎక్స్‌ట్రా) తన ప్రేమను వ్యక్తీకరించింది.

**4. సరిక్రొత్త మానవతావాదం (న్యూ హ్యూమనిజం)**

విశ్వలేఖ చరిత్రపట్ల మనకు ఉండే గొప్ప బాధ్యతను చూచిస్తూ నూతన మానవత్వ నవీనతను ప్రోత్సహిస్తుంది. దేవుడు ఈ ప్రపంచాన్ని మన చేతుల్లో పెట్టారు. మనం మనయొక్క స్వేచ్ఛతో దేవుని సహాయముతో, ప్రేమాయుత సేవాభావంతో, ఈ విశ్వాన్ని నూతనంగా మార్చుటకు పిలువబడ్డాం.

ఈ మహాసభ మానవుని పనుల్లో ఉన్న సరియైన స్వతంత్రతా, సంస్కృతీకరణ, వివాహం ఆర్థిక పరమైనటువంటి అంశాలు, న్యాయం, శాంతి అనే అంశములపై చర్చించింది. దీనిలో ఉన్న ఇంకా గొప్ప విషయం ఏమన – అవిశ్వాసులు, నాస్తికత్వం – దేవుని యందు విశ్వాసము ఉంచని వారియెక్కొ రక్షణను గురించి ప్రస్తావించడం. ఈ విధంగా సరిక్రొత్త దృక్పథాన్ని మన తెలుగు రాష్ట్రాలలో ఒక ఫలంగా ఒసగిందని చెప్పవచ్చు.

**5. దివ్యపూజాబలి (యూకరిస్ట్)**

'ఈ లోకము జీవించుటకు నేను ఇచ్చు ఆహారము నా శరీరమే' (యోహాను 6:51). క్రీస్తు సిలువ మీద వ్రేలాడి మనకొరకు తన ప్రాణాలనే అర్పించాడు. అతడు తన రక్తము చింది మనలనుకొన్నాడు. దేవుని ఏకైక కుమారుడు పరిశుద్ధ గొర్రెపిల్లయైన క్రీస్తు రక్తము ద్వారా మనకు విమోచనం కలిగింది. మనలనుకొన్నవాడు క్రీస్తు. అలా కొనడానికి అతడు వెచ్చించిన ధనం అతని రక్తము. అతడు కొన్నది ఈ విశ్వప్రపంచానంతటిని' అని చక్కగా అగుస్తీను భక్తుడు పలికారు. పత్రం దివ్యపూజాబలిని శ్రీసభయొక్క జీవితానికి, ప్రేషితకార్యమునకు ప్రధానమూలం అని ప్రత్యక్షంగా చెప్పకపోయినా, దివ్యపూజాబలి నేత్రాలతో చూస్తే పత్రం మొత్తం దివ్యపూజాబలిమయం (యూకరిస్టిక్) అని చెప్పుటలో ఏలాంటి సందేహం లేదు. ఏలయన దీని హృదయమంతా ఇతరులను చేరుకొనేందుకు, ముఖ్యంగా శత్రువులను ప్రేమ, దయ, కరుణ, అవగాహనలతో చేరటం, ప్రతి ఒక్కరిలో దేవునిరూపంను కాంతింపజేయటం. ఇదే దివ్యపూజాబలి ఆశించేది. ప్రధానంగా విశ్వలేఖ మనకు జీవాన్ని, శక్తిని, ఆశను తెచ్చింది. ఏలయన ఈ లోక ప్రయాణంలో మనం ఎవరు?

ఏ పరిస్థితులలో వున్నాం? ఎటువెళ్తున్నాం? అనే ముఖ్యమైన వాటిని గుర్తుచేస్తుంది. దేవుడు మనకు ఏది ముఖ్యమో దాన్ని అనుగ్రహిస్తూ, ఆశీర్వదిస్తూ, ప్రేమిస్తూ తన బిడ్డలుగా ఈ ప్రపంచంలో తనకేసి ప్రయాణించే బాటసారులంగా నడిపిస్తున్నాడు. దేవుని దివ్యసన్నిధిలో తోటి సోదరులతో ఆనందిస్తూ, పరస్పరప్రేమతో దైవరాజ్యపు పరలోక దివ్యవిందునకు మన జీవితయాత్ర సాగుతుంది. దీనిద్వారా, దేవునికి సంబంధించిన శాంతి, సమాధానము, నీతిన్యాయం, మంచితనం, ప్రేమలను అనుభవిస్తూ నవసమాజ నిర్మాణంలో దేవునిరాజ్య స్థాపనలో భాగస్తులవుతారు (సంఖ్యా 93).

## 6. వివాహం – కుటుంబ వ్యవస్థ ఔన్నత్యం

విశ్వలేఖ తెలుగు ప్రజలకు 'వివాహం – కుటుంబ ఔన్నత్యాన్ని' ఒక గొప్ప ఫలంగా చూపుతుంది. వివాహ వ్యవస్థను బట్టి కుటుంబ వ్యవస్థ వుంటుంది. కుటుంబ వ్యవస్థను బట్టి సమాజం వుంటుంది. సమాజాన్ని బట్టి విశ్వప్రపంచం వుంటుంది. వివాహకుటుంబ వ్యవస్థలకు బహుభార్యత్వం, విడాకులపర్వం, స్వేచ్ఛాశృంగారం, పవిత్రమైన వివాహవ్యవస్థను చిన్నాభిన్నంచేస్తుంటే, దాంపత్య జీవితంలో స్వార్ధపరత్వం, ఆనందవాదం, చట్టవిరుద్ధమైన కుటుంబ నియంత్రణ విధానాలు గర్భనిరోధక పద్ధతులు దంపతుల జీవితాలను హరించివేస్తున్నాయి (సంఖ్య – 87). ఈ నేపథ్యంలో విశ్వలేఖ వివాహం – కుటుంబ వ్యవస్థ ఔన్నత్యాన్ని, పరమార్థాన్ని మానవుల ఎదుట పెట్టింది (సంఖ్య 47). దాంపత్యబంధం ద్వారా 'భిన్న శరీరులుగాక ఏకశరీరులై ఉండే దంపతులు' (మత్తయి 19:6) పరస్పర ప్రేమ, సఖ్యత, త్యాగం, సదవగాహన, సహాయ సహకారాలు, అన్యోన్యత, నమ్మకం అను సుగుణాలతో ఆత్మసమర్పణం కావించుకొని, వారి ప్రేమఫలం సంతానాన్ని క్రైస్తవవిద్యలో తీర్చిదిద్దుతూ సన్మార్గంలో నడిపిస్తారు. దంపతులప్రేమ సాక్షాత్తూ త్రియేక దేవునిలోని ముగ్గురు వ్యక్తుల మధ్యగల నిర్మలమైన ప్రగాఢ ప్రేమసరోవరం నుండి పుడుతుంది (సంఖ్య 48). వధూవరుల ప్రేమ క్రీస్తు శ్రీసభల మధ్యనున్న ప్రేమవలె వుండాలి (ఎఫె 5:22–32).

సంతానయోగం లేదన్న మిషతో వివాహబంధాన్ని రద్దుపరచడం కుదరుదు. అధికజనాభాసమస్య అని గర్భస్తశిశువుల ప్రాణాలను హరించుట దైవసంకల్పానికి

వ్యతిరేకమైన పాతకం, దైవచట్టధిక్కారం. దేవుడు యిచ్చిన జీవాన్ని పెంచి, పోషించే బాధ్యత మాత్రమే మానవులది తప్ప, ప్రాణాలుతీసే హక్కు వారికి లేదు. శిశువు తల్లికడుపున పడిన క్షణం నుంచి ఆ పసిప్రాణం విలువైనది, అమూల్యమైనది. శ్రీసభ ఆదేశాలకు భిన్నమార్గాలలో సంతాన నిరోధానికిగాని, కుటుంబ నియంత్రణకుగాని ప్రయత్నించరాదు (సంఖ్య 51). తెలుగుశ్రీసభ ఈ అంశాలను దృష్టిలో వుంచుకొని వివాహం - కుటుంబ సంక్షేమంకోసం ప్రతిమేత్రాసనంలో ప్రత్యేకమైన సంస్థలు, సంఘాలను ఏర్పాటుచేసి నూతన దంపతులకు సూచనలిస్తూ, యువతీయువకులకు వివాహసంస్కార ప్రాధాన్యం గురించి, పవిత్రత గురించి ప్రత్యేక బోధనా తరగతులను నిర్వహిస్తుంది.

**7. మానవుల మధ్య సుహృద్భావ సంబంధం - అన్యోన్యత**

ఆధునిక ప్రపంచంలో కనబడే ప్రధానఫలం ఏమన-మానవుల మధ్య సుహృద్భావ సంబంధం, అన్యోన్యత నీవు లేక నేనులేను; నేను లేక నువ్వులేవు; మనం లేక సమాజం లేక ప్రపంచం లేదు. అందుకే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వల్ల సంబంధాలు క్షీణించిపోతున్న తరుణంలో సుహృద్భావంతో ఒకరిపై ఒకరు ఆధారపడాలి. కేవలం మానవుడు సాంకేతిక పరిజ్ఞానంతో మాత్రమే పరిపూర్ణత సాధించలేడు. కాని మానవులమధ్యన ఉన్నలోతైన అన్యోన్యత సంబంధంద్వారా పరిపూర్ణతను చేరుకోగలరు. ఇది మానవునియొక్క పరస్పర ఉనికిని, గౌరవాన్ని, సంఘీభావాన్ని, ఐక్యతను, సృష్టికర్త మానవునికి ఒసగిన సామాజిక పద్ధతులను, అర్థం చేసుకొనుటకు దోహదపడుతుంది. (సంఖ్య - 23).

**8. కాలసంకేతాలను చదవటం**

'కాలసంకేతాలను చదవటం' అనేది శ్రీసభ ధర్మాలలో ఒకటి (సంఖ్య 4). సువార్తా విలువల ప్రకారం, పవిత్రాత్మ స్వరం వింటూ ఎప్పటికప్పుడు లోకపు పోకడలను పసిగడుతూ, మంచిచెడులను గ్రహించి, ప్రపంచానికి తెలియజేస్తుంది శ్రీసభ. ఇలా ప్రభువు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తుంది.

**9. క్రైస్తవ సమైఖ్యత (ఎకుమెనిజం)**

'ప్రపంచ క్రైస్తవ సమెక్యత' సదాశయం. "శ్రీసభలో కొనసాగుతోన్న 'ప్రపంచ క్రైస్తవ సమైక్యతా' కృషికి - జగద్గురువుల పర్యవేక్షణలో పనిచేస్తోన్న 'క్రైస్తవ సమైక్యతా

సాధికసంఘం' (ఫోన్‌టిఫికల్ కౌన్సిల్ ఫార్ ప్రొమోషన్ ఆఫ్ క్రిష్టియన్ యూనిటి) చక్కని ఉత్ప్రేరకంగా బాసటగా నిలుస్తూ ఎప్పటికప్పుడు అవసరమైన మార్గదర్శిక సూత్రాలనందజేస్తూనే ఉంది". రెండవ జాన్‌పౌలు పాపుగారు క్రీస్తుజయంతి - 2000 జూబిలీ మహోత్సవం "తృతీయ సహస్రాబ్ధి ఆగమనం" పేజీ 58.

సాక్షాత్తూ పవిత్రాత్మ ప్రసాదించే అపురూపమైన 'వరం'. "తండ్రీ... వారందరు ఒక్కరుగ ఐక్యమై ఉండునట్లు ప్రార్థింపుడు" (యోహాను 7:21). "ప్రతి కతోలికుడు - లోకంలోని మానవులందరినీ, లౌకిక ప్రపంచంలోని సమస్తాన్నీ పవిత్రాత్మతో ఏకమై ఉండే క్రీస్తు ప్రభుసాన్నిధ్యానికి చేర్చడానికి నిరంతరమూ శ్రమిస్తూనే ఉంటాడు, సమర్థవంతంగా కృషిచేస్తూనే ఉంటాడు". (చూడండి - సెయింట్ ఇరేనియుస్,...........). పవిత్రాత్మ ప్రేరణతో "సత్యము సౌజన్యము ప్రేమానురాగముల పునాదులపై ఎప్పుడూ క్రైస్తవ సోదరులంతా ఏకైక క్రైస్తవసంఘంగా సమీకృతమవుతారో, ఆ క్రైస్తవ సమైక్యతే విశ్వమానవ సమైక్యతకు సంఘీభావంగా" మారుతుంది (నెం. 92). క్రైస్తవులంతా నిర్మలమైన మనస్సులతో, విశాల దృక్పథంతో 'ఆత్మపరిశీలన' చేసికొంటూ, ప్రధానమైన అవరోధాలను తొలగించుకొంటూ "మానవజాతి సర్వతోముఖ వికాసానికి" కృషిచేస్తూ, "లౌకిక ప్రపంచాన్ని దేవుడు కోరే ప్రేమసామ్రాజ్యంగా శాంతిధామంగా" చేయాలి. (సంఖ్యఆ 93).

## 10. అంతర - మత పర చర్చలు (ఇంటర్ - రెలిజియస్ డైలాగ్)

తెలుగునాట 'అంతట - మత' వేదాంత చర్చల్లో, హిందూ, ఇస్లాం, బౌద్ధమతాలతో చర్చలకు శ్రీసభ ప్రత్యేక ప్రాధాన్యం కల్పిస్తూవుంది. సుహృద్భావ చర్చలను ప్రోత్సహించడంలో శ్రీసభ చొరవచూపిస్తూ (సంఖ్య 92), క్రమబద్ధంగా నిర్వహిస్తూ, పరస్పరం ఇచ్చిపుచ్చుకొనే ధోరణిలో - పరస్పర విశ్వాసం, గౌరవ భావం చెక్కుచెదరకుండా నిర్వహించుకోవాలి. దేవునిపట్ల, మానవులపట్ల ప్రగాఢమైన ప్రేమభావంతో కార్యక్రమలన్నింటినీ నవసమాజనిర్మాణంకై చేపట్టాలి (సంఖ్య - 90). ఈ దృక్పథం మత సామరస్యసాధనకూ, సర్వమత సమైక్యతకూ అంకితభావంతో కృషిచేయగలుగుటకు దోహదపడుతుంది (సంఖ్య 92).

## 11. సంస్కృతీకరణ ఇన్‌కల్చురేషన్

"వాక్కు మానవుడై మనమధ్య నివసించెను" దైవవాక్కు అనేక సమయాలలో, ప్రదేశాలలో మానవస్థితిగతులను ఆకలింపుజేసికొని, మానవులను (సంఖ్య 58).

క్రీస్తువలే మారుస్తూ నూతనసృష్టిగా మలుస్తుంది. అలాగే శ్రీసభ అనేక ప్రజలను వారి ప్రదేశాలలో, పద్ధతులలో, కాలంలో పరిస్థితులలోనికి ప్రవేశించి దివ్యవాక్కుతో వారిని మారుస్తూ క్రీస్తుసాక్షులుగా చేస్తుంది.

సువార్తా సందేశాన్ని బాధ్యతాయుతంగా విభిన్న భాషాసంస్కృతులకు అన్వయిస్తూ బోధించే ప్రక్రియయే సంస్కృతీకరణ. సంస్కృతీకరణ సువార్తా ప్రబోధానికి దోహదపడుతుంది (సంఖ్య 62). క్రీస్తు ప్రభువు ఆవిష్కరించిన సత్యసర్వస్వాన్ని లోకంలోని విభిన్న జాతులవారికి విభిన్న సంస్కృతులకు చెందిన ప్రజలకు అర్ధవంతంగా బోధించాలంటే సంస్కృతీకరణ తప్పనిసరని శ్రీసభ విశ్వసిస్తోంది.

నిజానికి – విశ్వవ్యాప్తమైన మానవ సమాజంలో – ఎవరు తమ తమ స్థానిక సంఘాలలో కుటుంబవ్యవస్థ వికాసానికి, సాంస్కృతిక సంస్కరణకు, ఆర్థిక సామాజిక వ్యవస్థల పురోగమనానికి, జాతీయ అంతర్జాతీయ రాజకీయ వ్యవస్థల పురోభివృద్ధికి కృషిచేస్తుంటారో – దేవుని సంకల్పానికి అనుగుణంగా, ఎవరు సాటిమానవుల సంక్షేమానికి దోహదం చేస్తుంటారో వారంతా శ్రీసభ సామాజిక వ్యవస్థ తోడ్పడినవారవుతారు.

## 12. ఆర్థిక – సామాజిక రంగం

సృష్టికి మకుటం మానవుడు. మానవుడే లౌకిక జీవనరంగాలన్నింటికి మూలకారకుడు, కేంద్రబిందువు. ఆర్థిక సామాజిక జీవనరంగాలన్ని మానవప్రమేయంలోనే ఏర్పడ్డాయి. అందుకే మానవుడికి గౌరవనీయమైన స్థానం వుండాలి. ఇవి తన పరమార్థాన్ని పొందడానికి సహకరించాలి (సంఖ్య – 63). ఈ సత్యాన్ని మరచి అనేకమంది ధనార్జనలోపడి గాడితప్పుతున్నారు. వారి జీవితమంతా ఆర్థిక లావాదేవీలు, లాభనష్టాలచుట్టూ పరిభ్రమిస్తుంది. ఇకొకవైపు అనేకమంది బతుకుదెరువుకోసం గౌరవపరమైన పనులకోసం, అర్రులుచాస్తున్నారు. పనులు, అవకాశాలు లేక చివరికి వారి బ్రతుకులు గుడిసెలకు, మురికివాడలకు పరిమితమైపోతున్నాయి. ఇలాంటి నేపథ్యంలో విశ్వలేఖ ఆర్థిక సామాజిక రంగ అభివృద్ధికై కొన్ని మార్గదర్శకాలను ప్రతిపాదించింది. 1. ఆర్థిక అభివృద్ధి మానవ వికాసంకోసం (సంఖ్య 64). 2. మానవుడి ఆధీనంలోనే అర్థికాభివృద్ధి వుంటుంది. అభివృద్ధిఫలాలు అందరికి సమానంగా అందాలి (సంఖ్య 65). సాంకేతిక విప్లవప్రభావంతో పెరుగుతున్న నిరుద్యోగంను పరిష్కరించే బాధ్యత వ్యవస్థమీద

వుంది. సమాజంలో అర్హులైనవారందరికీ అర్హతనుబట్టి అవకాశాలను, ఉపాధిని కల్పించాలి. సాంకేతిక, వృత్తిపరమైనవారికి శిక్షణిస్తూ, శ్రామికులకు జీవనభృతి, సామాజిక భద్రత కల్పిస్తూ, పనిచేయలేని వృద్ధులకు, వికలాంగులకు, అనారోగ్యులకు గౌరవనీయంగా బ్రతుకుటకు అవకాశాలు కల్పించాలి.

ప్రస్తుత సమాజంలో కనీస అవసరాలు తీరక కూటికి గుడ్డకు కటకటలాడే వారిని దృష్టిలో వుంచుకొని పత్రిక హెచ్చరిస్తుంది.

"ఆకలితో మరణిస్తున్న వ్యక్తికి తక్షణమే భోజనం పెట్టండి;
ఒక వేళ మీరు అతడి ఆకలి తీర్చకపోతే
అతడి మరణానికి మీరే బాధ్యులవుతారు;
హంతకులవుతారు" (సంఖ్య 69).

తెలుగు శ్రీసభ సాంకేతిక పరిజ్ఞానం, వ్యక్తిగత సామర్థ్యం ఆధ్యాత్మిక అనుభవంతో, క్రీస్తుబాటలో నడుస్తూ, పేదలను, కష్టాలలో వున్నవారిని ఆదుకొంటూ, సమాజంలో న్యాయస్థాపన, సధర్మసాధనకు అంకితభావంతో దైవరాజ్యాన్ని దేదీప్యమానంగా విస్తరింపజేస్తూ అహర్నిశలు పాటుపడుతుందని మనం సగర్వంగా చెప్పుకోవచ్చు.

## 13. నవలోక నిర్మాణం

'ప్రభూ ప్రభూ' అని మాటలతో కొలిచేవారు పరలోకరాజ్యంలో ప్రవేశించలేరు. తండ్రి దేవుని సంకల్పాన్ని నెరవేర్చుతూ మంచిపనులు చేసిన వారే ప్రభువు మన్నన పొందుతారు. మోక్షరాజ్యంలో ప్రవేశించగలుగుతారు (మత్తయి 7:21). "సర్వమానవ సమైక్యతే ప్రపంచశాంతికి సంకేతమవుతుంది. కతోలిక విశ్వాసులు, క్రీస్తుప్రభువును విశ్వసించే క్రైస్తవ సోదరులు, దేవుని కృపవరాలను పొంది రక్షణభాగ్యానికి అర్హులైన విశ్వమానవులందరు 'వసుధైక సంఘ' స్థాపన బాధ్యతను తమ కర్తవ్యంగా భావించాలి." (ఎల్.జి. 13). ప్రతివ్యక్తి తన తోటివారిలో క్రీస్తురూపాన్ని దర్శించాలి; దేవున్ని ప్రేమించినట్లు మానవులందరినీ ప్రేమించాలి; ఈప్రేమ – మాటల చేతల రూపంలోనూ వ్యక్తం కావాలి; నిగూఢమైన దేవుని ప్రేమ తత్వానికి సజీవసాక్షులు కావాలి. దేవుడు మనపట్ల కనపరుస్తున్న అపారప్రేమ కారుణ్యం సాటిమానవులందరి అనుభవానకి తేగలగాలి. ఇలా – దేవుని ప్రేమను

లోకానికి వెల్లడించాలి (సంఖ్య 93). అందరూ దేవునివాక్కు ప్రకారం, పవిత్రాత్మ స్వరంవింటూ, సుహృద్భావచర్చలతో సకలమానవుల సేవకు పూనుకుంటూ, సమైక్యంగా హింసకూ, కాపట్యానికి తావులేని దారిలో, శాంతి పథాన ప్రేమ కారుణ్యంల పునాదులపై నవలోక నిర్మాణం జరగాలి.

**ముగింపు**

'ఆధునిక ప్రపంచంలో శ్రీసభ' పత్రం తెలుగుశ్రీసభపై చూపిన ప్రభావాన్ని మూడు ప్రధాన రంగాలలో చెప్పవచ్చు. అవి : 1. ఆధ్యాత్మిక రంగం, 2. విద్యా రంగం, 3. సాంఘిక రంగం.

### 1. ఆధ్యాత్మిక రంగం

ఉపదేశులకు శిక్షణాకేంద్రాలు అన్ని మేత్రాసనాలలో ఏర్పడ్డాయి. గురువులు, కన్యాస్త్రీలు, సామాన్యక్రైస్తవులు వివిధ సమావేశాలు, సదస్సులు, వడకములు నిర్వహించుకోవడానికి అనుకూలంగా ఫాస్ట్రల్ సెంటర్లను, సువార్తీకరణకై 200 పైగా కమిటీలను ఏర్పాటుచేశారు. మౌళిక క్రైస్తవసంఘాలను జ్యోతిర్మయిసంస్థవారి ప్రోత్సాహంతో స్థాపించారు. అన్ని పీఠాలలో కన్యాస్త్రీలు మఠసంబంధ గురువుల సమాఖ్యలను (సి.ఆర్.ఐ) పటిష్టం చేయటం జరిగింది. తెలుగు క్రైస్తవసమైక్యత అంతర – మత దైవశాస్త్ర చర్చలు, తెలుగు బైబిలు మండలి (కమిషన్), అమృతవాణి సంస్థ చేపట్టే సువార్త ప్రచార సాధకాలు, సత్యోపదేశ విభాగం, దైవార్చన విభాగం, జోతిర్మయి సంస్థలుచేపట్టే ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ప్రేమ సేవభావాలతో అన్ని మతాలతో కలిసి ఐక్యంగా క్రీస్తుకోరిన సమాజనిర్మాణానికి పాటుపడుతున్నాయి.

### 2. విద్యారంగం

తెలుగు శ్రీసభ ప్రతి పీఠంలో విద్యాభివృద్ధికై బాలబాలికలకు, యువతీ యువకులకు అసమానకృషిని సల్పుతుంది. అనేక వసతిగృహాలు, పాఠశాలలు, కళాశాలలు, కళాదర్శిని, సాంకేతిక, వైద్యకళాశాలలను, స్థాపించి పేదప్రజలకు అనేక మంది విద్యాభివృద్ధికై తోడ్పడుతుంది.

### 3. సాంఘికరంగం

ప్రతిపీఠంలో సాంఘిక సంక్షేమ సేవాసంస్థలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ సంస్థలు బాధితులను, పీడితులను, పేదలను, అణగారిన వారిని

అభ్యుదయపథంలో నడుపుటకు సహాయపడుతున్నాయి. సమాజంలో పేదలకు, మహిళలకు, వ్యవసాయదారులకు, యువతీయువకులకు, చేనేతవృత్తిదారులకు, సంఘ పెద్దలకు, విద్యార్థులకు, వివిధ పథకాల ద్వారా చైతన్యవంతులుగా తీర్చిదిద్దుటలో ప్రగతిని కనబరుస్తున్నాయి. మహిళామండలి, యువతా సంఘాలు, పొదుపు సంఘాలు, సహాయ కార్యక్రమాలు, విచారణ సలహాసంఘాలు కౌన్సిల్స్. మరియదళం, విన్సెంట్‌డిపాల్ సంస్థ ఇలా అనేక సంఘాలను ఏర్పరచి నిద్రాణమైవున్న వారిని మేలుకొల్పి ఉత్సాహాన్ని ఇస్తున్నాయి. గృహనిర్మాణానికై, గ్రామ మంచినీటిపథకాలకై, కతోలిక సంఘాధిపతులు, సాంఘిక సంక్షేమ స్వచ్ఛంద సేవాసంస్థలద్వారా బీదసాదలకు, తల్లులకు, పిల్లలకు ఊరటను, ఆదరణకు, సహాయాన్ని అందిస్తున్నాయి, అనాదిగా వస్తున్న కుష్ఠ, క్షయ పలురకాల వ్యాధులవలననూ, పోలియోవంటి రోగాల అస్వస్థత వలననూ వికలాంగులైన వారికి, ఆర్థికంగా నలిగిపోతున్న చిన్నారుల దుర్భర జీవితంలో అప్యాయతను పెంచుతూ ఆత్మస్థైర్యాన్ని, ఆధ్యాత్మిక వికాసాన్ని కలిగించుటకై వికలాంగుల సేవానిలయాలను, వృద్ధుల ఆశ్రమాలను నెలకొల్పి విశేషకృషి చేస్తున్నది.

ద్వితీయ వాటికన్ మహాసభలు - ఇటుశ్రీసభను, అటుసమకాలీన ప్రపంచాన్ని ఏవిధంగా ప్రభావితం చేశాయో చెప్పడానికి పత్రాలే పెద్ద ఉదాహరణ. ఆనాటి బాప్తిస్మ యోహాను మాదిరి “మీరు మారుమనస్సుపొంది తపోస్నానం చేయండి’ (లూకా 3:1-7). తెలుగునాట శ్రీసభ ఒక ప్రవక్తగా సమస్త మానవజాతిని మేలుకొలుపే ప్రయత్నం చేసింది. యేసుక్రీస్తు ప్రభువే “లోకపాపములను పరిహరించే దేవుని గొర్రెపిల్ల” ’(యోహాను 1:29), మానవజాతికి ముక్తిని, విముక్తిని క్రీస్తు రక్షకసాధనంగా దైవవాక్కు ఆత్మప్రేరణ ప్రకారం ఈ ప్రపంచంలో క్రీస్తును సాక్షాత్కరింపజేస్తుంది. ఈ విధంగా పత్రం ఆశావాదంతో తెలుగు శ్రీసభ దైవ మానవ ప్రేమలతో క్రీస్తు అడుగుజాడల్లో నడుస్తూ, సాక్షిగా నిలుస్తూ, నవసమాజస్థాపనకై, క్రీస్తు రాజ్యవ్యాప్తికై నిరంతర సేవలందిస్తుంది.

❋ ❋ ❋ ❋

# 5. రేపటి తెలుగు శ్రీసభలో సత్యోపదేశము (విశ్వాస వికాస సాధన) - ఒక అవగాహన

- ఫాదర్ మార్గపూడి సాల్మన్ రాజు, M.C.L., LL.M.



## 1. మౌలిక భావాలు

### 1. నిర్వచనం - అర్థం

క్రైస్తవ సంఘం తనకు ఇవ్వబడిన సువార్తను, స్వీకరించి, అర్థం చేసుకొని, ఆచరించి, జీవించి, పలు పద్ధతులలో దానిని ఇతరులకు అందజేయుటను సత్యోపదేశం అందరు. (సత్యోపదేశ ప్రధాన గ్రంథ సూచిక - సంఖ్య 105). యేసు క్రీస్తు ప్రేషిత సేవ చేయుటకై శ్రీసభకు అధికారమిచ్చారు. అందుచే శ్రీసభ 'సవార్తా ప్రబోధం' ద్వారా, విశ్వాస వికాసాన్ని కలుగజేస్తూ సత్యోపదేశంను కొనసాగిస్తున్నది.

'క్యాటికీసిస్' అను గ్రీకు పదానికి అర్థం, 'బోధనను ప్రతిధ్వనించుట', ఈ విధంగా బోధించేవారు, బోధనను పొందేవారి మధ్య 'దైవవాక్కు ప్రతిధ్వనించి, పరిశుద్ధాత్మ శక్తితో ప్రజలను నిరంతర మారు మనస్సు ప్రక్రియకు ఆహ్వానించుట సత్యోపదేశం. సత్యోపదేశంలో 'అభ్యసించుట' 'తర్ఫీదు పొందుట' 'పరివర్తన చెందుట' 'జీవితపు నిరంతర ప్రక్రియ'గా కొనసాగుతుంది. తన విశ్వాసాన్ని శ్రీసభ ప్రకటిస్తూ, ప్రేషిత సేవ ద్వారా, క్రీస్తునకు శిష్యులను తయారుచేస్తూ, యేసుక్రీస్తుతో ప్రగాఢమైన అన్యోన్య సంబంధం కలిగి ఉండటమే సత్యోపదేశ అర్థం.

### 2. సత్యోపదేశం నాలుగు అంశాల్లో ప్రభావం చూపాలి

1. దేవుని కరుణామయుడైన తండ్రిగా, ఒక నూతన శక్తివంతమైన వ్యక్తిగత అనుబంధాన్ని ప్రతి వ్యక్తి కలిగి ఉండాలి.

2. యేసుక్రీస్తుని కేవలం దైవకుమారునిగా మాత్రమేగాక, వారిలో ఉండే 'మానవత్వాన్ని' కూడా బహుగా లోకానికి తెలియజేయాలి.
3. లోకంలో ప్రేషిత సేవను, సువార్తీకరణను కొనసాగించడంలో శ్రీసభలోని అన్ని విభాగాలు 'జవాబుదారీ తనాన్ని' కలిగి ఉండాలి.
4. విశ్వాస వికాస సాధనలో భాగంగా సామాజిక అంశాలపట్ల చైతన్యంను అధికం చేయాలి.

**3. లౌకికవాదం, నైతిక సాపేక్షత సిద్ధాంతాలు (సెక్యులరిజం & ఎతికల్ రిలేటివిజం)**

1. లౌకికవాదం, నైతిక సాపేక్షతా సిద్ధాంతాలు మతావలంబనలోనికి చొచ్చుకొని పోతున్న ఈ తరుణంలో క్రైస్తవ జీవన విధానాన్ని శ్రీసభ పరిగణలోనికి తీసుకోవాలి. చాలా మంది బప్తిస్మం తీసుకున్నప్పటికిని లౌకిక వాదులుగానే జీవిస్తున్నారు. మతాచారణలేని ఈజీవితాన్ని గడుపుతున్నారు.

2. కొందరు క్రైస్తవులైనప్పటికిని వారి పరిస్థితుల రీత్యా బాహాటంగా క్రీస్తుపట్ల విశ్వాసాన్ని ప్రకటింపలేని స్థితిలో ఉన్నారు. వారున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, లౌకిక వాదం ప్రభావాన్ని అధికంగా చూపిస్తున్న సమాజంలో శ్రీసభలో ఉన్న యువకులకు, వయోజనులకు 'సత్యోపదేశం'కు ప్రాముఖ్యతనివ్వాలి.

3. ఈ క్రింది విషయాలను వారికి స్పష్టంగా చెప్పాలి

3.1. 'పవిత్రదైవార్చన' ద్వారా అనగా 'దివ్యబలి' ద్వారానే మన 'రక్షాసాధన' సంపూర్ణమౌతుంది. ఆవిధంగా 'పవిత్ర దైవార్చన' క్రైస్తవ జీవితానికీ ఆధారం, మూలం, కేంద్ర బిందువై ఉన్నది.

3.2. క్రైస్తవులు బప్తిస్మం ద్వారా తమకివ్వబడిన 'సామాన్య గురుత్వ' అర్థాన్ని గ్రహించి, 'పవిత్ర జీవితానికి' పిలువబడ్డామని గ్రహించి, ప్రేమ, సేవా కార్యక్రమాల్లో ఎదగాలి.

3.3. క్రైస్తవులు 'దైవవాక్కు' పట్ల శ్రద్ధ చూపాలి. పరిశుద్ధ గ్రంథాన్ని చదివి, గ్రహించి, ధ్యానించి ఆ ప్రకారం జీవించ ప్రయత్నించాలి.

3.4. ప్రతి క్రైస్తవుడు 'దివ్య సంస్కారముల' యెడల అవగాహన కలిగి

దివ్యసత్ప్రసాదం, పాప సంకీర్తనం మొదలగు సంస్కారాలను తరచుగా స్వీకరిస్తూ, దివ్యబలిలో పాల్గొనేందుకు ప్రయత్నించాలి.

3.5. నేడు శ్రీసభ అనగనే దానిని ఒక సంస్థగా చూస్తున్నారు తప్ప, దానిలో ఇమిడియున్న క్రీస్తు పరమ రహస్యాలను గ్రహించడంలేదు. ఈ సందర్భంగా సాక్షీభూత జీవితం, సువార్తీకరణ రెండు అంశాలను విడదీయలేమని, ఒకదాన్ని ననుసరించి ఒకటి ఉన్నాయని గ్రహించాలి.

**4. సత్యోపదేశ అవగాహన**

1. సత్యోపదేశం అనగా జీవితకాలపు విశ్వాస సాధన. ఇందులో అభిలాష, ప్రవేశము, తర్ఫీదు. జీవిత కాల కొనసాగింపు ఉండాలి.

2. సత్యోపదేశంలో (1) దైవవాక్కు (2) కతోలిక సాంప్రదాయము, (3) జగద్గురువుల అపోస్తోలిక ప్రబోధాలు, విశ్వలేఖలు ఈ మూడు అంశాలు కలిసి ఉంటాయి.

3. దైవర్చన కార్యక్రమంలోను, పవిత్ర సంస్కారాల నెరవేర్చుటలోను తప్పనిసరిగా సత్యోపదేశ బోధన ఉండాలి. దైవార్చనలో గల గురుతులు, సంజ్ఞలు, వాటి ద్వారా లభ్యమయ్యే 'అంతరంగ వర ప్రసాదం' పట్ల సరియైన అవగాహనను కల్పించాలి.

4. సత్యోపదేశమును అన్ని వయస్సుల ప్రజలకు ఏర్పాట్లు చేయాలి. చిన్న పిల్లలు, కౌమారదశ పిల్లలు, యవ్వనస్థులు, వయోజనులు, స్త్రీలు, పురుషులు... అన్ని వయస్కుల వారికి ఏర్పాటు చేయాలి.

5. పితరుల నాటి వీరోచిత విశ్వాస గాథలు సత్యోపదేశ బోధనలో ఎంతగానో ఉపయోగపడును.

6. క్రైస్తవ దైవ పరమ రహస్యాలు, త్రియేక దేవుని యందలి అనుభవ జీవితం, క్రీస్తు కేంద్రంగా క్రైస్తవ విశ్వాస జీవితం మొదలగు ఎన్నో అంశాలు తెల్పాలి.

7. ఎంతో మహోన్నత క్రైస్తవ విశ్వాసంలో సత్యోపదేశ బోధన చేయువారికి 1. సరియైన సిద్ధపాటు, 2. సరియైన శిక్షణ, 3. విశ్వాస పరిపక్వత,

4. సాధుశీలంతో కూడిన సత్ప్రవర్తన, 5. నైతిక బాధ్యత మొదలగు లక్షణాలు ఎంతో అవసరం.

**5. శ్రీసభ సత్యోపదేశ బోధనా స్వభావం**

1. పరిశుద్ధాత్మ దేవుని ప్రేరణలో శ్రీసభ సత్యోపదేశం చేయును. శ్రీసభ తన వరుడు, యజమానియైన యేసుక్రీస్తు ఆత్మ ప్రేరణతో విశ్వాస వికాస బోధన చేయును.
2. మరియమాతృకలో శ్రీసభ సువార్తను తన హృదయంలో 1. పదిలపరుచుకొని, 2. ఆచరించుచు, 3. ప్రకటించుచూ, క్రీస్తును అనుసరింప నిర్ణయించుకున్న వారికి సత్యోపదేశం చేయును.
3. తాను జీవించుచున్న విశ్వాసాన్నే శ్రీసభ, తన విశ్వాసులకు సంక్రమింపజేయును.

**6. ఆంధ్ర, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో సత్యోపదేశ బోధన చేయవలసిన మౌలిక విధులు**

1. విశ్వాస వికాసంను అభివృద్ధి పరచాలి.
2. దైవార్చన, ఇతర దివ్య సంస్కారములలో బోధన చేయాలి.
3. ప్రార్థనా జీవితం, కృతజ్ఞతా జీవితం, పశ్చాత్తాపపడుట, నిండు విశ్వాస జీవితం, సహవాస స్ఫూర్తి (కమ్యూనిటి స్పిరిట్) కలిగిస్తూ, విశ్వాస సంగ్రహమును బోధించాలి.
4. నైతిక శిక్షణలో భాగంగా 'విశ్వాసుల అంతరంగ మార్పున'కు సత్యోపదేశ బోధన చేయాలి.
5. క్రైస్తవుడు ప్రేషిత సేవలో పాల్గొనుటకు బోధన చేయాలి.
6. క్రైస్తవ అన్యోన్య సహవాస జీవితంలో ఇతర క్రైస్తవ శాఖలతో సౌభ్రాతృత్వం, కలిగి, వారితో ఐక్యమత్యాన్ని కలిగి ఉండటాన్ని ప్రోత్సహించాలి.
7. ఇతర మతస్థులతో ఆరోగ్యకరమైన సంబంధాలు కలిగి, మతాంతర సంభాషణను సత్యోపదేశం ప్రోత్సహించాలి.

**7. సత్యోపదేశంలో వివిధ దశలు – వివిధ వయస్సుల వారికి విశ్వాస వికాస సాధన**

1. పసిప్రాయం, బాల్య దశ
2. కౌమారదశ ప్రవేశ సమయం

3. కౌమారదశ
4. యవ్వనస్తులు
5. జ్ఞాన వివాహానికి సిద్ధపడుతారు.
6. వయోజనులు
7. ముసలిప్రాయం – శ్రీసభకు ఒక వరం
8. ప్రత్యేక సంరక్షణ కావలసిన వారు, ప్రత్యేక కొరతగలవారు – సత్యోపదేశం

**8. సామాజిక, రాజకీయ స్థితిగతులలో సత్యోపదేశం**

1. బహుముఖ, క్లిష్ట సంస్కృతులుగల స్థితిలో సత్యోపదేశం
2. ప్రజాభిరుచి భక్తి మార్గాలు – సత్యోపదేశం
3. క్రైస్తవ సఖ్యతా ప్రయాత్నాలు – సత్యోపదేశం
4. యూదామతం – సత్యోపదేశం
5. ఇతర మతాలు – సత్యోపదేశం
6. నూతన మత ఉద్యమాలు – సత్యోపదేశం

**9. జగద్గురువులు – సత్యోపదేశం**

1. సత్యోపదేశ ప్రధాన గ్రంథ సూచిక 1997 – ప్రధాన ఆధారంగా ఉంది.
2. పునీత రెండవ జాన్ పౌల్ పాపుగారు – సత్యోపదేశ అధికార పత్రాలు
   - 2.1. తండ్రి దేవుడు : దయకు, సకల ఆదరణలకు మూలం – 1980
   - 2.2. మనుష్య విమోచకుడు – 1979
   - 2.3. ప్రేషిత కార్యం : శ్రీసభకు ఒక ఆదేశం 1990
   - 2.4. నేటి కాలంలో సత్యోపదేశం – 1979
   - 2.5. ప్రభువు – జీవదాత – 1986

## 2. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల స్థానిక శ్రీసభ : సత్యోపదేశం

స్థానిక శ్రీసభ అనగా ఒక నిర్దిష్ట సాంఘిక, సాంస్కృతిక రాజకీయ స్థితిగతులలో, క్రీస్తుని శిష్యులంతా ఒక సంఘంగా ఏర్పడి, వారికివ్వబడిన పిలుపు మేరకు జీవించేవారు. ప్రతి స్థానిక శ్రీసభ, విశ్వశ్రీసభను, దాని ముఖ్య మూలకాలతో ప్రతిభింభిస్తుంది.

**1. అన్ని ప్రేషిత సేవలు, పరిచర్యలు, సువార్తీకరణలను స్థానిక శ్రీసభ సత్యోపదేశం ద్వారా కొనసాగిస్తుంది.**

1. సత్యోపదేశం శ్రీసభ అభివృద్ధికి త్రోసిపుచ్చలేని, తప్పనిసరియైన ప్రాథమిక ప్రేషిత సేవ.
2. వారి మేత్రాణులతో సహవాసం, అన్యోన్య సంబంధం కలిగి గురువులు, ఉప గురువులు, మఠవాసులు, గృహస్థ క్రైస్తవులు సత్యోపదేశ బోధన సాగించాలి.
3. విచారణ స్థాయిలో సత్యోపదేశం విజయవంతం కావడానికి ఉపదేశి, ఉపదేశితోపాటు ఇతర ప్రతినిధులు కావాలి. వీరికి శిక్షణలో భాగంగా, సత్యోపదేశ పాఠ్యాంశాలు, ధ్యానాంశాలు, శిక్షణా తరగతుల నిర్వహణ, ప్రణాళిక - కార్యాచరణ మొదలగు విషయాలు ఏర్పాటు చేయాలి.
4. వీరంతా 'మేత్రాసన సత్యోపదేశ కేంద్రం'తో ఒకటిగా పనిచేయుదురు.

**2. స్థానిక శ్రీసభ సత్యోపదేశ బోధన : పీఠాధిపతుల బాధ్యత**

పీఠాధిపతులు నిర్వహించవలసిన ప్రధాన బాధ్యతల్లో 'సువార్తా ప్రబోధం' అత్యంత ప్రధానమైనది. విశ్వాస సత్యాలను ఎలుగెత్తి చాటుతూ, ప్రజలను ప్రభు శిష్యులుగా మలచవలసిన బాధ్యత ప్రధానంగా పీఠాధిపతులదే (లోకానికి వెలుగు సంఖ్య 25). సువార్తీకరణ, సత్యోపదేశ బోధన రెండూ విడదీయరానిది.

అపోస్తులత్వ వారసత్వ బోధనలో, 'విశ్వాస విశేషానుగ్రహం' పొందిన వారిగా, శ్రీసభ విశ్వాసాన్ని వ్యాపింపజేసే వారిగా, వారు 'సువార్తీకరణంలో సత్యోపదేశం'నకు ప్రథమస్థానమివ్వ ఆవశ్యకత కలిగి ఉన్నారు.

1. అందుకు పీఠాధిపతులు సత్యోపదేశ బోధన కోసం నిష్ణాతులైన, ప్రతిభావంతులను, కావలసిన సాధన సంపత్తి, ఆర్థిక వనరులు, ప్రణాళిక - కార్యాచరణ మొదలగు విషయాలపట్ల శ్రద్ధ చూపాలి.
2. మేత్రాసన క్రైస్తవుల 'విశ్వాస వికాస సాధన' పట్ల శ్రద్ధ చూపాలి.
3. సత్యోపదేశ బోధకులకు శ్రీసభ మత సిద్ధాంతాలు, దైవ శాస్త్రము, మానసిక శాస్త్రము, మత విధ్యా విధానంపట్ల అనుభవాత్మకమైన, సైద్ధాంతిక జ్ఞానంతో కూడిన శిక్షణనివ్వాలి.

4. 'ప్రాంతీయ కతోలిక పీఠాధిపతుల సమాఖ్య'లో సమన్వయం కలిగి మేత్రాసన విశ్వాసుల అవసరాలను అనుగుణంగా పీఠాధిపతులు సత్యోపదేశంను ఏర్పాటు చేయాలి.

### 3. క్రైస్తవ సమాజ కాపరిగా, విద్యావేత్తగా గురువు పాత్ర

సత్యోపదేశ బోధనా బాధ్యత ప్రతి గురువుకు 'పవిత్ర గురుపట్టం' నుండి సంక్రమిస్తుంది. క్రీస్తుతో సారూప్యం చెందిన ప్రేషిత సేవకునిగా విశ్వాస వికాసంలో క్రైస్తవుడు పరిపక్వత చెందుటకు గురువు తన పాత్ర పోషించాలి.

1. సత్యోపదేశ బోధకులు సరియైన విధంగా సేవ చేయుటకు వారికి సాయమందించాలి.
2. విచారణ పరిధిలో కతోలికులందరికి సత్యోపదేశ బోధన జరిగేటట్లు విచారణ గురువు చూడాలి.
3. ఉపదేశుల సేవ, వారి ప్రేషిత కార్యాన్ని ప్రోత్సహించాలి.
4. సత్యోపదేశంనకు భవిష్యత్తు ప్రణాళిక – కార్యాచరణ ఏర్పాటు చేయాలి.
5. విచారణ 'ప్రథమ సత్యోపదేశకుడిగా' సత్యోపదేశ బోధనను 'ఒక పిలుపు'గా ఎంతో శ్రద్ధతో ప్రోత్సహించాలి.
6. మేత్రాసన సువార్తా కేంద్ర పరిధిలో, మేత్రాసన సువార్తీకరణ కార్యక్రమాల్లో విచారణ సత్యోపదేశ బోధకులు పాల్గొని, చురుకైన, పాత్ర పోషించేలా ప్రోత్సహించాలి.
7. విచారణ పరిధిలో జరుగు అన్ని సత్యోపదేశ బోధనా కార్యక్రమాల్లో పాల్గొని, చురుకైన పాత్ర పోషిస్తూ, ఎంతో మెరుగైన సత్యోపదేశ బోధన జరిగేలా ప్రతి విచారణ గురువు చూడాలి.

ఇవే బాధ్యతలను తల్లిదండ్రులు, మఠవాసులు, కతోలిక విద్యా సంస్థలు, విశ్వాసులు వివిధ కూటములు, ఉద్యమాలు, బృందాలు, క్రైస్తవ మౌలిక సంఘాలు కలిగి ఉన్నాయి.

మేత్రాసన స్థాయి సత్యోపదేశ బోధనా సేవ 1935 సం॥లో 11వ పయస్ పాపుగారు ప్రతీ మేత్రాసనంలో 'మేత్రాసన సత్యోపదేశ కేంద్రాన్ని' ఏర్పాటు చేయాలని

**"సత్యోపదేశ శిక్షణలో ఉన్నతమైన శ్రద్ధ" (ప్రోవిదో సానె)** అను అధికార పత్రం ద్వారా తెల్పారు.

1. విశ్వాస జీవితం మేత్రాసన స్థాయిలో ఏవిధంగా ఉంది, విశ్లేషించి, సత్యోపదేశానికి సంబంధించి అనేక ఆచరణాత్మక విషయాలను ప్రోత్సహించాలి.
2. 'వాస్తవ ఫలితాలు గల నివేదిక'ను దృష్టిలో ఉంచుకొని, మేత్రాసన స్థాయిలో ఆచరణాత్మక ప్రణాళిక, లక్ష్యములు, పాటించదగ్గ సూచనలు తయారు చేయాలి.
3. అర్హులైన సత్యోపదేశ బోధకులకు శిక్షణా తరగతుల నిర్వహణకు 'సత్యోపదేశ శిక్షణా కేంద్రాలు' ఏర్పాటు చేయాలి.
4. ప్రతి విచారణలోను, విచారణలోని గ్రామాల్లో సత్యోపదేశ బోధనకు అవసరమయ్యే 1. సాధనాలు 2. సత్యోపదేశ సూచిక గ్రంథము, 3. వివిధ వయస్కులైన క్రైస్తవులకు ప్రత్యేక సత్యోపదేశ కార్యక్రమాలు 4. సత్యోపదేశకులకు మార్గదర్శకసూత్రాలు 5. సత్యోపదేశ బోధకులకు కావలసిన విషయ సామాగ్రి, వస్తు సామాగ్రి, దృశ్య, శ్రవణ సాధనాలు ఏర్పాటు చేయాలి.
5. మేత్రాసన సంస్థలు, వారి వంతు ప్రేషిత సేవలో భాగంగా తప్పనిసరిగా సత్యోపదేశం చేయాలని 1. జ్ఞానస్నానోన్ముఖులకు (కేటెకూమెనేట్) 2. గురుమండల పరిధిలో సత్యోపదేశము 3. ఏ దశ వయస్కులకు ఆ దశ సత్యోపదేశ బోధన చేయాలి, మొదలగు మౌలిక అంశాలను మేత్రాసన స్థాయిలో తప్పనిసరిగా తెల్పాలి.
6. గురుమండల స్థాయి, పీఠమండల విభాగ స్థాయి (డీనరి), మేత్రాసన స్థాయి శిక్షన పొందిన, నిష్ణాతులైన సిబ్బంది, విషయ పరిజ్ఞానానికి సంబంధించిన అంశాలను అభివృద్ధి పరచాలి.
7. జ్ఞానస్నానోన్ముఖులు, సత్యోపదేశం క్రొత్తగా నేర్చుకుంటున్న వారికి అనుకూలంగాను, ప్రోత్సాహకరంగాను దైవార్చనా పద్ధతిలో నూతనత్వానికి నాంది పలకాలి.
8. పైన తెలుపబడిన బాధ్యతలను నెరవేర్చుటకు మేత్రాసన సత్యోపదేశ కేంద్రంలో (సత్యోపదేశం కోసం) సుశిక్షితులైన, నిపుణతగల ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలి. వీరు బాధ్యతలను నెరవేర్చుటలోను, సమకాలీన సమస్యలను

అవగాహన చేసుకొని స్పందించుటలోను, వారి నైపుణ్యాన్ని ప్రదర్శించుటలోను 'అధికార వికేంద్రికరణ' ముఖ్యం.

మేత్రాసన స్థాయిలో సత్యోపదేశంను గురువులు, మఠవాసులు, గృహస్థ క్రైస్తవులు నడపాలి. స్థానిక శ్రీసభ జీవం, జీవితంనకు సత్యోపదేశం చాలా ప్రాముఖ్యం. అందుకే తన సొంత సత్యోపదేశ కేంద్రం లేకుండా ఏ మేత్రాసనం ఉండజాలదు". (సత్యోప గ్రంథ ప్రధాన సూచిక, సంఖ్య 126).

## 4. అంతర్ మేత్రాసన సహకారం

1. నేటి కాలంలో అంతర్ మేత్రాసన సహకారం ఎంతో ఫలవంతమగుచున్నది. కేవలం ప్రక్కప్రక్కనే ఉండే మేత్రాసనంలో భౌగోళిక సారూప్యం, సమీపంను బట్టికాకుండా, వారి ఒకే విధమైన సాంఘిక, సాంస్కృతిక సాంప్రదాయాలను బట్టి కూడా పరస్పరం సహకిరంచుకోవడం అభినందనీయం. కొన్ని మేత్రాసనంలు కలసి మెలసి వారి సత్యోపదేశ కార్యక్రమాలను నిర్వహించుకోవచ్చును. అందువలన ఉమ్మడిగా సహాయ సహకారాలను, సిబ్బందిని, సాధన 0సంపత్తి ఉపయోగించుకొని అదనపు వ్యయ ప్రయాసలను తగ్గించుకోవచ్చును.

2. అన్ని విధాల మెరుగైన స్థాయిలో ఉన్న మేత్రాసనం, తనకంటే చిన్న మేత్రాసనానికి సాయమందించవచ్చును. ఈ ఉమ్మడి కార్యాచరణ భవిష్యత్తులో ప్రాంతీయ సత్యోపదేశ కార్యాచరణ ప్రణాళికకు, కార్యక్రమ రూపకల్పనకు ఉపయోగపడును. (సత్యోపదేశ గ్రంథ ప్రధాన సూచిక, 127).

## 5. ప్రాంతీయ పీఠాధిపతుల సమాఖ్య – సత్యోపదేశం

'ప్రాంతీయ పీఠాధిపతుల సమాఖ్య' మేత్రాసనాల్లో సత్యోపదేశంను గూర్చి సాయపడుటకు 'ప్రాంతీయ సత్యోపదేశ కార్యలయం'ను ఏర్పాటు చేయవచ్చును. ఒక ప్రాంతంలో ఉండే మేత్రాసనంలో సత్యోపదేశ అవసరాలను దృష్టిలో ఉంచుకొని, ప్రాంతీయ పీఠాధిపతుల సమాఖ్య దీనిని ఏర్పాటు చేయవచ్చును. (సత్యోపదేశ గ్రంథ ప్రధాన సూచిక, శ్రీసభ చట్టం – నెం. 775:3).

## 6. ముగింపు

అనేక మేత్రాసనాలలో సత్యోపదేశ బోధన ఎంతో చక్కగా జరుగుతోంది. అందుకుగాను ఆయా మేత్రాణులు, గురువులు, మఠవాసులు, విశ్వాసులు... ఈ మహా యజ్ఞాన్ని నిర్వహిస్తున్న వారు ఎంతో అభినందనీయులు. అయితే ఇంకా కొన్ని మేత్రాసనాల్లో పరిస్థితి మెరుగు పడాలి. ఎన్నో విచారణలలో స్థానిక శ్రీసభ కుటుంబాలను కోల్పోతున్న స్థితిలో ఉందనటం సత్యదూరం కాదు. పరనిందకన్నా ఆత్మ విమర్శ ఇందుకు సహకరించగలదు.

1. దైవాక్కు – వివరణ – అన్వయంనకు ప్రాముఖ్య తనివ్వాలి.
2. దివ్య సంస్కారాల వేదాంత భావాలను, అర్థాన్ని తెల్పి, వ్యక్తిగత జీవితానికి అన్వయించాలి. ఉదా – దివ్యసత్ప్రసాదం, పాప సంకీర్తనం.
3. దైవార్చన, కతోలిక సాంప్రదాయాలు, గురుతులు, సంజ్ఞలు, వాటి పరమార్థం తెల్పాలి.
4. వ్యక్తిగత గృహ సందర్శనకు, మేత్రాణులు, గురువులు ప్రాముఖ్యతనివ్వాలి.
5. గురుత్వ అంతస్థు – అవగాహన. “నా మాటలకాన్న నా చేతలు నేనేంటో చెప్తాయి”

❖ ఏ గురువు దైవంను – ద్రవ్యంను సమానంగా ప్రేమించలేడు. క్రీస్తును ప్రేమిస్తూ, ఆయన ద్రాక్ష తోటలో పనివానిగా, జీవితంలో కొన్ని ఉన్నత లక్ష్యాలు కలిగి (ప్రైయారిటీస్), అందుకు తన జీవితాన్ని గురువు వెచ్చించాలి.

❖ అధికారం, హోదా, ధనం మూలంగా ‘వ్యక్తిగత శక్తి కేంద్రం’గా (పర్సనల్ పవర్ సెంటర్) గురువు ఎదగరాదు. ఏ గురువు ఆ ఉచ్చులో పడరాదు.

❖ కతోలిక గురువు (1) ఒక యాజకుడు, (2) ఒక బోధకుడు, (3) ఒక ప్రవక్త. అందుకే ప్రతిగురువు కేవలం ‘పూజారితనం’ (కల్ట్ ప్రీస్ట్‌హుడ్) నుండి బయటపడి, ప్రభువుకోసం తన సమయాన్ని హెచ్చించాలి.

❖ ఆధునిక యంత్ర సాధనాలు (గడ్జెట్స్) పరికరాలు ప్రతి గురువుకు అవసరమే, కాని వాని వెంట గురువు పరుగులు తీయరాదు.

- కుల, వర్గ, వర్ణ వైషమ్యాలకు అతీతంగా గురువు పనిచేస్తూ, వాటిని ఖండించాలి. కాని ప్రోత్సహిస్తూ, కతోలిక విశ్వాసానికి అపకీర్తి, నింద తేకూడదు. స్థానిక శ్రీసభ వాటి నిర్మూలనకు కృషి చేయాలి.
(ఆధునిక ప్రపంచంలో శ్రీసభ – గౌదియుం ఎత్ స్పెస్ – సంఖ్య 29)

**ముగింపులో ఒక మాట :** మన క్రియలు, మన ప్రవర్తన మన విశ్వాసాన్ని చాటాలి. అప్పుడే మనం చేసే సత్యోపదేశం (విశ్వాస వికాస బోధన) మిక్కిలిగా ఫలిస్తుంది.

**ఆధారగ్రంథాలు**


1. సత్యోపదేశ గ్రంథ ప్రధాన సూచిక
2. ఆధునిక ప్రపంచంలో శ్రీసభ
3. ద్వితీయ వాటికన్ మహాసభ ఆధికార పత్రాలు
4. కతోలిక శ్రీసభ సత్యోపదేశం
5. ద క్రీడ్ – ఏ కాటికిస్ట్స్ గైడ్
6. వి బిలీవ్ – అండర్ స్టాండింగ్ ద రూట్స్ ఆఫ్ అవర్ ఫెయిత్
7. కండెన్స్‌డ్స్ క్యాటెకిజ్మ్ ఆఫ్ క్యాతలిక్ చర్చ్
8. వై బి క్యాతలిక్
9. విశ్వ్యాసకాంతి (లైయెన్ ఫిదేయి)
10. వేదాంత నిఘంటువు


❋ ❋ ❋ ❋

# 6. నేటి ఉభయ రాష్ట్రాలలో కారుణ్యంతో శ్రీసభ స్పందించు విధానము

– ఫాదర్ అంతోని అలోషియస్ రాయన్, M.Th.

**ఉపోద్ఘాతము**



యేసుక్రీస్తు కరుణామయుడని, తాను కరుణామయునిగా ఉండుటకు, మూలాధారం తన తండ్రి దేవుడు కరునామయుడు, ఆయన దేవుని ప్రతిరూపం కనుక, ఆయన దేవుని కరుణను కురిపించుటకు, తానే కరుణామయుడయినాడు. మరి అతటితో తన కరుణను పరిమితం చేయక, ఆయన కరుణను ప్రతీ మానవుడు కురిపించాలన్నాడు. దయార్ధహృదయుడు ప్రేమ పూరితుడైన దేవ దేవుడు, కేవలం యేసు క్రీస్తుకు మాత్రమే తండ్రికాక ఆయన మనందరి దేవుడును, తండ్రియును అయ్యున్నాడు. కనుక మానవులకు అందరికి ఒక గొప్ప రహస్యమును విశదపరిచాడు. తండ్రి దేవుడు కరునామయుడన్న గొప్ప రహస్యమును విశదపరిచాడు. తండ్రి దేవుడు కరుణామయుడన్న గొప్ప సత్యమును ఎలా ప్రకటించాలో సూచించాడు. మీ తండ్రివలె మీరును కనికరము గలవారై యుండుడు. దేవుని బిడ్డలైన ప్రతీ మానవుడు, ఒక కరుణామయుడు కావలెను.

కాని ఈనాడు ఉభయ రాష్ట్రాలలోని మన తెలుగు శ్రీసభ కరునతో స్పందించుట కొరకు 1. పోప్ ఫ్రాన్సిస్ గారు అందించిన 'మిజెరి కోర్ధియో ఉల్తుస్' (ఎంవి) (కారుణ్య రూపము) అను అధికార పత్రంలోని కొన్ని ముఖ్యాంశాఈలను, ద్వితీయ వాటికన్ మహసభ అందించిన. 2. ఆధునిక ప్రపంచంలో శ్రీసభ (గౌదియుం ఎత్ స్పెస్ (జియస్) అను తిరుసభ యొక్క అధికారిక దైవశాస్త్ర బోధనల నుండి మరియు 3. కనిక హృదయుడైన క్రీస్తు సామెతలలో

దైవకారుణ్యము – ఫాదర్ డాక్టర్ బల్లజార్ గుదె గారి పుస్తకంలోని కొన్ని అంశములను తీసుకొని ప్రస్తుత తెలుగు శ్రీసభకు అనువదించుకుంటు పవిత్రాత్మ ప్రేరణ పొంది, సకాలంలో స్పందించుటకు, మెరుగులు దిద్దుకొనుటకు, లోపములు సవరించుకొనుటకు ఈ ప్రయత్నం. ఈ అవకాశం ఇచ్చిన పెద్దలకు ఇక్కడ ఉన్న దైవ శాస్త్ర పండిత బృందమునకు వందనములు.

## 1.1. శ్రీసభ ఎందుకు కరుణతో స్పందించాలి?

ప్రస్తుత పరిణామాలను, పరిస్థితులను అర్థవంతంగా క్షుణ్ణంగా పరిశీలించి వాటిని నేటి శ్రీసభకు అర్థవంతంగా అనువదించుకొనుటకు ఎన్నుకొనిన మార్గమే కారుణ్యము. వాటిలలో కారుణ్య లక్షణం కలిగి, స్పందించుట ముఖ్యాంశము. కారుణ్యం లోపించి స్పందించవచ్చును కాని ఆయన కరునమయుడు కనుక, తను ఆచరించునట్లు పరలోక తండ్రివలె కరుణ గలవారై స్పందించ ఆదేశించిరి కనుక, కారుణ్య మార్గమే ఎంతో విశిష్ట మార్గం.

కారుణ్యం అనగా, చర్చించవల్సిన అంశం కాక, అనుదిన జీవితంలో ప్రతీ మానవుడు, ముఖ్యంగా దైవ భక్తుడు, ఆచరించవలసిన ఆంతరంగిక సుగుణం. ఇది ఆ కరుణామయునితో సన్నిహిత సంబంధం కలిగి యుండుట ద్వారా అధికమవుతుంది. ఆయనను అధికంగా అవగాహన చేసికొనుటకు ప్రయత్నించటం ద్వారా క్రమేణ పరిణితి చెంది, పరిపూర్ణతను సాధిస్తుంది. అప్పుడు దానిని ఆచరించ సాధ్యమవుతుంది.

## 1.2 హృదయ అంతర్గత స్వభావం కరుణ

హృదయ ప్రేమకు చిహ్నం ప్రేమ ఉన్న చోట కారుణ్యపు లక్షణాలైన జాలి, కరున, క్షమాపణ మొదలగునవి చోటు చేసుకుంటాయి. ఇందులో నుండి వెలువడే స్పందననే సత్ క్రియలుగా పరిగణిస్తారు. ఇవి కేవలం మావ హృదయాలలో జన్మించినప్పటికి, విశ్వమంతా వ్యాపించి ప్రభావితం, చేయుచూ, సద్భావనతో స్పందించుటకు కారుణ్యం కార్యరూపం దాల్చునట్లు ప్రతి వ్యక్తిని ప్రభావితం చేయగలదు.

అందుకే ఆ కరుణామయుని హృదయం పొడిచి తెరువబడింది. తాను బాధలు అనుభవిస్తూ, మరణిస్తూ, పశ్చాత్తాపడిన దొంగ వానిని, కరుణతో క్షమించి, మోక్షరాజ్య ప్రాప్తిని అనుగ్రహించాడు.

## 1.3 యేసు ప్రభువు భగవంతుని ప్రత్యక్ష రూపము

దేవ దేవుడైన పరలోక తండ్రి యొక్క ప్రత్యేక్ష రూపము యేసుప్రభువు, దేవుని శాశ్వత కారుణ్యమును త్రియేక దేవునిలోని రెండవ వ్యక్తియైన యేసుక్రీస్తునందు విశదపరచుటే క్రైస్తవ విశ్వాస రహస్యములోని సారాంశము.

కారుణ్యము 'నజరేడైన యేసునందు ప్రత్యక్షమై తారాస్థాయిని చేరుకొనెను. కాలము పరిపక్వము చెందినప్పుడు సంపూర్ణముగా ప్రత్యక్షపరచుకొనెను. నజరేయుడైన యేసు ప్రభువు తన వాక్కు ద్వారా క్రియల ద్వారా మరియు తన సంపూర్ణ వ్యక్తిత్వం ద్వారా దైవకారుణ్యమును వ్యక్త పరిచెను.

ఎందరో ఆ ప్రభుని దర్శించాలని ఆశించిరి, కాని అది సాధ్య పడలేదు. చిట్ట చివరకు, అదృశ్యుడైయున్న దేవుని ప్రత్యక్ష రూపమై (కొలసీ 1:15) యేసుప్రభువు దేవున్ని లోకానికి తండ్రిగా పరిచయం చేస్తూ తనను చూచినవాడు తన తండ్రిని చూచి ఉన్నాడని (యోహ. 14:9) దేవుని స్రపత్యక్షతను తన సంపూర్ణ జీవితం ద్వారా అందరికి సాక్షాత్కరించెను.

## 1.4 కారుణ్య భావము

విశ్వకాపరియైన పోప్ ఫ్రాన్సిస్‌గారు కారుణ్యమును గూర్చి, తను విడుదల చేసిన 'దైవ కారుణ్యపు స్వరూపం' నందు ఈ క్రింది విధముగా వ్రాసిరి.

1. కారుణ్యము పరమ పవిత్ర త్రీత్వైక దేవుని పరమ రహస్యమును వెల్లడించును.
2. దేవుడు తన ప్రజలను కలిసి కొనుటకు చేపట్టిన ఆఖరి మహోన్నతమైన చర్య కారుణ్యము.
3. కారుణ్యము అనగా, ప్రతి మనిషిలోని హృదయాంతరాళములో వసించు ప్రధాన చట్టము.
4. కారుణ్యము అనగా దేవునికి మానవునికి మధ్య వారధిగా ఉంటూ ఒకరితో ఒకరు అనునిత్యము కలసి యుండునట్లు ఉపకరించునది. మనము పాపములో ఉన్నప్పటికినీ, దేవుని అనంతమైన నిత్య ప్రేమను పొదగలమని హృదయంతరాళము నుండి, పూర్తి నమ్మకము కలిగియుండుట. అందుకే ప్రతీ వ్యక్తి కూడా 'పరలోకపు తండ్రివలె కనికరము గలవారై యుండ' వలెనని ఆ కరుణామయుడైన యేసు ప్రభువు ఆశించుచున్నారు.

ఈ క్రీస్తు ఉద్ధేశ్యమును అక్షర సత్యం గావించుట కొరకే, విశ్వకారి ఈ సంవత్సరమును దైవకారుణ్య మహా జూబిలీ సంవత్సరంగా ప్రకటించిరి.

## 1.5 కారుణ్య మహా జూబిలీ సంవత్సరము

ద్వితీయ వాటికన్ మహాసభలు ముగిసి 50 వసంతాలు నిండినవి. ప్రతీ 50వ సంవత్సరం జూబిలీ సంవత్సరంగా కొనియాడుట పాత నిబంధనలో చూడగలము. సాటి వ్యక్తులలో సమాధాన సఖ్యతలో గడచిన అయిదు దశాబ్ధాలలో తాను కొల్పోయిన సఖ్యత సమాధానం దేవునితోను సాటిమనిషితోను తిరిగి పొందవలయునని ఈ జూబిలీ వేడుకల నిఘూడార్ధము.

ఈ ఉద్ధేశ్యంతో తల్లి శ్రీసభకు ఈనాడు దూరంగా ఉన్న వారిని, తిరిగి కరుణతో క్షమిస్తూ, తన అక్కున చేర్చుకొను సంకల్పముతో, తన పరిశుద్ధ ఫ్రాన్సిస్ జగత్ గురువులు డిశంబర్ 8, 2015 నుండి నవంబర్ 20, 2016 వరకు వాటికన్‌లోని పునీత పేతురుగారి బసిలికాలో కారుణ్య మహా జూబిలి సంవత్సరమును ప్రకటించిరి. దీనిన పురస్కరించుకొని 'మిజెరి కోర్ధియో ఉల్‌తుస్' అనే పత్రాన్ని కూడా విడుదల చేసిరి. ఇందలి కొన్ని ముఖ్య అంశాలు మనం పరిగణలోకి తీసుకొని తెలుగు రాష్ట్రాలకు అనువదించుకుందాం. ప్రేరణ పొంది అనుసరింప యత్నించుదాం.

## 1.6 కరుణ గల ద్వారము

ద్వారము అనగా ప్రవేశ మార్గని భావము. దీనికి లోపల వెలుపల ఉండునని మరియు వాటి భావములు వెలుగు చీకటియని, జీవము మరణము అనీ, పుణ్యము పాపమని, అనగా ఒక స్థితి నుండి మరియొక స్థితిలోనికి భావము. యేసు ప్రభువు తండ్రియొద్దకు నేను ద్వారామును అని తెలియపరిచిరి. కనుక ఆయనే ఈ కరుణ గల ద్వారాము.

'అసతోమా సద్గమయా
తమ సోమా జ్యోతీర్గమయా
మృత్యుర్మా అమృతంగమయా'

దీనికి సూచనగా పాపములో చీకటిలో నున్న వారందరు ఆ చీకటి ఎంత భయంకరమో వారి పశ్చాతాపము ద్వారా అనుభవము ద్వారా తెలిసికొని, రక్షణ

పొందుటకు, పాపమన్నింపు పొంది, తమను తాము ప్రక్షాళనం గావించుకొనుటకు, పరిశుద్ధ పాపుగారు ఈ గొప్ప 'కరుణ గల ద్వారామును' తెరచిరి.

విశ్వ శ్రీసభతో ఐక్యతకు గుర్తుగా ప్రపంచమంతట అన్ని మేత్రాసనములలో మరియు ముఖ్యమైన పుణ్యక్షేత్రములలో ఇటువంటి 'కరుణ గల ద్వారములను తెరిచి భక్తులు వాటిని ఆశ్రయించి అందు ప్రవేశించుట ద్వారా ముక్తి లభించునని వారి జీవితాలలో గొప్పగా దైవ కృపా వరములను పొందగలరని తిరుసభ చాటుచున్నది.

పాపోచ్చారణము పొందుట ద్వారా 'దయా కనికరములకు నిలయమైన దేవుడు' వారి పాపములన మన్నించి, నిత్య జీవ సౌభాగ్య సుఖములనుభవింప, అధిక ఆశీస్సులొసగుచున్నారు. ఆదియును అంతమును లేని కరుణగల మోక్ష ద్వారము. శ్రీసభ అందుకు ప్రతీక ఇదియే శ్రీసభ యొక్క గొప్ప పరిచర్య.

## 2. మిజెరికోర్థియో ఉల్‌తుస్ – అంశములు

మిజెరికోర్థియో ఉల్‌తుస్ (హృదయ కారుణ్య రూపము)లోని సారాంశమును సంక్షిప్తముగా గ్రహించినచో తండ్రి దేవుని కారుణ్యమునకు నజరేయుడైన యేసుక్రీస్తు నిలువెత్తు నిరద్శనం, కాని ఆ కరుణామయుడు తనను కేంద్రంగా చూపించుకొనక త్రియేక దేవుని కనికరమును చాటి చెప్పెను. "పరలోక తండ్రివలె మీరునూ కనికరము గలవారై యుండుడు' అని ప్రపతీ ఒక్కరిని ఆ దేవ దేవుని పోలి, ఆయన కరుణను ఆదర్శముగా తీసుకొని జీవింపుడని ఆనాడే బోధించాడు.

### 2.1 కారుణ్యము యొక్క బలమైన లోతైన, పునాదులు, మూలాలు, త్రియేక దేవునియందు కలవు

తండ్రివలె కనికరము కలిగి యుండుట యనగా ఇతరులకు ప్రేమను, కరుణను, క్షమాపణమును నిష్కపటముగా అందించుటయే. ఇతరులను తీర్పుతీర్చక, వారి వినాశనము కోరక సహృదయంతో తండ్రి వలె మన్నించే స్వభావం కలిగి యుండుట.

త్రియేక దేవుని దయార్థహృదయము వారి రక్షన రహస్యమును వెల్లడించును. త్రీత్వైక దేవుని పరస్పర ప్రేమ నుండి జాలువారు కరుణ సాగరం, తన ప్రనజలను దైవ సన్నిధికి నడిపించును.

పాత నిబంధనలో వాడబడిన రెండు అమూల్య పదములు 'ఎమెత్' మరియు 'హెసెద్' దేవుడు పరిపూర్ణ విశ్వాసపాత్రుడు దయాపూరితుడని వెల్లడి చయుచున్నవి. ఈ దృష్టితో చూచినట్లైతే తండ్రిని పోలి కల్మషము లేని కనికరమును, ఇతరులకు నిత్యము అందించగలదు.

## 2.2 యేసుక్రీస్తు జీవితము నందలి కారుణ్య ఆదర్శము, ప్రబోధము

యేసుక్రీస్తు ప్రభువు దేవుని కారుణ్యమునకు ప్రత్యక్ష రూపము యేసుప్రభువు గొప్ప జన సమూహము తనను అనుసరించుట చూచినప్పుడు, తన అద్భుత శక్తితో గొప్పగా కరుణతో ఆదరించెను. ఆయనలో ఎన్నడును స్వార్థము, గర్వము, డంబము కనిపించలేదు.

'బాధలతో మ్రగ్గుచు కాపరి లేని గొఱ్ఱెల వలె చెదరియున్న జన సమూహమును చూచి, ఆ కరుణామయుని కడుపు తరుగుకొని పోయెను (మత్తయి 9:36) అయిదు వేల మందికి అయిదు రొట్టెలు, రెండు చేపలతో ఆహారము సంతృప్తిగా పంచి పెట్టుటకు ముందు, జాలితో, కరణతో, వారి వ్యాధి బాధలను స్వస్థపరచెను. ఈ రీతిగా క్రీస్తుగా మహా జన సమూహాములకు వెలకట్టలేని, తన అపార ప్రేమ, కరుణలను, ఉదారముగా, పంచిపెట్టెను.

నాయీను గ్రామములో వితంతు కుమారుడు మరణింపగా, యేసు అటుగా వెళ్ళుచు, తన ఏకైక కుమారుని కోల్పోయిన తల్లి కన్నీరు మున్నీరుగా రోధించుటను చూచి కనికరించి ఆ బాలున్ని తిరిగి బ్రతికించెను. (లూకా 7:14)

అంతకు ముందే యేసు పుట్టెడు శోకములో ఉన్న ఆ వితంతువు కన్నీరు తుడెచెను. 'ఏడువ వద్దమ్మా'! (లూకా 7:13) అని ఆమెను ఓదార్చెను. 'శోకార్తులు ధన్యులు వారు ఓదార్పుబడుదురు' (మత్తయి 5:4) అని ప్రభోదించిన యేసు ఆకలి, వ్యాధి, దు:ఖ బాధలల వున్న వారిని, తన అద్భుత క్రియల ద్వారా ఓదర్చుటలో నిలవెత్తు నిదర్శనంగా నిలిచాడు.

అలాగే తెలుగు క్రీసభ, ఈనాటి సమాజంలోని ఎందరో నిరుపేద, బడుగు బలహీన జీవితాలలో, కన్నీరు తుడచుటకు, దు:ఖితులను ఓదార్చుటకు అవసరములో నున్న వారిని ఆదుకొనుటకు, యేసును ఆదర్శముగా చేసికొని జీవించ వలయును.

గెరాసేనుల దేశమున సమాధులలో నివసించుచు, దళముగా చెప్పబడే అనేక అపవిత్రాత్మలు ఆవహించియున్న వ్యక్తిని, వాటి నుండి విడుదల చేసి స్వస్థ పరిచిన పిదప, యేసు ఆ వ్యక్తిని తన వెంట వచ్చుటకు బదులు, దేవుడు చేసిన మేలును, చూపించిన కనికరమును ఇతరులకు చాఇ చెప్పటయే, అసలై క్రీస్తు అనుకరణమని వివరించెను.

ఆ విధముగా విశ్వాస జీవితము నందు, రక్షణ మార్గము, ప్రయాణం చేయు శ్రీసభ బిడ్డలను, అనేక శోధనల ద్వారా, ఆశక్తులను చేయు, అనుదిన అపవిత్రాత్మల నుండి చీకటి శక్తుల నుండి, తన కనికరమును బట్టి ప్రభువు వారిని కాపాడును, విముక్తులను గావించుచున్నాడు. అందుకే శ్రీసభ ఎల్లవేళల దేవుడు చేసిన మేలులను, చూపించిన కనికరమును చాటి చెప్ప వలయును.

పాపిగా ఎంచబడి, ప్రజలచే అనాధరము చేయబడిన మత్తయి అను లేవీయుని, తనను అనుసరింపుమని పిలచిన సందర్భములో కూడా యేసు ఆ వ్యక్తి పట్ల చూపిన కరుణ, శ్రద్ధ, గుర్తింపు ఆ వ్యక్తి జీవితమను సంపూర్ణముగా మార్చి వేసినది. (మార్కు 2:14). శ్రీసభలో ఆ ప్రభువు అనుచరులు, సేవకులు, కాపరులు ఏ అంతస్తులో ఉన్నప్పటికిని వారి వారి ఔనత్యమును బట్టి కాకుండా, పాపులను పిలవ వచ్చిన ఆ ప్రభువు, తన ప్రేమ కరుణలను కురిపించి ఎన్నుకొన్నారని గుర్తించి, ఆ ప్రభువు ఆశయ సాధనకు వినమ్రతతో, మెలుకువతో, అంకిత భావముతో విశిష్ట సేవలు శ్రీసభకు అందించవలయును. 'ఉత్థానమై మహిమనొందిన ప్రభువైన నీకు శ్రీసభ ప్రతి రూపముగా వెలయునుగాక'!

## 2.3 దైవ కారుణ్యము – శ్రీసభ మాతృత్వమునకు ఆదర్శము

'దేవుని అపారమైన దయ, బలహీనతకు గుర్తుకాక, తన అనంతమైన శక్తికి నిదర్శనమని, పునీత తోమాసు అక్వినాసుగారు తెలియపరిచిరి. ఈ విధంగా దేవుడు తన అపారమైన దయ ప్రేమ అనేడు రక్షణ కవచముతో ఎల్లప్పుడు మన కన్నతల్లి తండ్రులకన్న మిన్నగా ప్రేమించి కాపాడును, అనుట అతిశయోక్తి కాదు. ఇది కేవలం ఒక ఆలోచనాత్మకమైన తలంపు మాత్రమేకాదు. ఇది మానవ జీవిత వాస్తవాలను నిరూపించు యదార్థము.

పరిశుద్ధ గ్రంథములో ఈ విషయమును పలు చోట్ల తెలియపరచెను. 'స్త్రీ తన పసికందును మరిచి పోవునా? తన ప్రేవున పుట్టిన బిడ్డ మీద జాలి' చూపకుండునా? ఆమె తన శిశువును మరిచినను నేను మాత్రము నిన్ను మరవను (యెషయా 49:15). దేవుడు మనలను తండ్రిలా ప్రేమించి, తల్లిలా లాలించుననుటకు నిదర్శనం.

మరియొక చోట యెరుషలేము అభ్యుదయమును గురించి వివరిస్తూ దేవుని ప్రజలు చిరకాలము అనుభవించు సంతోషము, ఓదార్పును గూర్చి, వెలకట్టలేని తన మాతృత్వ ప్రేమను ఉటంకిస్తూ తెలియజేసెను.

'మీరు యెరుషలేమను తల్లి నుండి పాలు త్రాగుదురు.
పుష్కలమైన ఆమె పాలు త్రాగి ఆనందితురు...
నేను యెరూషలేము మీదికి అభ్యుదయమును నదివలె పారింతును.
తల్లి కుమారుడని ఓదార్చినట్లు నేను మిమ్ము ఓదార్తును. (యెషయ 66:11-13)

తల్లి బిడ్డకు జన్మనిచ్చును. కాని శ్రీసభ ఆ బిడ్డకు ఆధ్యాత్మిక నూతన జన్మను జ్ఞానస్నానము ద్వారా ప్రసాదించి – జీవిత కాలమంతా సంరక్షించుచు, దైవ రాజ్య ప్రాప్తికి ఉపకరించును (యోహాను 3:3).

దేవుడు తన బిడ్డలపై అనంత హృదయ లోతులో నుండి కరుణను, ప్రేమను కురిపించునట్లు, శ్రీసభ తన బిడ్డలపై ప్రేమ, దయ, కనికరము సదా కురిపించి, వారిని పోషించుచు, కాపాడుచు, వాక్య పరిచర్య ద్వారా, దివ్య సంస్కారములు అందించుట ద్వారా వారి రక్షణకు తోడ్పడుచున్నది. మృదుత్వమును, దైవానుగ్రహములను నిండుగా, దండిగా, సర్వదా కుమ్మరించుచున్నది.

ఈ సందర్భములో అభిషిక్తులు గుర్తించ వలసిన ఒక సున్నిత అంశము ఏమనగా కన్నతల్లి నవమాసములు మోసి జన్మనిచ్చును. తల్లిదండ్రులను గౌరవించవలయునను దైవాజ్ఞ కలదు. దానితో దీవెనలు కూడా జతపరచబడెను. మరి అభిషిక్తులను 9 నుండి 15 సంవత్సరం వరకు వారి తర్ఫీదు కాలమంతా తల్లి శ్రీసభ చరణములో మోసి, మంచి చెడుల యందు వెన్నంటి నడిపిస్తూ, సహిస్తూ,

భరిస్తూ, ప్రోత్సహిస్తూ, సవరిస్తూ, దైవ సేవకులుగా, దైవాంకిత జీవితమునకు వారిని మలచి అభిషేకించుటతో, నూతన జన్మము నిచ్చుచున్నది. పరలోక తండ్రి ప్రేమను అందించు మ కాపరులను మత పెద్దలను, మాతృ ప్రేమను అందించు తల్లి శ్రీసభను, అధికారులను, ఇంకెంతగా గౌరవించి, విధేయించి, ప్రేమించ వలయును? ఉభయ తెలుగు రాష్ట్రాలలోని శ్రీసభలో ఈ చల్లని వాత్సల్య వాతావరణము కొంత మేరకు సన్నిహితంగా/దగ్గరిగా కనిపించినను, ఇంకను అధిక శాతం సుదూరముగా గోచరించుచున్నది. దీనిని గుర్తించి తల్లి శ్రీసభపై, వారి అధికారులపై, తగిన గౌరవ మర్యాదలు, భక్తి విధేయతలు కలిగి జీవించుటకు, దైవ కారుణ్యము శ్రీసభ మాతృత్వమునకు ఆదర్శముగానున్నది.

### 2.4 అతని ప్రేమ అతని కరుణ కలకాలము ఉండునని, శ్రీసభ విశ్వాసము, ప్రార్థన

పాత నిబంధనలో పలుమార్లు దేవుడు దయాపూరితుడు, కనికర హృదయుడు, ప్రేమ స్వరూపుడు, కరుణామయుడు, శాంతమూర్తి, అని ఆ దేవదేవుని గురించి గొప్పగా యిస్రాయేలీయులు జీవిత అనుభవముగా చాటి చెప్పిరి.

ఆనాటి భక్తులు, ప్రగాఢ విశ్వాసముతో మిక్కుటమైన దేవుని ప్రేమను విశ్వాసనీయతను, కరుణను, కీర్తనల ద్వారా చాటి చెప్పిరి. ఆ కీర్తనలు దేవుని ప్రార్థించుటకు, కీర్తించుటకు, స్తుతించుటకు అనుదినము వినియోగించెడివారు. వారి ఆదర్శముననుసరించి, నేటి తిరుసభ అనుదినము జపించుచున్న 'శ్రీసభ పార్థనావళి' యందు అనేక కీర్తనలు పొందుపరచి, ఆ దేవ దేవుని దయ, శాంతి స్వభావము, మిక్కుటయైన అతని ప్రేమను, కరుణను చాటుచున్నది.

'అతని ప్రేమ కలకాలము ఉండును' (కీర్తన 118:1-2)
'అతని కృప కలకాలము ఉండును' (కీర్తన 118:3)
'అతని కరుణ కలకాలము ఉండును' (కీర్తన 118:4)

పరిశుద్ధ గ్రంథములో అనేక పర్యాయములు ఆయన ప్రేమామయుడు, కరుణామయుడు అను అంశమును వివరించెను.

ఉదాహరణకు ముఖ్యంగా కీర్తనలలో 'అతడు నీ పాపము లెల్ల మన్నించును, నీ వ్యాధులనెల్ల కుదుర్చును.

సమాధి నుండి నిన్ను కాపాడును, ప్రేమ నెనరులనెడు దీవెనలను నీకు ఒసగును'. అదే విధముగా దేవుని కరుణ వెలకట్టలేదని, కొలువలేనిదని, గ్రహించటకు, పీడుతులకు, దు:ఖితులకు, ఆకలిగొనిన వారికి, బందీలకు తను ఏ విధంగా న్యాయము చేకూర్చి ఆదరించును అనగా తన అనంతమైన ప్రేమతో వారిని ఆదరించి కలకాలము పాలించునని 146వ కీర్తనలో వివరించెను.

అతడు పీడితులకు న్యాయము చేకూర్చి పెట్టును.
ఆకలి గొనిన వారికి, అన్నము పెట్టును
బందీలను చెరనుండి విడిపించును.
గ్రుడ్డి వారికి చూపు నొసగును.
సజ్జనులను ఆదరముతో చూచును.
మన దేశమున వసించు పరదేశులను కాపాడును.
వితంతువులను, అనాథ శిశువులను ఉద్ధరించును". (కీర్తన 146:7,89)
'భగ్న హృదయుల బాధలు తీర్చి, వారి గాయములను కట్టుకట్టును'
ప్రభువు దీనులను లేవనెత్తును, దుష్టులను నేలకు అనగద్రొక్కును. (కీర్తన 1473,6)

దేవుడు తన ప్రజలను ఎల్లప్పుడు కరుణ ప్రేమలతో సంరక్షించునను అనుభవమును పాత నిబంధనలో అనేక పర్యాయములు, ముఖ్యముగా 117, 118 & 136వ కీర్తనలలో వివరించబడినట్లు నేటికిని, శ్రీసభ ప్రపంచమంతట, తన అనుదిన ప్రార్థనావళిలో, 2వ ఆదివారము 117వ కీర్తన, 2వ వారములో శనివారము 136వ కీర్తన ఉదయకాల శ్రీసభ ప్రార్థనావళిలో జపిస్తూ, ద్యానిస్తూ దేవుని దయా ప్రేమ కలకాలము ఉండునని చాటుచున్నది.

ఇట్లు ప్రపంచ వ్యాప్తంగా శ్రీసభ ప్రార్థనావళిని జపించుచున్నప్పటికిని, తెలుగు శ్రీసభలో కొందరు, అనాధిగా వస్తున్న సాంప్రదాయమును అనుసరించి, ఎంతగానో గౌరవించి ప్రేమించి, విశ్వాసముతో జపించవలసిన శ్రీసభ ప్రార్థనవాళిని కొంత మేరకు నిర్లక్ష్యము చేయుచున్నారు. ప్రార్థనే భక్తికి మూలం. ప్రార్థించుట ద్వారా, ఓర్పు, సహనము, సమాధానము మొదలగునవి అనుగ్రహింపబడును. దీనితో

పాటు ఇతర ప్రార్థనలను, అలవరచుకొంటూ, ఆధ్యాత్మిక జీవితములో ఎదుగుటకు, తద్వారా దైవాకారుణ్యమును, ప్రేమను పొందుటకు అనుగ్రహించబడుదురు. దైవాంకిత జీవితములో నున్న వారందరు, దీక్షభూని, పట్టుదలతో, మిక్కిలి భక్తి విశ్వాస ప్రపత్తులతో, ప్రార్థించిన యెడల 'అది సమయమును, సరిహద్దులను ఛేదించుకొంటూ శాశ్వతమైన దేవుని మిక్కుటమైన ప్రేమ రహస్యములోనికి చొచ్చుకొని పోవును.

ఆవేదనతో శ్రమలు అనుభవించుటకు ముందు కీర్తన, పాడి, దేవుని స్తుతించిన పిదప, ఓలీవు తోటకు వెళ్ళిరి. (మత్తాయి 26:30) ఆ విశ్వ బోధకుడే మనం ప్రార్థించుటకు అనేక పర్యాయాలు ఆదర్శమిచ్చిరి. తన శిష్యులకు ప్రార్థించుట నేర్పిస్త్రంచిరి. కనుక భక్తుడు భగవంతుని భక్తితో ప్రార్థించుచూ, ఆయన ప్రేమా కరుణామృతములను పరంపరగా పొందుతూ, వానిని ఇతరులకు అందించుటయే క్రైస్తవ విశ్వాసము, ప్రార్థన ప్రతిఫలము.

**2.5 శ్రీసభలోని విశ్వాసుల జీవిత పునాదులు – దైవ కారుణ్యము – క్రీస్తు ప్రేమ**

దేవుడు ప్రేమ స్వరూపుడు (1 యోహాను 4:8,16). ఆరంభము నుండి ఆఖరి వరకు యేసుక్రీస్తు ప్రభుని ప్రేషిత కార్యమును పరికించినచో, తను చేసిన ప్రతీ అద్భుతములోను ప్రబోధములోను, ఆయన ప్రేమను దైవకారుణ్యమును ప్రదర్శించిరి. గ్రామ గ్రామములకు ఆయన వెళ్లినప్పుడు, ప్రజలను, సంర్శించినప్పుడు, ఆయన దగ్గరికి వచ్చిన అనాధలకు అభాగ్యులను, పేదలను, వ్యాధి బాధితులను, మరీ ముఖ్యముగా పాపులను సహితం ఆయన ఆదరించిన విధానమే 'ప్రేమ – కరుణ'.

'యేసు – వ్యాధిగ్రస్తులకే గాని ఆరోగ్యవంతులకు వైద్యుడు అక్కర లేదు గదా! నేను పాపులను పిలువ వచ్చితిని కాని, నీతిమంతులను పిలుచుటకు రాలేదు (మత్తయి 9:12,13) అని అన్నారు.

అలాగే ఆయన 'నాకు కారుణ్యము కావలయును గాని బలి అవసరము లేదు' (హోషియా 6:6) అను లేఖనము నందలి అర్థమును మీరు గ్రహింపుడు' అనెను. (మత్తయి 9:13).

కనుక శ్రీసభ యొక్క ప్రేషిత కార్యమంతయు, ఈ 'ప్రేమ–కరుణ' యనెడి బలమైన, స్థిరమైన పునాదులపై ఆధారపడియున్నది. క్రీస్తుననుసరించి తన సువార్త ప్రచార పరిచర్యలోను, ఆయనకు ఈ ప్రపంచములో, ముఖ్యముగా తెలుగు రాష్ట్రాలలో సాక్షిగా నిలుచుటలో 'ప్రేమ–కరుణ'లు ఎన్నడును లోటు కాకుండవలయును.

శ్రీసభకు కష్టములు, శ్రమలు, శోధనలు, అన్యాయ అక్రమ పరిస్థితులు ఒత్తిడిలు ఎదురైనపుడు వానికి లోను కాకుండ, విశ్వాస పాత్రురాలుగా తన విశ్వాసనీయతను, నమ్మకమును చాటి చెప్పవలయును.

క్రీస్తు ప్రేమయే శ్రీసభ ప్రథమ సత్యము. క్రీస్తుకు పత్నిగా ఆయన 'ప్రేమ–కరుణ'లను అందరికి అందించటకు వెనుకాడరాదు. ఈ దైవ ప్రేమ – కరుణలకు శ్రీసభ తనను తాను ఒక సేవకురాలిగా సంపూర్ణముగా సమర్పించుకొనుటలో, ఇతరులను మన్నించుటకు కారుణ్యపు ఊటలు కనుకొనుటకు, క్రీస్తుకు, విశ్వాసులకు మధ్య గొప్ప వారధిగా వుండవలయును.

### 2.6 దై కారుణ్యమే క్రైస్తవ శ్రీసభ జీవిత విధానము – ఆదర్శము

'పరలోక తండ్రివలె మీరునూ కనికరము కలవారై ఉండుడు (లూకా 6:36) క్రీస్తు ఆజ్ఞాపించిన ఈ ప్రణాళికను తండ్రి వలె కనికరులై యుండుటకు నిశ్చయించుకొనిన ప్రతి ఒక్కరి జీవితం సంతోషానందాలతో నిండియుండును. మౌనంగా, తన ఆత్మ ప్రపంచంలోనియికి తొంగి చూచుకొనుచూ, తనను, తానే నూతనంగా కనుగొంటూ, దైవ కారుణ్యమును, తన జీవిత విధానముగా, ఆదర్శంగా నిలుపుకొని జీవించుట.

అంతేకాక తండ్రివలెవుండుటయనగా, తనను ప్రేమించు వారిని మాత్రమే ప్రేమించటంతో సరిపెట్టుకొనక, తన శత్రువులను సహితము ప్రేమించటం, వారి దోషములను క్షమించటం (లూకా 6:27). తండ్రివలె జీవించుటయనగా మానవుడైన దేవుని వాక్కును (యోహాను 1:4) ఆలకించి విశ్వసించి, అందలి లోతైన భావమును గుర్తించి, క్రీస్తుని పోలి జీవించుట. ఆ వాక్కు చూపిన త్రోవలో నడవటం. ఆ వాక్యపు వెలుగులో నిత్యం జీవించటం.

'నీ వాక్యమే నా పాదములకు దీపము - నా త్రోవకు వెలుగు' '(కీర్తన 119:105).

ఈనాటి సమాజంలో శ్రీసభ ప్రేషిత కార్యమందను సువార్త బోధనయందును క్రొత్త విధానాలను కనుగొనువలయును. గురత్వ సేవలు నూతన ఉత్సాహంతో, అవసరమైన చక్కని సవరణలతో ఉండవలయును. తను బోధించు సువార్త సందేశమునకు తానే ప్రథమ సాక్షిగా వుండవలయును. ప్రజల హృదయాలను స్పందించే విధంగా దివ్య కారుణ్యమును, మార్గమును గుర్తించే విధంగా వుండవలయును. 'మన కతోలిక సంఘాలు ఎడారిలో జలాశయంవలె కరుణ అందించే కరుణాశయం వలె ఉండవలయునని పరిశుద్ధ పాపుగారు తెలియజేయుచున్నారు.

తండ్రివలె జీవించడం అంటే ఆయనవలె వ్యవహరించటం. మనం న్యాయ తీర్పునకు గురి కాకుండుట కొరకు, తీర్పుకు గురిచేయకవుండుట. మానవుడు కేవలం బాహ్య విషయములను గ్రహించగలడు. కాని భగవంతుడు అంతరంగాన్ని గ్రహించగలడు. కనుక వారిని ఖండింపక క్షమించవలయును. 'తన కోపమే తన శత్రువు. తన శాంతమే తనకు రక్ష' అను సామెత స్మరించుడు, క్షమించటం ద్వారా సహాయం చేయటం సాధ్యమగును. ఈ సందర్భమున ప్రనభుఉని బోధ మనకు గొప్ప కనువిప్పును కలిగించాలి.

'పరులను గూర్చి మీరు తీర్పు చేయకుడు... ఖండింపకుడు.. క్షమింపుడు
పరులకు ఒసగుడు... ఏ కోలతతో కొలుతురో ఆ కొలతతోనే మీకును కొలువబడును'
(లూకా 6:37-38)

మనము ఇతరులకు చేయు సహాయం అంతకు మరింత అధికముగా, అవసర సమయాలలో ఆపదలలో, బలహీనతలలో ఆ భగవంతుడు, ఉదారంగా, ఉచితంగా మనకు సహాయపడగలరు.

ఈ విధంగా దేవుని ప్రేమను, దైవ కారుణ్యమును అధికంగా తెలుసుకొంటూ ఆయనతో సన్నిహిత సంబంధం కలిగి జీవించటం ద్వారా, ఆ దేవుని వలె కనికరమును అలవరచుకొని, ఆయనవలె ఇతరులకు దైవ ప్రేమ - కారుణ్యమును అందించగలము. ఇదియే శ్రీసభ స్పందన, జీవిత విధానము, ఆదర్శము.

## 2.7 క్రీస్తు కారుణ్య క్రియలు – సామెతలు

2.7.1 కుష్ఠురోగిని స్వస్థ పరచుట
2.7.2 గ్రుడ్డివారిని దృష్టి దానము
2.7.3 కరుణ సామెతలు ఎలా తోడ్పడగలవు?
2.7.4 లూకా 15వ అధ్యాయంలో 'మూడు' కారుణ్య సామెతల భావం
2.7.5 న్యాయాధిపతి – వితంతు ప్రార్థన
2.7.6 పరిసయ్యుడు – సుంకరి
2.7.7 ఇద్దరు బాకీదారలు. ఒక వడ్డీ వ్యాపారి
2.7.8 మంచి సమరీయుడు
2.7.9 తప్పిపోయిన గొఱ్ఱె సామెత
2.7.9.1 ఈ సామెతలో చెప్పబడిన/ఎంచబడిన పాపాత్ములు ఎవరు?
2.7.9.2 మొదటి వర్గం వారు – వికలాంగులు
2.7.8.3 రెండవ వర్గం వారు – అన్య జాతివారు
2.7.8.4 మూడవ వర్గం వారు – సంఘద్రోహులు
2.7.8.5 నాల్గోవ వర్గము – అవినీతి పరులు

## 2.8 ఆధ్యాత్మిక – వ్యక్తిగత కారుణ్య కార్యములు

2.8.1 అవిశ్వాసులకు విశ్వాసం అందించటం
2.8.2 అజ్ఞాన అంధకారమును తొలగించటం
2.8.3 పాపులను హెచ్చరించుట/సరిదిద్దుట
2.8.4 దు:ఖములో ఉన్న వారిని ఓదార్చుట
2.8.5 ఇతరుల దోషములను మన్నించుట
2.8.6 ఇతరుల తప్పిదములను ఓర్పుతో భరించుట
2.8.7 జీవితుల కొరకు మృతుల కొరకు ప్రార్థించుట
2.8.8 ఆకలిగొన్న వారికి, ఆహారం అందించుట
2.8.9 దాహము గొన్న వారికి దాహమును తీర్చుట
2.8.10 వస్త్రములు లేని వారికి, వస్త్రములను సమకూర్చుట
2.8.11 నిరాశ్రయులకు ఆశ్రయమొసగుట

2.8.12 రోగులను పరామర్శించుట
2.8.13 చెరసాలలో ఉన్న వారిని దర్శించుట
2.8.14 మరణించిన వారికి అంత్య క్రియలు జరిపించుట

### 3. ఆధునిక ప్రపంచంలో శ్రీసభ – గౌదియం ఎత్ స్పెస్ – జియస్

సర్వోన్నతుడైన భగవంతుడు మానవుడని, ఆత్మీయ, శారీరక, నైతిక స్వభావములో సృజించి యున్నందున, వీనిని పరిగణలోనికి తీసుకొంటూ ప్రస్తుత సమాజం ఒకరిని ఒకరు తగిన విధంగా గౌరవిస్తూ సరియైన సంబంధ బాంధవ్యాలు కలిగి జీవించవలయునని మహాసభ ప్రబోధించుచున్నది. (జిఎస్. 23).

### 3.1 మానవుడు దేవునిపోలి సృజింపబడుట – ఐక్యమత్యముతో జీవించుట (జిఎస్. 24).

ఎన్నెన్నో యుగాలు, తరాలు మారుతున్నాయి. గడిచిపోతున్నాయి. మానవుడు సృజించబడుటకు గల ముఖ్య ఉద్దేశ్యం, 'దేవుడు మానవుని తన రూపంలో పోలికలో సృజించెను' (ఆది 1:26). కనుక తను తనలోని విశిష్టత సమాజముతో తనకున్న అనుబంధమును, ఐక్యతను గుర్తించవలయును. కేవలం మనిషి తన కొరకు సృజింపబడుట కాక, తన కొరకునూ ఇతరుల కొరకునూ సృజింపబడియున్నాడు. కనుక ప్రస్తుత తెలుగు శ్రీసభలో తలయెత్తుతున్న అనేక విభేదములను, తారతమ్యములను మరిచి, క్రీస్తు బోధించిన విధముగా ఆయన ప్రార్థించిన ఉద్దేశ్యము నెరవేర్చుట కొరకు (యోహా 17:21,22) 'వారందరు ఒకరుగ ఐక్యమై ఉండునట్లు ప్రార్థించుచున్నాను. (యోహా 17:23) నేటి శ్రీసభ ఈ ఐక్యతలోని భావమును గుర్తించి వివాదములు తలయెత్తు విభేదములను విడనాడి' వారు సంపూర్ణముగ ఐక్యమై యుండునట్లు' క్రీస్తు ఉద్దేశ్యం. సాఫల్యం గావించుటకు, దయార్థ హృదయంతో ఐక్యమై మెలగవలసిన సమయం. తెలుగు శ్రీసభకు త్రియేక దేవుని సందేశం.

### 3.2 నవ సమాజ నిర్మాణానికి చేయూత : (కృషి) (జిఎస్25)

నేటి తెలుగు శ్రీసభలో (మానవుడు) నవ సమాజాన్ని నిర్మించుట కొరకు ఒంటరి పోరాటం ద్వారా కాక, సమాజ సహకారంతో ఇతరులతో పరిష్కరించగలిగిన

పలు విషయములను, సహృదయంతో, సకాలంలో చర్చించవలయును. తనకు అందుబాటులో అవకాశం ఉన్న వ్యక్తులను, వనరులను కూడగట్టి, ఎనలేని కృషి సల్పుట ద్వారా ప్రతి విశ్వాసి నవసమాజ నిర్మాణానికి తోడ్పడగలరు. ప్రస్తుత కాలంలో సమాజ నవ నిర్మాణానికి వినియోగించుకొనగల అనేక స్వచ్ఛంద సంస్థలు ఒక వైపు వ్యక్తిగత ప్రయోజనాల కొరకు, వారి వారి ప్రయోజనాల కొరకు కొనసాగుచున్నవి. అయిననూ మరో వైపు స్వప్రయోజనాల ద్వారా, కొన్ని ఇబ్బందులు సమస్యలు వున్నప్పటికిని, సమాజ శ్రేయస్సు కొరకు మానవ హక్కుల కొరకు పాటుపడుతూ నవసమాజ నిర్మాణానికి శ్రమించువారునూ లేకపోలేదు. ఈనాటి తెలుగు శ్రీసభ, ప్రతీ మేత్రాసనములోని సాంఘీక సేవా సంస్థలను వినియోగించుకొంటూ చేయు సేవలు ఇంకను అధికముగా సద్వినియోగ మొనర్చినచో, నవ సమాజ నిర్మాణానికి, మిక్కిలిగా తోడ్పడగలరు. ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాలలో ఒకవైపు మంచిని సాధించుటకు కొందరు కృషి చేయుచున్నారు. మరోవైపు మంచికి బదులుగా చెడు ప్రభావం, ఆకర్షణ, మానవుని దిగజారుడు తనం, నవ సమాజ స్థాపనకు తీరని ఆటంకంగాను కనపడుతుంది. ఇటువంటి లోపమును (చెడును, పాపమును) స్వంత శక్తితో, స్వచ్ఛందంగా విడనాడుటకు, జయించుటకు సాధ్యముకాని సమయాలలో, దేవుని (దయ, కరుణ) కృప ఎంతయినా అవసరమైయున్నది. ప్రస్తుత సమాజంలో వీటి ప్రభావం ఎక్కువగా వున్నందున, క్రైస్తవులు దేవుని కరుణను, కృపను అర్థిస్తూ, పొందుతూ ఇతరులకు అందిస్తూ నవ సమాజ నిర్మాణానికి తోడ్పడవలయును.

### 3.3 అందరి మంచి కోరుట

మానవుడు ఎక్కడో అడవిలోనూ, ఎడారిలోను ఒంటరిగా బ్రతికే జీవికాక, సహజీవనం చేసే సంఘజీవి కనుక ఎల్లప్పుడూ తన స్వలాభమును, స్వార్థమును మాత్రమే ఆశిస్తూ ఆకాంక్షిస్తూ దాని కొరకే జీవించటం కాకుండా, సాటి మానవులందరి మేలు కోరే వ్యక్తిగా జీవించటం ఉత్తమం.

ఈనాటి తెలుగు శ్రీసభలో (మరీ ముఖ్యంగా మన గురువుల మఠవాసుల జీవితాలలో) కొన్ని వాస్తవాలు చర్చించాలంటే ముందుగా 'మన తెలుగు శ్రీసభను భయపట్టే ప్రమాదమే ఈ స్వార్థపు ఆలోచనలు, ఆచరించే విధానలు. అన్నిసార్లు

ఈ స్వార్థం వ్యక్తిగతం కాకపోయినప్పటికిని కేవలం కొంతమందిని దృష్టిలో వుంచుకొని వ్యవహరించటం భయానకం, చింతించవలసిన విషయం. మహాసభ సూచించిన అనేక విషయాలలో మన శ్రీసభ దీనిని అధిగమించుటకు కొంత వరకు ప్రయత్నిస్తే భావి శ్రీసభ భవిష్యత్తుకు ఎంతో సుమాతృకగా వుండగలరు.

వ్యక్తిగత అవసరాలు కోరుకొనుట, సంపాదించుట నేరము కాకాపోయినను, కేవలం వాటిపైనే దృష్టి నిలిపి, అందరి మేలును అధిక శాతం నిర్లక్ష్యం చేయటం, వారికి ఆటంకం అనుకున్న వారిని అణగద్రొక్కడం వంటివి, మహాసభ ఉద్దేశ్యమునకు, క్రీస్తు బోధనలకు వ్యతిరేకం.

### 3.4 ఇతరులను గౌరవించడం (మనిషిని మనిషిగా గౌరవించటం) : (జిఎస్. 27)

అందరి మంచి కోరుటలో, గమనించి గుర్తించి వీలైనంతగా పరిష్కరించగలిగిన విషయములు అనేకములున్నవి. మహసభ, సాటి మానవుని గౌరవించమని హెచ్చరించుచున్నది. పేదరికమును నిర్మూలించటం ద్వారా వారిని గౌరవించిన వారమగుదము.

ఈనాటి తెలుగు శ్రీసభలో ధనవంతులు, దరిద్రులు అను హెచ్చుతగ్గులు చాలా కొట్టొచ్చినట్లుగా కనబడుతున్నవి. దీనిని సహృదయంతో ఏవిధంగా స్పందించి, పరిష్కరించగలము. శ్రీసభలోని ఈనాటి ధనికులు వారి బాధ్యతను గుర్తించి, సాటి మానవుడు అవసరములోనున్న వారికి, సామెతలోని ధనవంతుని వలె కాక దయా, జాలి, కరుణ కలిగి, సాటి మానవుని అదుకొనుట ద్వారా వారిని గౌరవించటమేకాక పేదరిక నిర్మూలమునకు కొంతయినా దోహద పడిన వారగుదరు. అందుకే 'ఈ నా సహోదరి సహోదరులలో ఏ ఒక్కరికి మీరు సహాయం చేసినా అది నాకు చేసినట్లేయని (మత్తయి 25:40) పలికిరి'.

### 3.4.1 తొందరపాటు తనముతో కాకుండా ఓర్పుతో స్పందించుట

అంతేకాక దేవుని కరుణను అందించుటకు కుటుంబాలలో తలయెత్తుతున్న అనేక భయంకర పరిస్థితులను నెమ్మదిగా ఒక్కొక్కటిగా ఎంతో ఓర్పుతో ప్రణాళిక ప్రకారంగా మార్పు కొరకు శాయశక్తులా ప్రయత్నింపవలయును. అందుకొరకు మనయొద్దవున్న అన్ని మానవ వనరులను, అధ్యాత్మిక సాంఘిక, విద్యా వైద్య

రంగాలలో, వ్యవస్థలలో ఉన్న ప్రతీ అవకాశమును, సద్వినియోగ పరచుటకు యత్నింపవలయును. అయినచో, మనం ఆశించిన మార్పుకన్నా మిన్నగా నాటి శ్రీసభ వెలుగొంద గలదు. వ్యక్తిగత సాంఘిక జీవితాలలో ఎంతో క్రొత్త ఉత్సహమును అందించగలదు. ఎందరో ఈనాడు వారి జీవిత సమస్యలకు సకాలంలో సరియైన మార్గచూపరి. సరియైన పరిష్కారం దొరకక, వ్యక్తులను సమాజమును ఎదిరించలేక, తమలో తాము కుమిలి పోతూ ఆకారణంగా జీవితాలు చాలించేవారు, చాలించాలనుకున్న వారిని చూస్తూవున్నాం. ఈ జీవితం ఎంతో విలువైనది. కనుక దానిని సార్థకం చేయటం కొరకు ధనవంతుని వలె, పట్టించుకొనక నిత్య నరకాగ్ని పాలయ్యే బదులు ఇప్పుడే మేల్కొని అవసరములో, పేదరికములో వున్న వారిని చూస్తూవున్నాం. ఈ జీవితం ఎంతో విలువైనది. కనుక దానిని సార్థకం చేయటం కొరకు ధనవంతుని వలె, పట్టించుకొనక నిత్య నరకాగ్ని పాలయ్యే బదులు ఇప్పుడే మేల్కొని అవసరములో, పేదరికములో వున్న వారిని, లేవనెత్తుటకు సమూహికంగా ప్రయత్నించటం ఎంతైనా అవశ్యం. ఇదియే తెలుగు శ్రీసభ ముందు వున్నటువంటి ఒక గొప్ప బాధ్యతతో కూడిన, సాధించవలసిన ఆశయం.

### 3.5 శత్రువులను ప్రేమించటం

క్రీస్తు బోధనలను అనుసరించి నూతన మనస్తత్వం కలిగి, తన స్నేహితులను ఇరుగు పొరుగువారిని మాత్రమేకాక తన శత్రువులను కూడా అర్థము చేసికొను స్వభావం అలవరచుకోవటం దీనిని వెంటనేకాక పోయినను, దీర్ఘకాలిక ప్రణాళికతో దశలవారీగా తరచుగా అనేక విషయములను క్షుణ్ణంగా పరిశీలించుట ద్వారా తన శత్రువులను అవగాహన చేసికొని, వారితో మైత్రి కుదరుర్చుకొనగల అవకాశం కొరకు కృషి చేయవలెను. ఇదియే ఈ దేవ దేవుని ప్రధాన ఆశయం. 'తన శత్రువులను ప్రేమించడం'. ఇదియే క్రైస్తవ మతము యొక్క బోధన.

ప్రేమ విలువను గుర్తించిన క్రైస్తవులు, విశ్వాసులు, శత్రువులను ప్రేమించడంలో వారి తప్పులను సమర్థించుటయో వాటిని కప్పి పుచ్చుటమో కాక వారితప్పులను, తప్పు చేసిన వ్యక్తిని, వేరు వేరుగా గుర్తించగలగటం. తప్పును ఖండించి, తప్పు చేసిన వ్యక్తిని సహృయంతో, ప్రేమించగలగటం.

దీనిని 'మహసభ ఎంతో గొప్పగా వివరించినది' పాపమును పాపము చేసిన వానిని వేరు వేరుగా గుర్తించవలయును. పాపము చేసిన వానిని తన లోనైన వివిధ మతపరమైన, సాంఘికపరమైన తప్పుడు ఆలోచనల సిద్ధాంతముల కారణంగా తన జీవితం నాశనం కాక తాను అవసరంగా అగౌరవపాలు కాకుండా మనం ప్రకటించు విశ్వాస సత్యం, తన రక్షణకు ఉదారంగా తోడ్పడవలయును.

## 3.6 సామాజిక న్యాయం

ఈనాటి సమాజంలో సాంఘిక, రాజకీయ, ఆర్థిక అసమానతలు అనేకములు కలవు. కాని క్రైస్తవునికి, దేవుని విశ్వసించే బిడ్డగా, మానవుడు దేవుని రూపంలో సృజింపబడినాడు కనుక అందరిని సమాన దృక్పథంలో అంగీకరించవలయునని, ప్రతీ మానవునికి తగిన మానవతా గౌరవ స్థానం కల్పించి ఈ అసమానతలు సమాజంలోని తక్కువ వారిగా అల్పులుగా, ఆర్థికంగానో, నాగరికతలో అనగారిపోయిన వారి అభివృద్ధికి ఆటంకంగా నుండ వలదని మహాసభ సూచిస్తుంది. (జిఎస్. 29).

ఈ సామాజిక న్యాయం అనే నానుడి, పోరాటం తెలుగు శ్రీసభలోను తాండవిస్తుండటం గమనార్హం, విచారకం. ఎందుకనగా సామాజిక న్యాయం అందరికి సంబంధించినది. కాని, కేవలం కొందరికి మాత్రమే అనువదింపబడినది కాదు. పౌలుగారు పేర్కొనినట్లు శరీరములోని అవయవములు అనేకములు ఉన్నను శరీర మొక్కటే. ఏ ఒక్క అవయవం తన గురించి గొప్పగా ఎంచరాదని, ఏ ఒక్కటి బాధపడినా, శరీరం బాధపడుతుందని, చాలా అర్థవంతంగా బోధించారు (1 కొరింతి 12:26). అలాగే ఈ ఒకే శరీరం అందలి అవయములు ఏ విధంగా ఐక్యమైయుండవలయునని చక్కగా వివరించాడు. 'శరీరము ఒక్కటే... మానవులందరికి ఒకే తండ్రి (ఎఫె 4:4-6) కనుక శ్రీసభలోను సమాజంలోను వ్యక్తులకు సంఘాలకు ఏ విధమైన అన్యాయం చేయక అందరినీ ఉద్దేశించి తగిన న్యాయం చేయుటలో వెనుకాడరాదని మహాసభ ఉద్దేశ్యముగా గ్రహించవలయును.

## 3.7 ఉన్నత నాగరికత యొక్క ప్రాముఖ్యత (జిఎస్. 31)

మానవ సమాజం యొక్క నాగరికతను, ఉన్నత పదమువైపు నడిపించుటకు నేటి మానవుడు వివిధ కోణాలలో రంగాలలో అవగాహనతో ఎదగవలిసిన అవసరం

ఉన్నది. విద్యతో పాటు నాటి సమాజంలో ఎన్నో రంగాలలో అందుబాటులో వున్నా, అనేక ఉద్యోగావకాశములను, చేజిక్కించుకొనుటకు ఈనాటి యువత ఎంతైనా ప్రయత్నించవలయును. వివిధ రంగాలలో నేటి యువత భావి పౌరులై, చక్కని శ్రీసభ బిడ్డలై అందరి అభివృద్ధి కొరకు శ్రమించి పట్టుదలతో, దీక్షతో పనిచేయగలరు. 'ఇటువంటి సమాజ శ్రేయస్సు కోరే మంచి వ్యక్తితత్వం గల వ్యక్తులు అవసరమని, మహాసభ తెలియజేసినది. సాంఘిక జీవితంలో ఎన్నో ఒడుదుడుకులు బలహీనతలు అనివార్యమైనప్పటికి, ఉన్నత ధ్యేయంతో మానవ ఎదుగుదలను కాక్షించు, మరెన్నో ఆశయాలను ప్రాముఖ్యతనివ్వటం. మానవసేవ అత్యున్నతంగా భావించటం ద్వారా ఈ బలహీనతలను అధిమించి లక్ష్యం సాధించ గలుగుతాము. వీటిని వ్యక్తిగత స్వేచ్ఛననుసరించి స్వసిద్ధంగా పాటుబడుట ద్వారా, కసితోనో, కోపంతోనో, ఇతర చెడు మార్గాల ద్వారా కాక, సహృదయంతో దయా కరుణ అను విలువలు కలిగి సాధించటం అవసరమైయున్నది.

### 3.8 మానవతాధృక్పథంతో, క్రీస్తును పోలి సానుభూతితో వ్యవహరించుట

ఈ విషయమును పూర్తిగా గ్రహించిన పౌలుగారు దేవుడే తన స్థానమును స్వభావమును, త్యాగం చేస్తూ మానవుని రక్షించుటకు తిరిగి తాను పాపము ద్వారా కోల్పోయిన స్థానమును శాశ్వతముగా మానవునికి అనుగ్రహించుట కొరకు క్రీస్తు ఎంత సాహసించారో, ప్రేమను చాటుకున్నారో, త్యాగం చేశారో' తెలియపరిచారు. "ఆయన ఎల్లప్పుడు దైవ స్వభావమును కలిగియున్నను. దేవునితో తన సమానత్వమును గమనింపలేదు. ఇది గ్రహింపవలసిన విషయము". కాని ఆయన తన్ను తాను రిక్తుని చేసుకొని సేవక రూపము దాల్చి, మానవ మాత్రుడిగా జన్మించెను (ఫిలిప్పి 2:6-7). ఇప్పటి వరకు అనునిత్యము, మానవుడై జన్మించిన లోక రక్షకుడే, శ్రీసభకు మహాశక్తి బలమైన ప్రేరణ. ఇది యాదార్థము. ఇంతటి గొప్ప విషయమును కొన్ని పర్యాయములు కొందరు గుర్తించక, అందలి ఆదర్శమును అంగీకరించక నాటి శ్రీసభలో కూడా పలు వ్యత్యాసాలతో, వ్యక్తిగత కోరిక ఆశయాల సాధన కొరకు తన క్రైస్తవ పిలుపులోని అర్థం విడనాడి, జీవించటం చూస్తూవున్నాము. పెద్దలు మొదలుకొని సాధారణ క్రైస్తవులు వరకు అందరు ఈ గొప్ప దేవదేవుని సాక్ష్యంను అంగీకరించి, మనందరి కొరకు మానవుడైన యేసు తనను రిక్తుని చేసుకొని

సేవకుడైనట్లు ఆదర్శమును అనుసరించి, త్యాగపూరిత మనస్తత్వముతో ఇతరుల పట్ల సాటిలేని సానుభూతితో, వ్యవహరించుటకు పూనుకొనవలసిన సమయం ఇది. మానవసేవ కూడ మాధవ సేవే.

**ముగింపు**

పై చర్చించిన వాటిలో శ్రీసభ అనువదించుకొనవల్సిన ముఖ్యాంశములు.

- నేటి శ్రీసభ తన నూతన ఉనికిని కడుపేదరికంలో మ్రగ్గుచు, నిత్యావసరాలు కూడా అందుబాటులో లేక వాటిని పొందలేని వారి మధ్య గుర్తించవలయును.
- నిరు పేదల పట్ల అన్ని విషయములలోను నీతి, న్యాయ ధర్మములను పాటించవలయును.
- అధికారులు, పాలకుల మధ్యలో గౌరవము, విధేయత, సామరస్యము, ఐకమత్యము, సహకారము ఉండవలయును. తన సహచరులతో విధులను, నిధులను, బాధ్యతలను పంచుకొనవలయును.
- వేదాంత, నైతిక, ప్రేషిత ఇతర సమస్యలను శ్రీ సభ తన అధికార బోధన ద్వారా పరిగణలోనికి తీసుకొని అన్నింటిని పరిష్కరించవలయును.

ఈ గొప్ప ప్రయత్నంలో మన తెలుగు శ్రీసభన దయారసము గల తల్లియైన మరియు మాత దేవుని మృదుత్వంలోని మాధుర్యమును కనుగొనుటకు సహాయపడగలరు. ఎందుకన తను దైవకారుణ్య మందసములో ప్రవేశించి తన దయా కృపారసము గల కన్నులను మన వైపు నిత్యము త్రిప్పనవదరించి తన దివ్య కుమారుడైన యేసు కారుణ్య రూపమును ధ్యానింప పాత్రులను చేయును.

ఆశ్చర్య కరుడైన దేవుడు మన జీవితాలలో గొప్ప అద్భుతాశ్చర్యములను జరిపించును. ఆయన తన హృదయ ద్వారములను సదాతెరచి తన మిక్కుటమైన ప్రేమను కురిపిస్తూ అందులో అందరిని భాగస్తులను చేయుదురు. శ్రీసభ దైవకారుణ్యమును ఆతురతతో అందరికి ప్రకటింప అత్యవసరమని గుర్తించి దానికి బలమైన సాక్షిగా ఉండవలయును. అదే విధముగా ప్రబోధించిన సత్యములను జీవించి పాటించుటకు, ఓర్పు, సహనంతో అందరిని ఓదార్చుటలో అరమరలేక యత్నింపవలయును.

దైవ రాజ్యం మన మధ్యలో స్థాపింపబడినదనుటకు గుర్తుగా శ్రీసభ జీవితమును సర్వమానవాళిని ప్రపంచంలోని సర్వసృష్టిని లోకరక్షకుడైన క్రీస్తుకు అప్పగించుచు ఉదయకాల మంచువలె తన చల్లని కరుణను కుమ్మంచ వేడుకొందము. తద్వారా రానున్న కాలంలో పరిశుద్ధాత్మ ప్రేరణతో ప్రతి ఒక్కరి కృషి సహకారముతో నూత్నమైన, తేజోవంతమైన తెలుగు శ్రీసభను నిర్మించగలము.


1. యోహాను 20:17
2. లూకా 6:36
3. దైవాకారుణ్యం-ఫాదర్ బల్లపూర్ (పుట-3)
4. ఎం.వి-1, హీబ్రూ 1:3
5. గలతీ 4:4
6. దేయి వెర్బుం - 4
7. ఎం.వి - 2
8. లేవీకాండము 25వ అధ్యాయం
9. ఎం.వి - 3
10. యోహాను 20:23
11. సుమ్మా తియోలోజికా-5, ఎం.వి-5
12. ఎం.వి - 6
13. హీబ్రూ 12:9
14. ఎం.వి - 7
15. ఎం.వి - 12
16. పాచెమ్ ఇన్ తెర్రిస్ (పుట 299-300)


❋ ❋ ❋ ❋

# పారిభాషక పదకోసం

1. ఉద్ఘాటన పత్రం Statement
2. క్వాద్రజెసిమొ అన్నో: (నలభైయవసంవత్సరం), మే 15, 1891లో 13వ లియో పాపుగారు వ్రాసిన "రేరుం నొవారుం" (క్రొత్త విషయాల గురించి) అనే విశ్వలేఖలోని కార్మిక వర్గాల స్థితిగతుల విషయాలను జ్ఞాపకం చేస్తూ, 40 సం॥ల తరువాత మే 15, 1931లో 11వ పయస్ పాపుగారు వ్యాఖ్యాన రూపంలో వ్రాసిన విశ్వలేఖే ఈ క్వాద్రజెసిమొ అన్నో.
3. గౌడియుం ఎత్ స్పెస్: ద్వితీయ వాటికన్ మహాసభలు వెలువరించిన 16 పత్రాలలోని చివరి అధికారిక పత్రమే ఈ గౌదియుం ఎత్ స్పెస్ (ఆధునిక ప్రపంచంలో శ్రీసభ)
4. చర్చా విషయం : Topic
5. పులియకిణ్వం : Yeast (పులియబారపెట్టు పదార్థం)
6. ప్రయోగ సందర్భం : Context
7. మిజెరికోర్డియే వుల్తుస్: The Face of Mercy (హృదయ కారుణ్యరూపం) దైవకారుణ్య రూపం, దివ్యకారుణ్య రూపం అని వాడుకలో ఉంది. ద్వితీయ వాటికన్ మహాసభలు 16 అధికార పత్రాలను వెలువరించి 50 సం॥ ప్రత్యేక జూబిలి సందర్భంగా ఫ్రాన్సిస్ పాపుగారు 2015లో విడుదల చేసిన అధికారిక "శ్రీముఖం" (Bull) ఈ మిజెరికోర్డియే వుల్తుస్.
8. వసుధైక సంఘం: ప్రపంచమంతా ఒకే సంఘంగా.
9. వాక్పతి: Speaker
10. వాచకం: Article, ప్రకరణం, నిబంధన
11. శబ్ద విన్యాసం : Phraseology, శైలీ విన్యాసం
12. శ్రీముఖం : Bull, పాపుగారి శాసనం, ప్రకటన పత్రం
13. సమావృతం: Involve, కలుగజేసుకొను
14. సాపేక్షంగా: Relatively

## గత సంచికలోని సవరణలు...

(గత సంపుటి 39 – సంచిక 2, 7వ వ్యాసం "శ్రీసభ అధికార పత్రాల బోధన – విద్యాబుద్ధులను గరపుటలో కుటుంబ పాత్ర"లోని శీర్షికలను తెలుగులో ఇచ్చాంగాని, ఆంగ్ల లతీను హెడ్డింగులను ఇవ్వలేదు. అందుకు చింతిస్తున్నాం. ఇపుడు వాటిని మీకు అందిస్తున్నాం).

1. ప్రస్తుత కాలంలో కతోలిక శ్రీసభ సత్యోపదేశం (Catechesi Tradendae: Catechesis in our time)
2. క్రైస్తవ విద్య (Gravissimum Educationis: Declaration on Christian Education)
3. ఆధునిక ప్రపంచంలో శ్రీసభ (Gaudium et Spes: The Church in the Modern World)
4. దైవ ప్రజలు (Lumen Gentium: Dogmatic Constitution on the Church) 11,35 సంఖ్యలు మాత్రమే.
5. సత్యోపదేశ వ్యాప్తి కొరకు సూచనల గ్రంథం (General Directory for Chetechesis)
6. ఆధునిక ప్రపంచంలో క్రైస్తవ కుటుంబాల పాత్ర (Familiaris Consortio: The role of the Christian Family in the Modern World)
7. ఆధునిక ప్రపంచంలో సువార్త పరిచర్య (Evangeli Nuntiandi: Evangelization in the Modern World)
8. కతోలిక శ్రీసభ సత్యోపదేశం (Catechism of the Catholic Church - CCC)
9. పుట 78 – "మానవ జీవం గురించి" (Human Vitae) అనే విశ్వలేఖను ఆరవ పౌలు పాపుగారు అని ఉండాలి. ఈ విశ్వలేఖ 25 జూలై 1968లో వ్రాసారు.








తెలుగు కథోలిక వేదశాస్త్ర సమాఖ్య, నాలుగోవ సదస్సు
ఆధునిక ప్రపంచంలో శ్రీసభ: ఆంధ్ర తెలంగాణలో
శ్రీసభ ఉనికి, సువార్త ప్రచారము



## భక్త యోహాను ప్రచురణలు


భక్త యోహాను ప్రాంతీయ గురువిద్యాలయం
రామాంతపురం, హైదరాబాదు - 500 013.
ఫోన్ : 040-27201427, 27200370
e-mail : stjohnshyd2@gmail.com
www.stjohnseminaryhyd.org


holycrossprinters@gmail.com9848145417